అనుదినం... జనస్వరం
మెదక్-సిద్దిపేట-సంగారెడ్డి
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
12 పేజీలు | శనివారం 1 జులై 2023 | www.navatelangana.com

దేశ వ్యాప్తంగా వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లు, వైద్య సిబ్బందికి జులై 1 డాక్టర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలతో నవ తెలంగాణ ఆధ్వర్యంలో...



ప్రత్యేక సంచిక

ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం

- సీజనల్ వ్యాధుల నివారణకు యాక్షన్‌ప్లాన్
- నవతెలంగాణతో డీఎంహెచ్‌ఓ డాక్టర్ గాయత్రిదేవి



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రజలకు మెరుగైన వై ద్య సేవలందుతున్నాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గాయత్రీదేవి అన్నారు. డా క్టర్‌డే సందర్భంగా ఆమె నవతెలంగాణతో మా ట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో మెరుగైన అత్యా ధునిక వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఆస్పత్రుల్ని ఆధునీకరించిందన్నారు. జిల్లా కేంద్ర, నియోజకవర్గ కేంద్రాల్లోని ఆస్పత్రులతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కూడా ప్రభుత్వం అత్యాధు నిక వైద్య సేవలు అందిలే తీర్చిదిద్దబ డ్డాయన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రాథమి క ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు వైద్య సేవలందుతున్నా యని పేర్కొన్నారు. వీటిల్లో కొన్ని పీహెచ్‌సీల్లో 24 గంటల వైద్య సేవలు అందుతున్నా యన్నారు. 15 బస్తీ దవాఖానాలు, 151 పల్లె దవాఖానాలు పెట్టిన తర్వాత స్థానికంగానే ప్రజలకు వైద్య సేవలు

5లో...

మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

- డిఎం అండ్ హెచ్ ఓ కాశీనాథ్
- నేటి నుండి 134 రకాల టెస్టులు చేయడం ప్రారంభం



నవ తెలంగాణ - సిద్దిపేట

జిల్లా ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించి , వారి ఆరోగ్యాన్ని పరిరక్షించడమే మా లక్ష్యమని డిఎం అండ్ హెచ్ ఓ కాశీనాథ్ తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన నవతెలంగాణ తో మాట్లాడుతూ.

- మీ పరిధిలో ఎన్ని ఆసుపత్రి ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు?
- 35 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, రెండు పట్టణ ఆరోగ్య కేంద్రాలు, 7 బస్తి దావకానాలు, మూడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఒక ఏరియా ఆసుపత్రి ,ఒక జిల్లా ఆసుపత్రి , ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు సేవలు అందిస్తున్నాం.
- ఎన్ని పల్లె దావకానాలు ఉన్నాయి ?
- 194 ఉప కేంద్రాలు ఉండగా అందులో 108 హెల్త్ వెల్నెస్ సెంటర్లు (పల్లె దవకారణాలు) ఉన్నాయి.
- సరిపడే వైద్యులు ఉన్నారా?
- ప్రతి ప్రభుత్వ ఆసుపత్రికి రెగ్యులర్ వైద్యులు ఉన్నారు. కేవలం 7 బస్తి దావకాన కు మాత్రమే కాంట్రాక్టు పద్ధతిలో డాక్టర్లు వైద్య సేవలు అందిస్తున్నారు.
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మందులు అందుబాటులో ఉన్నాయా?
- ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉండవలసిన అన్ని రకాల మందులు అందుబాటులో

5లో...

కొవిడ్‌లో నిరంతర సేవలు అందించిన వైద్య సిబ్బందికి సలాం

– డాక్టర్ జోసెఫ్ స్టాలిన్

నవతెలంగాణ జహీరాబాద్

ప్రపంచాన్నే గడగడ లాడించిన కొవిడ్ మహమ్మారి ప్రబలినప్పుడు నిరంతర సేవలందించిన సహచర వైద్య సిబ్బందికి ఎల్లవేళలా రుణపడి ఉంటానని డాక్టర్ జోసెఫ్ స్టాలిన్ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన నవ తెలంగాణతో మాట్లాడుతూ రోగులకు సేవలు అందిస్తూ ఎంతో మంది వైద్యులు, నర్సులు అంబులెన్స్, డ్రైవర్లు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు కూడా మరణించారని తెలిపారు. ఆ కుటుంబాలకు కూడా రుణపడి ఉంటానన్నారు. జహీరాబాద్‌లోని ప్రభుత్వ వైద్యశాలలో కొవిడ్ విధులు నిర్వహించిన డాక్టర్ శేషు, డాక్టర్ సీతారామరాజు, డాక్టర్ స్వామిలతో పాటు మహిళా డాక్టర్లు డాక్టర్ కిరణ్ మై, డాక్టర్ ప్రతిభాపాటిల్, డాక్టర్ నాగరాజ్ పటేల్, డాక్టర్ హైమావతి, ప్రైవేట్ నర్సింగ్ హెూమ్లు ప్రగతి నర్సింగ్ హెూమ్ వైద్యులు డాక్టర్ శివ బాబు, డాక్టర్ విజయలక్ష్మి, హయత్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ మహమ్మద్ అలీముద్దీన్, డాక్టర్ వివి రెడ్డి స్థానిక సంరోహి హాస్పిటల్ వైద్యులు సంజీవ్ కుమార్ పాటిల్, రవీందర్ పాటిల్, కమ్యూనిటీ వైద్యశాలలో వైద్య సేవలు అందిస్తున్న నర్సులు సిబ్బంది అంబులెన్స్ డ్రైవర్లు నెలల తరబడి ఇండ్లలకు వెళ్లకుండా వైద్యశాలలోనే ఉండి రోగులకు చికిత్సలు అందించారన్నారు. కమ్యూనిటీ వైద్యశాలలో ఆరోగ్య శ్రీ విభాగంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది చందు కొవిడ్‌కు గురై మృతి చెందడం జహీరాబాద్ వాసులకు ఎంతో కలిసి వేసిందన్నారు. రెవెన్యూ అధికారులు, పోలీస్ సిబ్బంది కూడా కొవిడ్ కష్టకాలంలో అందరికీ సేవలు అందించారన్నారు. మానవతా దృక్పథంతో స్పందించిన వారందరికీ తమ వైద్యశాల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. సేవే ప్రథమ లక్ష్యంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్న వైద్యుల పట్ల ప్రజలు వివిధ వర్గాల వారు కూడా సానుకూల దృక్పథంతో ఆలోచించాలన్నారు. మనిషి ఆరోగ్యం క్షీణించినప్పుడే వైద్యుని వద్దకు వైద్యశాలకు రోగిని తరలిస్తారని, ప్రతి వైద్యుడు తమ వద్దకు వచ్చిన రోగిని బాగు చేసేందుకు శాయశక్తుల్లా కృషి చేస్తాడని తెలిపారు. వైద్యుడు కూడా మనలాంటిమనిషి, ఆయన చదువుకున్న పరిజ్ఞానంతో రోగి రోగాన్ని గుర్తించి నయం చేసేందుకు కృషి చేస్తారని తెలిపారు. ప్రజలు వైద్యుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



గురక అనార్యోగాలకు సంకేతం

● ఈఎన్‌టి స్పెషలిస్ట్ డాక్టర్ పి సురేష్‌కుమార్

నవతెలంగాణ-సంగారెడ్డి



'గురకను చాలామంది చిన్న సమస్యగా చూస్తారు. ఇది ఎన్నో రకాల అనారోగ్యాలకు సంకేతమని ప్రముఖ ఈ ఎన్ టి స్పెషలిస్ట్ డాక్టర్ పి. సురేష్ కుమార్ అన్నారు. 'గురక సాల్వ్ కాని ప్రాబ్లం ఏమీ కాదని, అలాగని లైట్? తీసుకునేది కాదన్నారు. మనకు తెలిసినంత వరకు నిద్రపోతున్నప్పుడు రెస్పిరేటరీ సిస్టమ్?లో ఏదైనా అడ్డంకి ఉంటే గురక వస్తుంది. అంటే జలుబు, సైనస్ వల్ల ముక్కు రంధ్రాలు జామ్ అవుతాయి. అలాంటప్పుడు ముక్కునుంచి గాలి సరిగ్గా తీసుకోలేక నోటినుంచి శ్వాస తీసుకునే ప్రయత్నం చేస్తాం. అప్పుడు శ్వాస మార్గంలో ఉండే టిషుశ్యలు కదిలి గురక వస్తుంది. మామూలుగా అయితే మనకు తెలిసింది ఇంతవరకే. కానీ, గురక వెనక చాలా కారణాలు ఉంటాయి. ఎన్నో హెల్త్ ప్రాబ్లమ్స్‌ని గురక వల్ల ముందుగానే తెలుసుకోవచ్చు. సమస్యగా మారకముందే వయసు పెరిగే కొద్దీ గొంతు భాగం కొద్దిగా ముడుచుకుపోతూ ఉంటుంది. దీనివల్ల మిడిలేజ్ లో గురక సాధారణమే. వయసుతో సంబంధం లేకుండా వచ్చే గురకకి ముక్కులోపలి భాగం వాచిపోవడం, అలర్జీలు, సైనస్ ఇన్ఫెక్షన్స్, అడినాయిడ్స్ చాలావరకు ఇవే కారణం అవుతాయి. సైనస్ ఉన్నప్పుడు నాసల్ క్యావిటీస్ జామ్ అవుతాయి. దీనివల్ల గాలి సాఫీగా వెళ్లే వీలుండదు. దీనివల్ల గురక మరీ గట్టిగా వినిపిస్తుంది. కొన్ని సార్లు పక్కవాళ్ల నిద్ర కూడా డిస్టర్బ్ అయ్యేంత సౌండ్ వస్తుంది. పడుకునే పొజిషన్ సరిగా లేకున్నా గురక వస్తుంది. అయితే ఇవి ఈజీగానే తగ్గిపోయే సమస్యలు. గురక మొదలైన మొదట్లోనే డాక్టర్‌ని కలిస్తే చాలు. ఇబ్బంది పెట్టే సమస్యగా మారకముందే తగ్గించుకోవచ్చు. ఒబెసిటీ బాడీ వెయిట్ కంట్రోల్‌లో ఉండాలి. బరువు పెరుగుతుంటే గురక వచ్చే అవకాశం పెరుగుతుంది. ఒబెసిటీవల్ల మెడ, గొంతు భాగంలో ఒత్తిడి పడుతుంది. దీని వల్ల గురక వస్తుంది. మినిమం ఎక్సర్‌సైజ్‌తో బరువుని కంట్రోల్ లో ఉంచుకుంటే గురక కూడా తగ్గిపోతుంది. అలవాట్లు మెడికేషన్ స్మోకింగ్, ఆల్కహాల్ లాంటి అలవాట్లు, ట్రాంక్విలైజర్స్ వాడాల్సి రావటం వల్ల కూడా గురక వచ్చే అవకాశం ఉంది. డైజీఫామ్ లాంటి ట్రాంక్విలైజర్స్ ఎక్కువ కాలం వాడాల్సి రావటం కూడా గురకకి కారణం అవుతుంది. గురక మరీ ఎక్కువ అనిపిస్తే డాక్టర్‌కి చెప్పటం మంచిది. స్లీప్ ఆప్నియా గురక ఎక్కువ రోజులు ఉంటే స్లీప్ ఆప్నియా అనే స్టేజ్ కి వెళుతుంది. గురక వల్ల నిద్ర సరిగా ఉండదు సరైన నిద్ర లేక పోవటం, డిస్టర్బ్ స్లీప్, గాఢ నిద్ర ఉండకపోవటం స్లీప్ ఆప్నియాలో కనిపిస్తాయి. అంతే కాదు గురక క్రానిక్ గా ఉంటే బీపీ పెరిగే అవకాశం ఉంది. హార్ట్ ఎన్ లార్జ్ మెంట్, హార్ట్ ఎటాక్ లాంటి పెద్ద సమస్యలకు దారి తీయొచ్చు. గుండెకు ప్రమాదం గురక వస్తోందంటే శ్వాస సరిగా అందటం లేదని అర్థం. శ్వాస ఆడకపోతే కావాల్సిన ఆక్సిజన్ అందదు. దానివల్ల పల్మనరీ హైపర్ టెన్షన్, తలనొప్పి, ఒబెసిటీ, ఒళ్లునొప్పులు, పగలు నిద్రరావటం, ఏ పనిమీదా కాన్సంట్రేషన్ లేకపోవటం లాంటి సమస్యలు వస్తాయి. గురక చాలా పెద్ద శబ్దంతో వస్తూ, పగలంతా మత్తుగా, స్లీపీ మూడ్‌లోనే ఉంటుంటే దాన్ని స్లీప్ ఆప్నియా అనుకోవచ్చు. స్లీప్ ఆప్నియా వల్ల గుండె ప్రమాదంలో పడే అవకాశాలే ఎక్కువ. స్లీప్ ఆప్నియాగా మారకముందే జాగ్రత్త పడాలి రెగ్యులర్‌గా గురక రావటానికి కారణం జలుబు, రెస్పిరేటరీ ఇబ్బంది ఉన్నవాళ్లలో గురక కనిపిస్తుంది. లేదంటే ఒబెసిటీ కంట్రోల్‌లో లేక పోవటం, హైపో థైరాయిడ్ (లో%--% మెటబాలిజం ఉండటం) లాంటి సమస్యలు ఉన్నవాళ్లలో కూడా గురక క్రానిక్ సమస్యగా ఉంటుంది. వయసు పెరిగే కొద్దీ గురక సమస్య వస్తుంది. వయసు పెరుగుతుంటే మజిల్స్?లో పట్టు తగ్గిపోతుంది. దానివల్ల గాఢ నిద్రలో ఉన్నప్పుడు శ్వాస మార్గాలలో ఉండే మజిల్స్ ఫ్రీ అయ్యి గాలిని అడ్డుకుంటాయి. అప్పుడు నోటినుంచి గాలి తీసుకోవటం వల్ల కూడా గురక పెరుగుతుంది. ఎక్కువ గురక వచ్చేవాళ్లు నిద్రపోయినా అది సరైన నిద్ర కాదు. డీప్ స్లీప్‌లోకి వెళ్లగానే గురక మొదలవుతుంది. సౌండ్ స్లీప్ ఎప్పుడూ బ్రెయిన్‌కి సరైన రెస్ట్ ఇవ్వలేదు. దీనివల్ల సరైన నిద్ర లేక పోవటం, నిద్రలో బాడీకి సరిపోయేంత ఆక్సిజన్ అందక పోవటం, బాడీలో కార్బన్ డై ఆక్సైడ్ ఎక్కువ అయిపోయి ఎప్పుడూ మత్తుగా ఉండటం, పగటి పూట నిద్ర మత్తు వస్తూ ఉండటం లాంటి ఎఫెక్ట్స్ ఉంటాయి. ఈ సమస్యలు ఉంటే అది స్లీప్ ఆప్నియా స్టేజ్ అని అర్థం చేసుకోవాలి. ఎక్కువ ఆలస్యం చేయకుండా డాక్టర్ ని కలవాల్సిందే. స్మోకింగ్ అలవాటు ఉన్నవాళ్లలో శ్వాస నాళాల్లో ఇన్ ఫ్లమేషన్ వల్ల కూడా సరిగ్గా ఊపిరి ఆడక పోవటం వల్ల గురక వస్తుంది. నిద్రలో ఉండే పొజిషన్ సరిగా లేకపోయిన్నా గురక వచ్చే ఛాన్స్ ఉంది. కాబట్టి స్మోకింగ్ లాంటి అలవాట్లని తగ్గించుకోవటం, నిద్రపోయేటప్పుడు పడుకునే పొజిషన్ సరిగ్గా ఉండేలా చూసుకోవటం అవసరం. వెల్లకిలా పడుకున్నప్పుడు గురక వస్తుంటే ఒక పక్కకి తిరిగి పడుకోవాలి. రాత్రిపూట హెవీ మీల్ తీసుకోవద్దు. థైరాయిడ్, షుగర్ లాంటి సమస్యలున్నప్పుడు మెడికేషన్ సరిగ్గా ఉండాలి. ఏ సమస్య ఉన్నా ముందు డాక్టర్ సలహా తీసుకోవటం అవసరం, డాక్టర్ సజెస్ట్ చేయకుండా ఎలాంటి మందులు వాడొద్దు' అని ఆయన వివరించారు.

సామాన్యులకు అందుబాటులో యశస్వి హాస్పిటల్

● ప్రజ్ఞాపూర్ పార్థివేశ్వర టెంపుల్ దారిలో
● డాక్టర్ సాయినాథ్ రెడ్డి

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



అదునాతన సౌకర్యాలతో సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా హాస్పిటల్‌ను తీర్చిదిద్దామని డాక్టర్ సాయినాథ్ రెడ్డి అన్నారు. శనివారం డాక్టర్స్ డే సందర్భంగా ప్రతి ఒక్క డాక్టర్‌కి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల కోసం హాస్పిటల్‌ను స్థాపించామన్నారు. సామాజిక సేవలో తమ హాస్పిటల్ ఎన్నో రకాల సేవలు అందజేశామన్నారు. పేదవారికి చాలా తక్కువ రుసుముతో ఎక్కువ వైద్యం చేసి వారికి చేదోడు వాదోడుగా సహాయ సహకారాలు అందిస్తున్నామని పేర్కొన్నారు మా హాస్పిటల్‌లో మోకాళ్ల నొప్పులకు, కీళ్లనొప్పులకు, నడుము నొప్పికి వైద్యం అందిస్తామన్నారు. అధునాతనమైన పరికరాలతో చికిత్స చేస్తామన్నారు. ఎముకలు విరిగిన కట్టు కడతామన్నారు. మోకాలు చిప్ప మార్పిడి, తుంటి మార్పిడికి ఆపరేషన్ ద్వారా చికిత్స చేస్తామన్నారు. తమ హాస్పిటల్‌లో డిజిటల్ ఎక్స్‌రే, అన్ని రక్త పరీక్షల సదుపాయం ఉందని తెలిపారు. ఏ సమస్య ఉన్నా నేరుగా సెల్ 9154 21 21 21లో సంప్రదించాలన్నారు.

నవతెలంగాణ

కిడ్నీ పదిలమేనా?



- పెరుగుతున్న బాధితులు
- జీవిత కాలమంతా డయాలసిస్
- కిడ్నీ మార్పిడి ఖరీదైన వైద్యం

కిడ్నీ సమస్యలు పెరుగుతున్నాయి. మారుతున్న ఆహారపు అలవాట్లు, వివిధ రకాల ఇన్ఫెక్షన్లు ఇతర కారణాల వల్ల కిడ్నీ సమస్యలొస్తున్నాయి. కిడ్నీ సమస్య తలెత్తితే జీవితాంతం డయాలసిస్ చేయాలి. కిడ్నీ మార్పిడి ఖరీదైన వైద్యమే కాకుండా సరిపడ కిడ్నీ లభించడం కష్టతరంగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో కిడ్నీ సమస్యలకు గల కారణాలు, లక్షణాలు, నివారణ వంటి అంశాలపై తెలుసుకుందాం.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి


దేశంలో కిడ్నీ మార్పిడి అవసరమైన వాళ్ళు రెండు లక్షల మంది ఉండగా ప్రతి ఏటా కేవలం 12 వేల మూత్రపిండ మార్పిడులు మాత్రమే అవుతున్నాయి. ఈ లెక్కలన్నీ మూత్ర పిండాల ఆరోగ్య సమస్య తీవ్రతను తెలియజేస్తుంది. కిడ్నీ వ్యాధి సమస్య తగ్గించడం కోసం, వ్యాధికి గల కారణాలు, తీవ్రత తగ్గించడానికి అవసరమైన అవగాహన గురించి ఇక్కడ తెలుసుకుందాం.

కిడ్నీ సమస్యలకు ముఖ్య కారణం అదుపులోలేని మధుమేహం, అదీ కాక అధిక రక్తపోటు, కొన్ని సార్లు బీపీ తగ్గిపోవడం వల్ల ఎన్నో ఇతర ఇన్ఫెక్షన్లు (డెంగూ మలేరియా, హెచ్‌ఐవీ, బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు) మూత్రపిండాల రాళ్ళు, కొన్ని రకాల మందులు (నొప్పి తగ్గడానికి వాడే మాత్రలు, స్టెరాయిడ్ మాత్రలు, కొన్ని యాంటీబయాటిక్స్) వల్ల కిడ్నీ సమస్యలు వస్తాయి.

ముఖ్యంగా మోతాదు తెలియని వాళ్ళ ఇచ్చే పసరు మందులు, చెట్ల మందుల వల్ల కొన్ని సార్లు జన్యు పరమైన సమస్యల కారణంగా, లూపస్ (ఎస్ఎల్ఈ) వంటి కొన్ని స్వయం ప్రతిరక్షక వ్యాధులు(మహిళల్లో అధికంగా) మూత్ర పిండాలు పాడవడానికి కారణంగా చెప్పవచ్చు.

కిడ్నీ సమస్యల లక్షణాలు

వ్యాధికి కారణాలను బట్టి కిడ్నీ లక్షణాలుంటాయి. దీర్ఘకాలిక జబ్బుల వల్ల మూత్ర పిండాలు పాడై ఉంటే ముందుగా మోహం వాపు, తర్వాత శరీరం అంతా వాపు రావొచ్చు. మూత్రం సరిగ్గ రాకపోవడం, నడిస్తే ఆయాసం రావడం, పడుకుంటే ఆయాసం రావరడం సాధారణంగా ఉంటాయి. ఒక వేళ మూత్ర పిండాలు దెబ్బతినడానికి రాళ్ళు కారణం అయితే నడుములో నొప్పి, అక్కడి నుంచి గజ్జల్లోకి రావడం, చలి జ్వరం, మూత్రంలో మంట వంటి లక్షణాలతో ప్రారంభమవుతోంది. ఇతర ఏవైనా ఇన్ఫెక్షన్ల వల్ల మూత్ర పిండాలు పాడై ఉంటే వాటికి సంబంధించిన వ్యాధి లక్షణాలు లేక నొప్పి మాత్రలు, స్టెరాయిడ్ వంటి మందులు అధికంగా వాడటం వల్ల జరిగి ఉంటే రోగికి వాపులు ఏమీ లేకుండా మూత్రం మామూలుగానే వస్తూ ఏకంగా ఆయాసంతో రోగి వైద్యులను సంప్రదించే అవకాశం ఏర్పడుతుంది.



పర్యవసనాలెలా ఉంటాయంటే..

ఒంట్లో రక్త కణాలు తయారవ్వడానికి అవసరమైన ఒక ముఖ్యమైన హర్మోన్(ఎంత్రోపోయిటిస్) మూత్ర పిండాలలో ఉత్పత్తి అవుతుంది. అందుకే మూత్ర పిండాలు పా డైన వారికి హీమోగ్లోబిన్ తగ్గిపోతుంది. దానితో రక్తహీనత, అందువల్ల ఆయాసం, నీరసం, అలసట వంటి లక్షణాలు కలగవచ్చు.

అలాగే మన శరీరంలోని కండరాలు, ఎముకలు బలంగా ఉండానికి ఎంతో అవసరమైన విటమిన్ డి మొదలగునవి మూత్ర పిండాలలో ఉత్పత్తి అవుతాయి. అందుకే విటమిన్ డి తగ్గిపోవడం వల్ల కలిగే నీరసం, ఒళ్ళ ఒప్పులు అలసట వంటివి మూత్ర పిండాల వ్యాధిగ్రస్తుల్లో సర్వ సాధారణం.

మూత్రపిండాలు మన రక్తపోటును నియంత్రించే ముఖ్యమైన అవయవాలు, కాబట్టి మూత్ర పిండాల సమస్య ఉన్న వాళ్లకు రక్తపోటు అదుపులో ఉండకపోయే ప్రమాదం ఉంది. అధిక శాతం వారు అనేక రకాల మందులు వాడవలసిన అవసరం ఉంటుంది. అయినా అప్పుడప్పుడు బీపీ హెచ్చు తగ్గులతో ఇబ్బంది పడే అవకాశముంది.

మూత్ర పిండాల సమస్యను గుర్తించడం ఎలా

మూత్ర పిండాల సమస్యను తొలదశలో గుర్తిస్తే చికిత్స సులువవుతుంది. కేవలం రెండు చిన్న అతి వక్కువ ఖర్చుతో చేసే పరీక్షలతో గుర్తించవచ్చు. (సీరం క్రియాటినిన్, యూరిన్ ప్రొటీన్, అల్బుమిన్ఎక్రెషన్)

దీర్ఘ కాలిక జబ్బులు అదుపులో ఉన్నాయా లేదా అని తెలియడానికి సంబంధిత షుగర్ పరీక్షలు, కొవ్వు పరీక్షలు చేయవలసి ఉంటుంది.

కడుపు స్కాన్ చేయడం వల్ల మూత్ర పిండాలు కుచించుకు పోయి ఉన్నాయా అని లేదా వాటిలోని రాళ్లను, వాపును ఏదైనా ఇన్ఫెక్షన్ ఉంటే దాన్ని గుర్తించే అవకాశముంటుంది.

రక్తం ఉత్పత్తి సరిపడ అవుతాందా.. లేదా అని తెలిపే రక్త పరీక్ష, గుండె పనితీరును గుర్తించే గుండె స్కానింగ్, మొదలగు పరీక్షలు అవసరాన్ని బట్టి చేయించాల్సి ఉంటుంది.

కిడ్నీలను కాపాడుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రతలు

- ఆహారంలో ఉప్పు తక్కువ తీసుకోవాలి
- అధికంగా మాంసం తీసుకోకూడదు.
- రోజుకు ఐదు లీటర్ల నీళ్ళు తీసుకోవాలి.
- ఆహారంలో సగభాగం పీచు పదార్థాలు ఉండేలా చూసుకోవాలి.
- ప్రతి రోజు కనీసం ముప్పై నిమిషాలు వ్యాయామం చేయాలి.
- ధూమపానం మానేయాలి.
- నొప్పి గోళీలు అనవసరంగా స్టెరాయిడ్స్ వాడకూడదు.
- రక్తపోటు, మధుమేహం ఉన్న వారు తరచూ పరీక్ష చేసుకుంటూ సరైన వైద్యుల నుంచి మందులు వాడాలి.
- రక్త హీనత, నీరసం, కీళ్ల నొప్పులు వంటి సమస్యలుంటే వెంటనే వైద్యుల సలహా మీద పరీక్షలు చేయించుకోవాలి.
- పిండాల సమస్య వల్ల ఆరోగ్య పరమైన ఇబ్బందులే కాక ఆర్థిక పరంగానూ ఇబ్బంది పెట్టేదే కిడ్నీ సమస్యలను గుర్తించడం ఆలస్యమైతే చికిత్స చాలా ఖర్చుతో కూడుకుంటుంది.
- ఒకసారి డయాలసిస్ చికిత్స కోసం రూ.2 వేల రూపాయలు, వారానికి మూడు సార్లు ప్రతి సారి నాలుగు గం టలు అదీ జీవితాంతం చేయించుకోవాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియకు డబ్బుతో ప ఆటు రోగితో మరొకరు కూడా తమ సమయాన్ని కేటాయించాల్సి ఉంటుంది.
- ఒక సారి డయాలసిస్‌కి 150 లీటర్ల నీళ్ళ ఖర్చువుతాయి. అందుకే ఇలాంటి ఒక సమస్య తీవ్రతను తగ్గించడం, ముందస్తుగా గుర్తించే అవగహన పెంచడం, తగిన చికిత్స అందించడం చాలా అవసరం.
- దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్న వాళ్ల వైద్యుల సలహా మేరకు మందులు వాడుతూ వాటిని అదుపులో పెట్టుకోవడం చాలా ముఖ్యం.

డెంగ్యూతో జర భద్రం

- జాగ్రత్తలు పాటించాలి
- వైద్యుల సలహాలు తీసుకోవాలి
- డెంగ్యూ జ్వరం.. కారణాలు, లక్షణాలు, రోగ నిర్ధారణ, చికిత్స



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

డెంగ్యూ జ్వరం అనేది బాధాకరమైన, బలహీనపరిచే దోమల ద్వారా సంక్రమించే వ్యాధి. రెండవసారి డెంగ్యూ వైరస్ సోకిన వ్యక్తులు తీవ్రమైన వ్యాధిని అభివృద్ధి చేసే ప్రమాదం చాలా ఎక్కువ. డెంగ్యూ జ్వరం లక్షణాలు అధిక జ్వరం, దద్దుర్లు, తలనొప్పి, కండరాలు, కీళ్ల నొప్పులు.. కొన్ని తీవ్రమైన కేసులు రక్తస్రావం, షాక్‌కు దారితీస్తాయి, ఇది ప్రాణాంతకమవుతుంది.

డెంగ్యూ జ్వరం కారణంగా..

డెంగ్యూ జ్వరం నాలుగు దగ్గరి సంబంధం ఉన్న డెంగ్యూ వైరస్‌లలో ఏదైనా ఒక దాని వల్ల వస్తుంది. ఈ వైరస్‌లు వెస్ట్ నైల్ ఇన్ఫెక్షన్ మరియు ఎల్లో ఫీవర్‌కి కారణమయ్యే వైరస్‌లకు సంబంధించినవి. సోకిన వ్యక్తి చుట్టూ ఉండటం ద్వారా మీరు డెంగ్యూ జ్వరం పొందలేరుబీ బదులుగా, డెంగ్యూ జ్వరం దోమల కాటు ద్వారా వ్యాపిస్తుంది. సోకిన దోమ మరొక వ్యక్తిని కుట్టినప్పుడు, వైరస్ ఆ వ్యక్తి రక్తప్రవాహంలోకి ప్రవేశించి ఇన్ఫెక్షన్ కలిగిస్తుంది. మీరు డెంగ్యూ జ్వరం నుండి కోలుకున్న తర్వాత, మీకు సోకిన వైరస్‌కు దీర్ఘకాలిక రోగనిరోధక శక్తి ఉంటుంది. ఇతర మూడు డెంగ్యూ జ్వరం వైరస్ రకాలకు కాదు. భవిష్యత్తులో మీరు ఇతర మూడు రకాల వైరస్‌ల ద్వారా మళ్లీ సోకవచ్చని దీని అర్థం. మీకు రెండవ, మూడవ లేదా నాల్గవ సారి డెంగ్యూ జ్వరం ఉంటే, తీవ్రమైన డెంగ్యూ జ్వరం వచ్చే ప్రమాదం పెరుగుతుంది.

డెంగ్యూ జ్వరం లక్షణాలు

లక్షణాలు, సాధారణంగా సంక్రమణ తర్వాత నాలుగు నుండి ఆరు రోజుల నుండి ప్రారంభమవుతాయి మరియు 10 రోజుల వరకు ఉంటాయి:

- ఆకస్మిక అధిక జ్వరం(105 డిగ్రీలు)
- తీవ్రమైన తలనొప్పి
- కళ్ళు వెనుక నొప్పి
- తీవ్రమైన ఉమ్మడి మరియు కండరాల నొప్పి
- అలసట
- వికారం
- వాంతులు అవుతున్నాయి
- అతిసారం
- చర్మంపై దద్దుర్లు, ఇది జ్వరం ప్రారంభమైన రెండు నుండి ఐదు రోజుల తర్వాత కనిపిస్తుంది
- తేలికపాటి రక్తస్రావం (ముక్కు రక్తస్రావం, చిగుళ్లలో రక్తస్రావం లేదా సులభంగా గాయాలు వంటివి)

కొన్నిసార్లు డెంగ్యూ జ్వరం లక్షణాలు తేలికపాటివి, ఫ్లూ లేదా ఇతర వైరల్ సంక్రమణ లక్షణాలు కావచ్చు. చిన్నపిల్లలు, మునుపెన్నడూ ఇన్ఫెక్షన్ లేని వ్యక్తులు పెద్ద పిల్లలు, పెద్దల కంటే తేలికపాటి కేసులను కలిగి ఉంటారు. అయినప్పటికీ, వారు తీవ్రమైన సమస్యలను అభివృద్ధి చేయవచ్చు. డెంగ్యూ హెమరేజిక్ జ్వరం, అధిక జ్వరం, శోషరస మరియు రక్త నాళాలు దెబ్బతినడం, ముక్కు, చిగుళ్ల నుండి రక్తస్రావం, కాలేయం పెద్దదిగా మారడం, రక్త ప్రసరణ వ్యవస్థ వైఫల్యం వంటి అరుదైన సమస్యలు ఇందులో ఉన్నాయి. లక్షణాలు భారీ రక్తస్రావం, షాక్ మరణంగా మారవచ్చు. దీన్నే డెంగ్యూ షాక్ సిండ్రోమ్ అంటారు. బలహీనమైన రోగనిరోధక వ్యవస్థలు ఉన్న వ్యక్తులు, రెండవ లేదా పదేపదే డెంగ్యూ ఇన్ఫెక్షన్లు ఉన్న వ్యక్తులు డెంగ్యూ హెమరేజిక్ ఫీవర్‌ను అభివృద్ధి చేసే ప్రమాదం ఎక్కువగా ఉన్నట్లు భావిస్తున్నారు.

మీ రక్తనాళాలు దెబ్బతిన్నప్పుడు, లీకేజీ అయినపుడు తీవ్రమైన డెంగ్యూ వస్తుంది. మీ రక్తప్రవాహంలో గడ్డకట్టే కణాల సంఖ్య (ప్లేట్‌లెట్స్) తగ్గింది. ఇది ప్రోక్, అంతర్గత రక్తస్రావం, అవయవ వైఫల్యం మరియు మరణానికి కూడా దారితీస్తుంది. తీవ్రమైన డెంగ్యూ జ్వరం యొక్క హెచ్చరిక సంకేతాలు, ఇది త్వరగా అభివృద్ధి చెందగల ప్రాణాంతక అత్యవసర పరిస్థితి. హెచ్చరిక సంకేతాలు సాధారణంగా మీ జ్వరం తగ్గిన తర్వాత ఒకటి లేదా రెండు రోజులు ప్రారంభమవుతాయి మరియు క్రింది సంకేతాలు మరియు లక్షణాలను కలిగి ఉండవచ్చు:



- తీవ్రమైన కడుపు నొప్పి
- తరచుగా వాంతులు
- చిగుళ్ళు లేదా ముక్కు నుండి రక్తస్రావం
- మూత్రం, మలం లేదా వాంతిలో రక్తం
- చర్మం కింద రక్తస్రావం, ఇది గాయం లాగా ఉండవచ్చు
- శ్వాస ఆడకపోవడం (కష్టం లేదా వేగవంతమైన శ్వాస)
- అలసిపోయాను

మీరు ఇటీవల డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్న ప్రాంతాన్ని సందర్శించినట్లయితే. మీకు జ్వరం వచ్చినప్పుడు, పైన పేర్కొన్న హెచ్చరిక లక్షణాలు ఏవైనా ఉంటే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి. తీవ్రమైన డెంగ్యూ జ్వరం అవయవాలు దెబ్బతినడం, అంతర్గత రక్తస్రావం కలిగిస్తుంది. రక్తపోటు ప్రమాదకరమైన స్థాయికి పడిపోతుంది, ఇది షాక్‌కు కూడా దారి తీస్తుంది. కొన్ని సందర్భాల్లో తీవ్రమైన డెంగ్యూ జ్వరం మరణానికి కూడా దారి తీస్తుంది. గర్భధారణ సమయంలో డెంగ్యూ జ్వరం వచ్చిన స్త్రీలు డెలివరీ సమయంలో శిశువుకు వైరస్ను ప్రసారం చేయగలరు. అదనంగా, గర్భధారణ సమయంలో డెంగ్యూ జ్వరం వచ్చిన స్త్రీ శిశువులు ప్రీమెచ్యూరిటీ, తక్కువ బరువుతో లేదా పిండం బాధకు గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం

(మొదటి పేజీ తరువాయి)

అందుతున్నాయన్నారు. ప్రసూతి సేవల్ని మెరుగు పర్చడం ద్వారా జిల్లాలో సాధారణ ప్రసవాలు పెరిగాయన్నారు. రాష్ట్రంలోనే సంగారెడ్డి జిల్లా సాధారణ ప్రసవాలు చేయడంలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. 82 శాతం సాధారణ ప్రసవాలు జరుగుతున్నాయన్నారు. ముఖ్యంగా కేసీఆర్ కిట్ పథకం ద్వారా ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగిందన్నారు. జిల్లాలో 2066 కేసీఆర్ కిట్స్ అందచేశామన్నారు. ప్రయివేట్ ఆస్పత్రుల్లోకి వెళ్లి ఇబ్బంది పడే అవకాశంలేకుండా స్థానికంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సేవలందిస్తున్నామన్నారు. మాతృ మరణాల రేటు(ఎంఎంఆర్) గణనీయంగా తగ్గిందన్నారు. జిల్లాలో శిశుమరణాల రేటు (ఐఎంఆర్) కూడా గణనీయంగా తగ్గిందన్నారు. జిల్లాలో డీఈఐసీ ఒకటి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల భవనాలు ఐదు, రెండు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మంజూరయ్యాయని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా వంద శాతం ఫలితాలు వచ్చేలా క్యాంపులు నిర్వహించామన్నారు. జిల్లా వ్యాప్తంగా పట్టణాలు, గ్రామాల్లో ప్రత్యేక క్యాంపులు పెట్టి జిల్లా వ్యాప్తంగా 10 లక్షలా 17 వేల మందికి కంటి పరీక్షలు నిర్వహించామన్నారు. రెండు లక్షలకు పైగా కళ్లద్దాలను పంపిణీ చేశామన్నారు. సీజనల్ వ్యాధుల ప్రబలకుండా ముందస్తు జాగ్రతలు తీసుకునే విధంగా ప్రజల్లో అవగహన పెంచేందుకు వివిద కార్యక్రమాలు నిర్వహించామన్నారు. కరపత్రాలు, పోస్టర్లు ముద్రించి పంపిణీ చేశామన్నారు. గ్రామాల్లో హెల్త్ వర్కర్లు, ఆశాలు, అంగన్‌వాడీల ద్వారా అవగహన కార్యక్రమాలు చేపట్టాం. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడడమే కాకుండా ఎక్కడైనా వ్యాధులు విజృంభిస్తే అరికట్టేందుకు వీలుగా ముందస్తు యాక్షన్ ప్లాన్‌తో ముందుకెళ్తున్నాం. మెడికల్ క్యాంపులు పెట్టడం, వ్యాధుల్ని అరికట్టేందుకు తగిన వైద్య సేవల్ని అందించడం జరుగుతుందన్నారు. గ్రామ పంచాయతీలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది సమన్వయంతో పరిసరాల పరిశుభ్రతపై చర్యలు తీసుకుంటున్నాం. జిల్లాలో 510 మందికి మధుమేహం, 406 మందికి రక్తపోటు, 116 మందికి నోటి క్యాన్సర్, 10 మందికి గొంతు, 19 మందికి రొమ్ము, 40 మందికి గర్భస్త క్యాన్సర్ ఉన్నట్లు గుర్తించామన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారందరిని గుర్తించి రెగ్యులర్‌గా వారికి మందుల్ని అందజేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. వ్యాధినోరధక టీకాల్ని ఎప్పటికప్పుడు స్థానికంగానే ఆశా వర్కర్లు, అంగన్‌వాడీల ద్వారా స్థానిక పల్లెదావాఖానాలు, పీహెచ్‌సీ సెంటర్లల్లో వేయించే ఏర్పాట్లు జరుగుతున్నామన్నారు.

మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నాయి. ఇక్కడ ప్రతిరోజు 57 రకాల టెస్టుల కోసం నమూనాల సేకరించి, హబ్ కు పంపించి , వాటి వివరాలు రోగులకు అందిస్తున్నాం.


- మరిన్ని టెస్టులు చేసే అవకాశం ఉన్నాయా?
- ప్రస్తుతం 57 రకాల టెస్టులు చేస్తున్నాం . జులై 1 నుండి 134 రకాల టెస్టులు చేయడం ప్రారంభమవుతుంది. దీంతో పేద ప్రజలకు ఆర్థిక భారం తగ్గుతుంది.
- ఆరోగ్య కేంద్రాలలో ఎప్పటినుండి ఇప్పటివరకు సేవలు అందిస్తున్నారు?
- ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు వైద్యులు తమ సేవలను అందిస్తున్నారు. 12 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 24 గంటల సేవలు కూడా అందిస్తున్నాం.
- మహిళా ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయా?
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు సహకారంతో జిల్లాలో 13 మహిళా ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ప్రతి మంగళవారం మహిళలకు మాత్రమే వైద్య సేవలు అందించడం జరుగుతుంది. ఇక్కడ పనిచేసే వారు కూడా అంతా మహిళలే ఉంటారు.
- కెసిఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ అందుబాటులో ఉన్నాయా?
- ప్రతి ప్రభుత్వ వైద్య కేంద్రంలో కేసీఆర్ కిట్లు అందుబాటులో ఉన్నాయి. అదేవిధంగా తమ వద్దకు వచ్చే బాలింతలు రెండవ చెకప్ రోజున న్యూట్రిషన్ కిట్లను తమ వైద్య సిబ్బంది అందిస్తున్నారు, రెండవసారి అందించే న్యూట్రిషన్ కిట్టు మాత్రం గైనకాలజిస్టులో పర్యవేక్షణలో అందించడం జరుగుతుంది.
- కంటి వెలుగు పథకం ఎలా జరిగింది?
- కంటి వెలుగు పథకంలో రాష్ట్రంలో సిద్దిపేట జిల్లా రెండో స్థానంలో నిలిచింది. సర్జరీ అవసరమైన వారికి ఆపరేషన్లు చేయిస్తున్నాము. నియోజకవర్గంలో ఇప్పటివరకు 1800 మందికి పైగా కంటి ఆపరేషన్లు జరిగాయి. మంత్రి హరీష్ రావు తన సొంత ఖర్చులతో ఆపరేషన్లు అయిన వారికి కండ్ల అద్దాలు ఇప్పించారు.
- టి హెచ్ ఆర్ న్యూట్రిషన్ కిట్ ఎంతమందికి అందిస్తున్నారు?
- టీబి పేషెంట్లకు ప్రతినెల 5వ తేదీ లోపల 270 నుండి 300 మందికి టి హెచ్ ఆర్ న్యూట్రిషన్ కిట్లను అందిస్తున్నాం. మంత్రి హరీష్ రావు సొంత డబ్బులతో వీటిని తయారు చేయించి అందించడం జరుగుతుంది.
- వర్షాకాలం మూలంగా సీజనల్ వ్యాధుల గురించి తీసుకుంటున్న చర్యలు?
- జిల్లా కేంద్రంలో ఒక ప్రత్యేక అపడమిక్ కేంద్రాన్ని ఏర్పాటుచేసి ఇక్కడ నుండి సీజనల్ వ్యాధులపై మానిటరింగ్ చేయడం జరుగుతుంది. డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ ఆధ్వర్యంలో కూడా బృందాలను ఏర్పాటు చేస్తున్నాము. ప్రతి పీహెచ్ వి లో కూడా మెడికల్ ఆఫీసర్ సీజనల్ వ్యాధుల పట్ల ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తుంటారు. బ్లీచింగ్ పౌడర్ చల్లించడం, స్ప్రే చేయించడం జరుగుతుంది.
- హాస్టల్లో , పాఠశాలలో ముందస్తుగా వైద్య పరీక్షలు చేస్తున్నారా?
- ప్రతి హాస్టల్లో వారానికి ఒక సారి ఏఎన్ఎం వైద్య పరీక్షలు చేయడం జరుగుతుంది. అదేవిధంగా పరిసరాలను శుభ్రంగా ఉంచే విధంగా అక్కడి వారికి సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతుంది. ప్రణాళిక ప్రకారం సేవలు అందిస్తున్నాం.

నవతెలంగాణ




















మెరుగైన వైద్యానికి కేరాఫ్ ఆర్‌వీఆర్

డాక్టర్ చాణుక్య

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

అదునాతన సౌకర్యాలతో, అతి తక్కువ రుసుముతో సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా ఆర్ వి ఆర్ హాస్పిటల్ ను తీర్చిదిద్దామని డాక్టర్ ఆర్.వి.చాణుక్య అన్నారు. శనివారం డాక్టర్స్ డే సందర్భంగా ప్రతి ఒక్క డాక్టర్ కి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన నవతెలంగాణ తో మాట్లాడుతూ ఆర్ వి ఆర్ హాస్పిటల్ ప్రజల అవసరాల కు చేరువలో స్థాపించామన్నారు.గజ్వేల్ 100 పడకల ఆసుపత్రికి ఎదురుగా పిడ్ చెడ్ రోడ్డులో బహుళ అంతస్తులో నిర్మిచమన్నారు. సామాజిక సేవలో తమ హాస్పిటల్ సేవలు ఎన్నో రకాలుగా ప్రజలకు అందజేశామన్నారు.పేదవారికి చాలా తక్కువ రుసుముతో ఎక్కువ వైద్యం చేసి వారికి సహాయ సహకారాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. మత,శిశు మల్టిస్పెషలిటి ఆసుపత్రి అంటే అన్ని అధునాతన సౌకర్యాలు ఉన్న ఆసుపత్రి గా పేరు గాంచిందన్నారు.మా ఆసుపత్రిలో బిపి,షుగర్,గుండె సంబంధిత,ఊపిరితిత్తుల సమస్య, థైరాయిడ్, ఆస్తమా, అలర్జీ,తో పాటు 25 రకాల వ్యాధులకు చికిత్స చేయబడును.24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయి. డాక్టర్ వి.ఆర్.చాణుక్య వైద్య సేవలు24 గంటలు అందించడంలో ముందుండి ప్రజల సమస్యలు పరిష్కరిస్తారని పేర్కొన్నారు. అంతేకాకుండా ఆసుపత్రిలో ఎన్. ఐ. సి.యు,పి.ఐ. సి.యూ,అత్యాధునిక థియేటర్, ఫోటో థెరపీ,ఎమర్జెన్సీ క్యాజువాలిటీ,ల్యాబ్ సౌకర్యం అందుబాటులో ఉందన్నారు.




దంతవైద్యురాలికి అరుదైన ఘనత

నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రభుత్వాసుపత్రిలో జన్మించి అందులోనే వైద్యురాలిగా పని చేసే అవకాశం ఎంత మందికి వస్తుందోకానీ ఈ వైద్యురాలికి ఆ అరుదైన ఘనత దక్కింది. సంగారెడ్డి పట్టణానికి చెందిన డాక్టర్ అల్లూరు శిల్ప ముదిరాజ్ జిల్లా కేంద్ర ఆస్పత్రిలో జన్మించారు. ప్రాథమిక విద్యాభ్యాసం సంగారెడ్డిలో పూర్తి చేసుకుని హైదరాబాద్లో ఉన్నత విద్య అభ్యసించారు. అనంతరం వైద్యశాస్త్రంపై మక్కువతో దంత వైద్యంలో పట్టా పొందారు. కొంతకాలం హైదరాబాద్ నగరంలో ప్రయివేటు వైద్యశాలలో పని చేశారు. ప్రస్తుతం దంత వైద్యురాలిగా జిల్లా కేంద్ర ఆసుపత్రిలో సేవలందిస్తున్నారు. జన్మించిన ఆసుపత్రిలోనే ఇలా వైద్యురాలుగా రావడం అత్యంత అరుదు. జిల్లా కేంద్ర ఆస్పత్రిలో వైద్యురాలిగా పని చేయడం తన అదృష్టమని, పుట్టిన ఊరికి సేవ చేసే వరం తనకు దక్కడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు డాక్టర్ శిల్ప ముదిరాజ్ పేర్కొన్నారు.











పురుడు పోసేది.. పునర్జన్మనిచ్చే ది వైద్యుడు

● నేడు వైద్యుల దినోత్సవం

నవతెలంగాణ-జోగిపేట

జన్మను ప్రసాదించేది అమ్మ. ప్రాణాపాయంలో ఉన్నవారికి పునర్జన్మనిచ్చే వాడు వైద్యుడు. సృష్టికి ప్రతి సృష్టి చేసేవారుగా వైద్యులను పేర్కొనవచ్చు. ఆరోగ్య సమస్యలు తలెత్తినా వెంటనే అందరి మదిలో మెలిగేవాడు డాక్టరే. ప్రాణాపాయంలో ఉన్నవారి బాధను, కుటుంబ సభ్యుల ఆవేదనను తమ భుజస్కందాలపై మోస్తూ రక్షణే ధ్యేయంగా సాహసంతో వైద్యులు చేసే కృషి మాటల్లో చెప్పలేనిది. ఆపరేషన్ విజయవంతం అయితే వైద్యుల కళ్లల్లో కనిపించే ఆనందమే వారికి కొండంత బలం. ప్రాణాలను కాపాడిన వైద్యులు దైవ సమానులు అంటారు. ఇంతటి ప్రాముఖ్యత గల వైద్యుల గొప్పతనాన్ని గుర్తు చేసుకునేందుకు ప్రతి ఏటా జూలై 1వ తేదీన జాతీయ వైద్యుల దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. వైద్య వృత్తికి గర్వకారణంగా నిలిచిన రాయ్ 1882లో బీహార్ రాష్ట్రంలోని పాట్నా జిల్లా బాకీం పూర్లో జన్మించారు. ప్రాథమిక విద్యను స్థానికంగానే పూర్తి చేసి, ఇంగ్లాండులో ఉన్నత విద్యను అభ్యసించారు. 1911లో ఇండియాకు తిరిగి వచ్చి కోల్‌కత్తా మెడికల్ కళాశాలలో అధ్యాపకునిగా కొంతకాలం పనిచేశారు. తర్వాత కాలంలో జాదవ్‌పూర్ టిబి ఆసుపత్రి, ఆర్.జి.కార్ మెడికల్ కళాశాల, కమల నెహ్రూ ఆసుపత్రి, చిత్తరంజన్ క్యాన్సర్ ఆస్పత్రిని నెలకొల్పారు. ఒకవైపు వైద్యుడిగా సేవలు అందిస్తూనే.. 1925 సంవత్సరంలో రాజకీయంలోకి అడుగుపెట్టారు. ఈ రంగంలోనూ అంచెలంచెలుగా ఎదుగుతూ 1948లో పశ్చిమబెంగాల్ రాష్ట్ర ముఖ్యమంత్రి పదవిని అధిష్టించారు. సీఎంగా పనిచేసిన సమయంలోనూ తీరిక దొరికినప్పుడు పేదలకు స్వయంగా వైద్య సేవలను అందించేవారు. తన ఆస్తిపాస్తుల తో పాట్నాలో ఒక ట్రస్టును ఏర్పాటుచేసి సామాజిక సేవకు అంకితం అయ్యారు. ప్రముఖ వైద్యుడిగా, గొప్ప సంఘసంస్కర్తగా, విద్యావేత్తగా, అధ్యాపకుడిగా, నిరుపేదల పెన్నిధిగా, ప్రజా ప్రతినిధిగా సమాజానికి ఎనలేని సేవలను అందించిన వైద్యుడిగా బిధాన్ చంద్ర రాయ్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఈయన జన్మదిన సందర్భంగా ఏటా జూలై 1న డాక్టర్స్ డే నిర్వహిస్తున్నారు.

భారతరత్న పురస్కారంతో సత్కారం

బీసీ రాయ్ పలు రంగాల్లో చేసిన విశేష కృషికి గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయనను 1961లో ఫిబ్రవరి 4న భారతరత్న పురస్కారంతో సత్కరించింది. వైద్య రంగంలో ఆయన అందించిన సేవలకు గుర్తుగా ఆయన జన్మదినాన్ని డాక్టర్స్ డే నిర్వహించాలని నిర్ణయించారు. 1962 సంవత్సరం నుంచి డాక్టర్స్ డే నిర్వహిస్తున్నారు. వైద్య రంగంలో విశేష సేవలందించిన వారికి 1976 నుంచి బి.సి.రాయ్ పేరిట అవార్డులను ప్రధానం చేస్తున్నారు.

వైద్యవృత్తి పవిత్రమైంది


వైద్య వృత్తి అత్యంత పవిత్రమైంది. వృత్తిపట్ల నిబద్ధత, త్యాగనిరతి, సేవా తత్పరత ఉంటేనే వైద్యులకు మంచి గుర్తింపు సమాజంలో లభిస్తుంది. లాభాపేక్షతో కాకుండా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడడానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చే వైద్యులు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు. సహనం, ఓర్పు, దయాగుణం, సేవా లక్షణం ఉంటేనే ఈ వృత్తిలో రాణించగలుగుతారు. కేవలం డబ్బు సంపాదనే ధ్యేయంగా పని చేసే వైద్యులకు సమాజంలో తగిన గౌరవం ఉండదన్న విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

ఏఐఆర్ ధర్మాలను పాటించాలి

- ఉత్తమ వైద్యుడు ఏఐఆర్ అనే మూడు ధర్మాలను తప్పనిసరిగా పాటించాలి.
- ఏ అంటే అవైలబిలిటీ(అన్ని వేళలా రోగులకు అందుబాటులో ఉండాలి)
- ఐ అంటే ఇంట్రెస్ట్(వృత్తిపై అభిరుచి, నమ్మకం కలిగి ఉండాలి)
- ఆర్ అంటే రెగ్యులారిటీ(విధులను క్రమపద్ధతి తో నిర్వహించాలి)

వైద్యుడి సేవ చాలా గొప్పది

వైద్యుడి సేవ చాలా గొప్పది. అనారోగ్యంతో ఉన్న రోగికి వైద్యులు చేసే సేవ సమాజంలో గొప్పది. అనారోగ్యం బారిన పడిన వారికి నిరంతరం వైద్యం అందిస్తూ వారి ప్రాణాలు కాపాడుతున్నారు. ప్రతి ఒక్కరూ వైద్యుల సూచనలు పాటిస్తూ ఆరోగ్యాలను కాపాడుకోవాలి.



– డాక్టర్ శంకర్ బాబు,
ప్రభుత్వ ఆసుపత్రి జోగిపేట

సేవే పరమావది

సేవే మా పరమావధిగా జోగుపేట పట్టణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందజేస్తున్నాం. భగవంతుడు మనిషిని సృష్టిస్తే.. ఆ మనిషిని ఎలాంటి అనారోగ్యం కబలించకుండా వైద్యులు కాపాడుతున్నారు. అందుకే వైద్యులను నారాయణులుగా పేర్కొంటారు. అందరూ వైద్యుల సూచనలు పాటించాలి.



– డాక్టర్ కె.అనంతరెడ్డి,
డి.ఎస్.రెడ్డి ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్

c m y k

సీజన్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

నవ తెలంగాణ- గజ్వేల్



వానాకాలం ఊపందుకుంది. వారం రోజులుగా గజ్వేల్ ప్రాంతంలో వరుసగా వర్షాలు కురుస్తున్నాయి. ఇది వ్యాధుల వైపు దారి తీస్తుంది. మారిన సీజన్లో వ్యాధులు పొంచి ఉంటాయి. గజ్వేల్ వైద్య సిబ్బంది అధికారులు గ్రామాల్లోకి వెళ్లి అవగాహన కల్పిస్తున్నారు. దోమలు పెరుగు తాయి. ఆపరిశుభ్ర వాతావర దానికి తావులేకుండా అప్రమత్తంగా వ్యవహరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఇదే క్రమంలో ప్రజలను చైత న్యవంతులను చేసేందుకు గజ్వేల్ వైద్య సిబ్బంది నడుము బిగించింది. సీజనల్ వ్యాధుల కట్టడిలో భాగంగా ఎపిడమిక్ విభాగం ఏర్పాటు చేసి హెల్ప్ డెస్కును అందుబాటులోకి తెచ్చింది. వ్యాధులు వెలుగు చూసినా, అపరిశుభ్రత నెల కొంటే 903099847లో సంప్రదిస్తే క్షేత్ర స్థాయిలో అధికారులను అప్రమత్తం చేయనున్నారు. సిద్దిపేట జిల్లాలో గడిచిన 15 రోజుల్లో జిల్లాలో 872 మంది విష జ్వరాల బారినపడ్డారు. 15 రోజుల్లో 672 మందికి జ్వరాలు సోకాయి. వర్షాకాలం డెంగీ, మలేరియా, చికన్ గన్యా మెదడు వాపు వ్యాధులు పొంచి ఉంటాయి. వివిధ రకాల దోమలతో మలేరియా, బోద, డెంగీ వచ్చే అవకాశం ఉంది. జిల్లాలో గజ్వేల్ ప్రాంతంలో ఏటా డెంగీ కేసుల ప్రభావం ఎక్కువగా ఉంటోంది. సకాలంలో తీవ్రతను గుర్తిం లేక గతంలో కొందరు మరణించిన సంభవించిన సందర్భాలు ఉన్నాయి. గజ్వేల్ నియోజకవర్గంలో ఎనిమిదేళ్ల నిర్ధారణ పరీక్షల్లో నిమగ్నమైన సిబ్బంది. జిల్లాస్థాయిలో ఎపిడమిక్ విభాగం కీలకంగా మారనున్నది. జిల్లాస్థాయిలో ఒకటి. మూడు డివిజ న్లలో ఒకటి చొప్పున ర్యాపిడ్ చెస్పాన్సి బృందాలు, ప్రాథమిక ఆరోగ్య స్థాయి స్థాయిల్లోనూ వాటి ఏర్పాటుకు ప్రణాళి కలు రూపొందించారు. జిల్లా స్థాయి అధికారులకు ఆన్లైన్ విధానంలో అవగాహన కల్పిం చనున్నారు. మండల వైద్యాధికారులు, బస్తీ, మున్సిపాలిటీ వివిధ విభాగాలు వైద్యులు, సూపర్ వైజర్లకు డివిజన్ల వారీగా నుంచి శిక్షణలు అందించనున్నారు. పరీక్షల నిమిత్తం కిట్లను సిద్ధం చేశారు. ప్రతి శు క్రవారం డ్రైవే- డ్రైవే కచ్చితంగా అమలు చేయనున్నారు. మైకులు, పేల ప్రదర్శన ద్వారా అవగాహన కల్పిస్తారు. తాజా ఆహార పదార్థాలు, కాలి వడబోసిన నీటిని తీసుకోవాలని అధికారులు సూచనలు చేస్తున్నారు.. ఆసుప త్రుల్లో అవసరమైన ఔషదాలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. పరిసరాలు, వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

డాక్టర్ కె.రాజుగౌడ్

నవతెలంగాణ-సంగారెడ్డి



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ జనరల్ ఫిజీషియన్, డయాబెటలాజిస్ట్, గైనకాలజిస్ట్ డాక్టర్ కె.రాజు గౌడ్ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఆయన మాటల్లో... వానాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదముంది. వాతావరణ మార్పుల వల్ల వివిద రకాల వైరస్సు విజృంభిస్తాయి. వర్షాలు కురియగానే కొత్తనీరు పాత నీరు కలుస్తాయి. పరిసరాలు అపరిశుభ్రంగా మారడం వల్ల ఈగలు, దోమలు, ఇతర క్రిమికీటకాలు వ్యాప్తి చెందుతాయి. ముఖ్యంగా నీరు నిల్వ ఉండడం వల్ల దోమల లార్వా ద్వారా దోమలు పునరుత్పత్తి జరుగుతుంది. దోమల వల్ల మెదడువ్యాపుతో పాటు డెంగ్యూ జ్వరం వస్తుంది. డెంగ్యూ జ్వరం వచ్చేందుకు కారకమైన దోమల్ని నివారించడానికి చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా పట్టణాలు, గ్రామాల్లో పరిసరాల్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి. చెత్తచెదారం నిల్వ ఉండకుండా శుభ్రం చేసుకోవాలి. మురుగునీరు నిల్వ ఉండడం వల్ల దోమలు వృద్ధి చెందుతాయి. మురికికాల్వల్ని ఎప్పటికప్పుడు శుభ్ర పర్చుకోవాలి. నీటి తొట్లు, కొబ్బరిబొండాలు, ఇతర పాత్రల్లో నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు వాలి గుడ్లు పెడతాయి. వాటికి అవకాశం ఇవ్వకుండా తగిన జాగ్రతలు తీసుకోవాలి. దోమల నివారణ కోసం తరచూ మందుల్ని పిచికారి చేసుకోవాలి. తాగేనీరు కూడా కలుషితం అవుతుంది. అందుకే తాగేనీటిని వేడి చేసుకుని తాగడం మంచింది. ఆహార పదార్థాలపై పై కప్పు ఉండేలా చూడాలి. వేడి వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలి. కూరగాయలు, ఇతర ఆహార పదార్థాలను శుభ్రంగా కడుకొని వంటుకోవాలి. ఇంట్లో తీసుకునే ఆహారమే కాకుండా బయట తినే ఆహార పదార్థాల విషయంలోనూ జాగ్రతలు పాటించాలి. హొటళ్లు, ఇతర వీధి వ్యాపారాల వల్ల పానీపూరి, మిర్చి ఇతర తినుబండారాలను తీసుకోకుండా ఉంటే మంచింది. వర్షాకాలంలో ఆహార పదార్థాల తయారీలో శుభ్రమైన రక్షిత మంచినీటిని వినియోగించే అవకాశాలుండవు. కలుషితమైన ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల జీర్ణకోశపరమైన వ్యాధులు వస్తాయి. డయేరియా, వాంతులు ప్రబలుతాయి. అనారోగ్య సమస్య తలెత్తిన వెంటనే వైద్యుల్ని సంప్రదించాలి. వైద్యులు సూచనల మేరకు తగిన జాగ్రతలు తీసుకోవడం పాటు మందులు వాడాలి. ముఖ్యంగా డెంగ్యూ విషయంలో దోమల నివారణ కోసం తగిన జాగ్రతలు తీసుకునే విషయంలో వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సామూహికంగా జాగ్రతలు పాటించాలి. డెంగ్యూ జ్వరం వస్తే లక్షణాలు కనిపించడానికి నాలుగైదు రోజులు పడుతుంది. అశ్రద్ధ చేయడం మంచిదికాదు. వెంటనే వైద్యుల్ని సంప్రదించి వైద్యం పొందాలి. లేదంటే ప్లేట్‌లేట్స్ పడిపోయి ప్రాణాప్రాయ పరిస్థితి ఏర్పడే అవకాశాలున్నాయి. చిన్న పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారి విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలి. డెంగ్యూ దోమ కాటుకు గురవ్వడం జరిగితే శరీరంలో ఇతర అవయవాళ్లపై ప్రభావం పడుతుంది.

పీరియడ్స్ సమయంలో నొప్పికి కారణాలు, చికిత్స

డాక్టర్ శ్వేత, గైనకాలజిస్ట్, లాపరోస్కొపిక్ సర్జన్



చాలా మంది యువతులను బాధపెట్టే ఈ మెనుస్ట్రువల్ (కాంప్స్ ప్రతి నెలా తీవ్రమైన నొప్పితో పాటు కండరాలు బిగుసుకుపోవడం జరుగుతుంది. దీనికి ప్రోస్టాగ్రాండిన్స్ ప్రథమ కారణమైతే : ఫైబ్రాయిడ్స్ (నాన్‌క్యాన్సరస్ గడ్డలు) ఎండోమెట్రియోసిస్ (గర్భసంచి పొర ఇన్‌ఫ్లమేషన్) అడినోమయోసిస్(పొర కండరాల్లోకి చొచ్చుకుపోవడం) పెర్విక్ ఇన్‌ఫ్లమేటరీ డిసీస్(హానికరమైన బ్యాక్టీరియా సోకడం) సర్వైకల్ స్టెనోసిస్ (గర్భాశయ ముఖద్వారం సన్నగా ఉండడం)

ఎప్పుడెప్పుడు హానికరం

సాధారణంగా మెనుస్ట్రువల్ క్రాంప్స్ వల్ల ఆరోగ్యానికి ఎలాంటి హాని, ముప్పు ఉండదు. కానీ దృష్టి సారించాల్సిన సందర్భాలు ఏమిటంటే...

1, 30 ఏళ్లు పైబడ్డాక కూడా ఈ సమస్య వస్తుంటే

2, పీరియడ్స్ సమయంలో అధిక రక్తస్రావం ఉండి అధిక నొప్పి రావడం (మెనోరేజియా)

3, రక్తస్రావం ఎలా పడితే అలా అవ్వడం (మెట్రోరేజియా)

ఏదైనా ప్రమాదమా

సాధారణంగా ఈ నొప్పి వల్ల ఎలాంటి పనులూ చేయలేకపోవడం, యుక్త వయసులో పిల్లలు స్కూలను, కళాశాలకు వెళ్లలేకపోవడం, యువతులు ఆఫీసుకు వెళ్లడం, కష్టమై వారి పనులకు అంతరాయం కలగడం లాంటిది సహజం. అయితే అధిక రక్తస్రావం లేదా సంతానలేమి వంటి సమస్యలతో ఉన్నప్పుడూ నిర్లక్షం చేయడకూడదు.

పరీక్షలు: సమస్యకు ఉపశమనం దొరకకపోతే అల్ట్రాసౌండ్/లాప్రొస్కొపీ అవసరం కావచ్చు.

చికిత్స: నేరుగా మందులు వాడకుండా కొన్ని ప్రత్యామ్నాయ ప్రక్రియలు పాటించవచ్చు. ఉదాహరణకు 1,వ్యాయామం 2, హీట్ థెరఫీ 3, వార్మ్‌బాత్ 4, మసాజ్ 5, కంటి నిండా నిద్ర 6, ధాన్యం వీటితో ఫలితం లేనప్పుడు, నొప్పి నివారణ, మందులు, హర్మోన్, ట్యాబ్లెట్లు, ఇన్ఫెక్షన్ కి యాంటీబయాటిక్స్ వాడవచ్చు.

ఒకవేళ ఈ సమస్యతో పాటు ఫైబ్రాయిడ్స్, ఎండోమెత్రి యోసిస్, ఎడినోమయెసిస్ వంటివి ఆపరేషన్ అవసరం పడవచ్చు.

సూచన: నివారణ పూర్తిగా సాధ్యం కాకపోయినప్పటికీ యువతులు, వారు కోల్పోయే ఐరన్ భర్తీ అయ్యేందుకు మాత్రలతో పాటు ఆకుకూరలు, ఖర్జూరా, పల్లీపట్టి వంటివి తింటూ ద్రవరూపాలు తీసుకోవడం వారికి మేలు చేస్తుంది.

మానసిక ఒత్తిడితో శారీరక సమస్యలు

'అది ఎలాంటి హానిచేయకపోతే దాన్ని ఎంతకాలమైనా భరించగలం' అనుకునే వాళ్లూ ఉన్నారు. దురదృష్టం ఏమిటంటే ఒత్తిడి అన్నది కేవలం ఆ సమయానికే పరిమితం కాదు. ఒత్తిడి అప్పటికి తొలగినా... దాని భవిష్యత్ పరిణామాలు మాత్రం వేరుగా ఉంటాయి. దీర్ఘకాలం కొనసాగుతూ ఉండే ఒత్తిడి అలా వేర్వేరు వ్యాధులకు దారితీస్తుంది. అదీ నిజమైన సమస్య. అందుకే ఏరోజుకు కలిగే ఒత్తిడిని ఆ రోజుకు అలా భరిద్దాంలే అనుకుంటే కుదరదు. అదలా దీర్ఘకాలం పాటు కొనసాగుతూ పోతూ ఉంటే, దాని వల్ల వచ్చే వేర్వేరు వ్యాధులు... అందువల్ల దాన్ని నివారించుకోవాల్సిన ఆవశ్యకత గురించిన అవగాహన కోసం ఈ కథనం.

నివారణ కోసం జాగ్రత్తలు పాటించాలి

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఒత్తిడి అనేది కేవలం మనల్ని ఇబ్బంది పెట్టే ఆ సమయంలోని మానసిక స్థితి మాత్రమే కాదు. దానివల్ల కొన్ని శారీరకమైన మార్పులూ వస్తాయి. ఫలితంగా శరీరం దెబ్బతింటుంది. అది ఎన్ని రకాలుగా జరుగుతుందో చూద్దాం.

ఒత్తిడి కారణంగా వచ్చే పది పాపులర్ సమస్యలు

1.గుండెజబ్బులు: పైన పేర్కొన్నట్లుగా ఒత్తిడికి గురయ్యేవారిలో దీర్ఘకాలిక గుండెజబ్బులు ఎక్కువగా ఉండటం చాలా సాధారణమైన విషయం. ఒక్కోసారి ఒత్తిడి గుండెపోటుకు దారితీస్తుందన్న విషయం తెలిసిందే.

2. ఆస్తమా: ఒత్తిడి ఆస్తమాను ప్రేరేపిస్తుందని ఇప్పటికే వైజ్ఞానిక శాస్త్రపరంగా రుజువైంది. అంతేకాదు.. తల్లిదండ్రుల ఒత్తిడి పిల్లలకూ హాని చేస్తుందని తేలింది. ఒకవేళ తల్లిదండ్రులు తీవ్రమైన ఒత్తిడికి గురయ్యేవారే అయితే వారి పిల్లలకు ఆస్తమా వచ్చే అవకాశాలు చాలా ఎక్కువని అధ్యయనాల్లో తేలింది. అంటే.. తమ ఒత్తిడి వల్ల వారు తమనే కాకుండా తమ సంతతిని, ముందు తరాలవారినీ బాధిస్తున్నారన్నమాట. గర్భవతిగా ఉన్నవారిలో కొందరిని ఎంపిక చేసుకుని ఒక అధ్యయనాన్ని నిర్వహించారు. వారిలో సగం మందిని ఒత్తిడికి, మరో సగం మందిని కాలుష్యపు పొగకు ఎక్స్‌పోజ్ అయ్యేలా చేశారు. ఈ అధ్యయన ఫలితాలు ఆశ్చర్యకరంగా ఉన్నాయి. నిజానికి కాలుష్యపు పొగకు గురైన గర్భిణులకు పుట్టిన వారి కంటే.. ఒత్తిడికి గురైన గర్భవతులకు పుట్టిన పిల్లల్లో అత్యధికులకు ఆస్తమా సోకింది.

3.స్థూలకాయం: మన శరీరంలో కొవ్వు పేరుకునే ప్రాంతాల్లో.. తొడలు, పృష్ఠభాగం కంటే పొట్టలో పేరుకునే కొవ్వు వల్ల తీవ్రమైన హాని కలుగుతుంది. ఒత్తిడి వల్ల పొట్టభాగంలో కొవ్వు పేరుకోవడం ఎక్కువగా జరుగుతుంది. తద్వారా ఆరోగ్య హాని కూడా ఎక్కువేనన్నమాట. అంటే ఒత్తిడి వల్ల రెండు రకాల నష్టాలని గుర్తించాలి. మొదటిది పొట్ట రావడం, రెండోది ఆ పొట్ట వల్ల ఆరోగ్యభంగం జరగడం.

4.డయాబెటిస్: తీవ్రమైన మానసిక ఒత్తిడి.. డయాబెటిస్‌కు దారితీస్తుందన్న విషయం తెలిసిందే. మళ్లీ ఇది రెండురకాలుగా బాధిస్తుంది. డయాబెటిస్ కారణంగా ఆకలి పెరిగి.. మనం తినకూడని అనారోగ్యకరమైన పదార్థాలైన వేపుళ్లు, బేకరీ పదార్థాలు తినేలా చేస్తుంది. ఇవి తిన్న తర్వాత రక్తంలో గ్లూకోజ్ పాళ్లు పెరగడం కారణంగా మనం అనారోగ్యానికి గురవుతాం. ఇలా ఒక అనారోగ్యం మరో ప్రతికూలతకూ, ఆ ప్రతికూలత మరో అనారోగ్యానికీ ఒక చక్రంగా సాగిపోతూ అనారోగ్యపు ఊబిలోకి దించుతూపోతుంది.

5. తలనొప్పి: ఒత్తిడివల్ల కొన్ని తలనొప్పులూ, మైగ్రేన్ రావడం సహజం. వాటి కోసం వాడే నొప్పి నివారణ మందులతో కొన్ని దుష్ఫలితాలు రావడం సాధారణం. వాటితో మరింత అనారోగ్యం కలగడం మరింత సర్వసాధారణం. ఇలా ఒకటికొకటి తోడవుతూ ఆరోగ్యాన్ని మరింతగా దెబ్బతీయడం అన్నది ఒత్తిడి తాలూకు మరో చెడు లక్షణం.

6.డిప్రెషన్, యాంగ్జైటీ: ఒత్తిడికి గురైన వారు ఉద్వేగాలకు లోనవుతుంటారు. ఇలాంటివారిలో యాంగ్జైటీ కనిపించడం మామూలే. ఇలా దీర్ఘకాలిక భావోద్వేగాలకు గురయ్యేవారిలో 80 శాతం మంది ఒత్తిడులకు లోనవుతుంటారు. వీరిలో చాలామంది కొంతకాలం తర్వాత తీవ్ర నిరాశ, నిస్పృహలకూ దీర్ఘకాలంలో డిప్రెషన్‌కు లోనైన దాఖలాలు చాలా ఉన్నాయి.

7. జీర్ణకోశ సమస్యలు: ఒత్తిడికి గురయ్యేవారిలో చాలామంది జీర్ణకోశ సమస్యలకు గురవుతుండటం సాధారణం. వీరిలో చాలామందికి ఒత్తిడికి గురికాగానే కడుపులో యాసిడ్స్ స్రవించి మంట రావడం, అలా మంటలు వచ్చే వారిలో చాలామందికి దీర్ఘకాలంలో కడుపులో అల్సర్స్ కనిపిస్తాయి. ఇలా గ్యాస్ పైకి తన్నేవారికి ఛాతీలో



నొప్పి రావడం చాలా సాధారణంగా కనిపించే పరిణామం. ఆ సంకేతాన్ని కొన్నిసార్లు గుండెపోటుగా పొరబడటమూ చాలామందిలో చూస్తుంటాం. ఇలా దీర్ఘకాలం గ్యాస్ పైకి ఎగదన్నుతుండేవారు గ్యాస్ట్రిక్ ఈసోఫేజియల్ రిఫ్లక్స్ డిసీజ్ (జీఈఆర్‌డీ) అనే శారీరక రుగ్మతకూ లోనవుతుంటారు. ఈ దుష్పరిణామాలన్నీ ఒత్తిడి కారణంగానే జరుగుతాయన్న విషయం గుర్తుంచుకోవాలి.

8. అల్జైమర్స్ డిసీజ్: ఒత్తిడి కారణంగా మెదడులో కలిగే గాయాలు తీవ్రమై అల్జైమర్స్ డిసీజ్‌కు దారితీస్తుందని కొన్ని అధ్యయన ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. పైగా ఒత్తిడి వల్ల అల్జైమర్స్ డిసీజ్ తీవ్రం కావడం చాలా వేగంగా జరుగుతుంది. అంటే ఒత్తిడి లేనివారిలో అల్జైమర్స్ డిసీజ్ కాస్త ఆలస్యమైతే... ఒత్తిడి వల్ల అది రావాల్సిన సమయం కంటే ముందుగా వచ్చే అవకాశాలూ ఉన్నాయని గుర్తించాలి.



పైగా ఒత్తిడి పెరుగుతున్న కొద్దీ అది తీవ్రమయ్యే వేగం కూడా పెరుగుతుందని గ్రహించాలి

9. వేగంగా వయసు పైబడటం: ఒత్తిడి వల్ల త్వరగా వృద్ధులైపోయే మరో దుష్పరిణామం కనబడుతోంది. తల్లుల, పిల్లల డీఎన్ఏలను పరిశీలిస్తూ జరిగిన ఒక అధ్యయనంలో ఈ ఫలితాలు స్పష్టమయ్యాయి. ఒత్తిడికి గురైనవారు, తమ తల్లులతో పోలిస్తే వేగంగా వృద్ధాప్య దశకు సమీపించినట్లు, వారిలో వృద్ధాప్యలక్షణాలు చాలా త్వరగా కనిపించినట్లుగా అధ్యయన ఫలితాలు చెబుతున్నాయి. అంటే.. ఒకరు ఆ వయసుకు కనబరచాల్సిన లక్షణాలను 9 నుంచి 17 ఏళ్ల ముందుగానే కనబరుస్తున్నట్లు ఆ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి

10.చాలాముందుగా మరణించడం(ప్రీమెచ్యూర్ డెత్) :

ఒకరి ఆరోగ్య పరిస్థితిని బట్టి వారిలో మరణం ఎప్పుడు సంభవించవచ్చో కొంతమేరకు అంచనా వేయడం మామూలే. అయితే కొందరిలో మరణించాల్సిన వయసు కంటే ముందే మరణించడం జరుగుతుంది. అప్పుడు చాలా త్వరగా పోయారంటూ బాధపడటం మామూలే. ఒత్తిడితో ఇలాంటి మృతులు సంభవించడాన్ని అధ్యయనవేత్తలు చాలా దృష్టాంతాలలో పరిశీలించారు. తీవ్రమైన దీర్ఘకాలిక ఒత్తిడికి లోనయ్యేవారిలో మరణం చాలా ముందుగా వస్తుందని వారు హెచ్చరిస్తున్నారు.

అధిగమించడం మేలు.. అది చేయాల్సిందిలా..

మానసిక ఒత్తిడి వల్ల కలిగే శారీరకంగానూ సమస్యలు ఎదురవుతాయని గుర్తించినప్పుడు చేయాల్సిందల్లా దాన్ని అధిగమించడం, నియంత్రించడం. దీనివల్ల చాలా ప్రయోజనాలు కలుగుతాయని తేలింది కూడా. ఉదాహరణకు మొదటిసారి గుండెపోటుకు గురైనవారు, ఒత్తిడిని సమర్థంగా నియంత్రించుకోగలిగితే 74 శాతం మందిలో రెండో స్ట్రోక్ రాకుండా నివారించుకోగలగడం సాధ్యమేనని తేలింది. పైగా ఇలా ఒత్తిడి నియంత్రణ కారణంగా వ్యాధి నిరోధకశక్తి కూడా పెరిగి అది కూడా జబ్బులను దూరం చేస్తుందని నిరూపితమైంది.

ఒత్తిడిని అధిగమించడానికి మార్గాలివి

ఈ ఒత్తిడికి కారణాన్ని గుర్తించి, దాని నుంచి దూరంగా ఉండాలి. దాంతోపాటు ఒత్తిడిని దూరం చేసుకోడానికి మరికొన్ని ప్రత్యామ్నాయ మార్గాలివి.. చాలా లోతుగా గాలి పీల్చడం వంటి బ్రీతింగ్ వ్యాయామాలు చేయడం, ఏదైనా అంశం తీవ్రంగా బాధపెడుతుండటం లేదా పదే పదే గుర్తుకొస్తూ పశ్చాత్తాపానికి గురిచేస్తుంటే మరింకేదైనా వ్యాపకంలో పడుతూ దాన్ని మరచిపోయి, ఒత్తిడి నుంచి విముక్తం కావడం. ఒత్తిడికి గురయ్యే క్షణాల్లో చిక్కుకున్నప్పుడు అది తప్పని పరిస్థితి అని, దాని కారణంగా ఒత్తిడికి గురవుతూ అంతర్మథనానికి లోనుకోవడం కంటే... అది తప్పించుకోలేని పరిస్థితి కాబట్టి, ఆ పరిస్థితుల్లో ఎవరున్నా చేయగలిగింది ఉండదని, కాబట్టి ఆ స్థితిని యథాతథంగా స్వీకరించడం మంచిదని సర్దిచెప్పుకోవడం ఊ పరిస్థితులను సానుకూల దృక్పథంతో చూడటం, సమస్యలను అధిగమించాల్సిన కోణంలో పరిశీలించడం వంటి కొన్ని మార్గాల ద్వారా ఒత్తిడిని అధిగమించవచ్చు.

శారీరక లక్షణాల ద్వారా ఒత్తిడి ఉన్నట్లు గుర్తించవచ్చు

కొన్నిసార్లు తీవ్రమైన ఒత్తిడి ఉన్నప్పటికీ మనకు అది తెలియకపోవచ్చు. కొన్ని శారీరక లక్షణాలు సైతం ఒత్తిడిని గుర్తించేలా చేస్తాయి. అవి..

1. నిద్రపట్టకపోవడం
2. ఆకలి లేకపోవడం
3. కండరాలు బిగుతుగా పట్టేయడం.
4. మాటిమాటికీ తలనొప్పి
5. జీర్ణకోశ సమస్యలు
6. దీర్ఘకాలంగా దిగులు, బాధ లాంటివి ఉండి ఎంతకూ తగ్గకపోవడం.

ఇవి కనిపిస్తున్నప్పుడు ఆ శారీరకబాధలు చిన్నవే కదా అంటూ నిర్లక్ష్యం చేయకూడదు. వీలైనంత త్వరగా డాక్టర్‌ను సంప్రదించి మానసిక ఒత్తిడి, శారీరక సమస్యలకు దారితీయకముందే జాగ్రత్తపడాలి.

వ్యాధి నిరోధక శక్తిపై ఒత్తిడి ప్రభావం

మనకు ఏదైనా గాయం అయినప్పుడు అక్కడ వాపు రావడం, ఎర్రబారడం (ఇన్‌ఫ్లమేషన్) వంటి పరిణామాలు జరుగుతాయి. ఇది బాధాకరంగానే ఉన్నా, కాస్త వ్యవధి తర్వాత ఆ ఎరుపూ, మంట, వాపు వంటివి దానంతట అదే తగ్గడం మనందరికీ తెలిసిన విషయమే. ఒత్తిడి తీవ్రంగా ఉన్నప్పుడు ఇన్‌ఫ్లమేషన్‌ను నివారించే శక్తిని మన శరీరం కోల్పోతుంది. ఈ విషయం కార్నెగీ మెలాన్ యూనివర్సిటీకి చెందిన షెల్డన్ కోహెన్ అనే అధ్యయనవేత్త ఆధ్వర్యంలో జరిగిన అధ్యయన ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ అధ్యయన ఫలితాలు నేషనల్ అకాడమీ ఆఫ్ సెన్సైస్ తాలూకు మార్గదర్శకాల్లో చోటుచేసుకున్నాయి కూడా. ఒత్తిడి అన్నది శరీరంపై ఎలా దుష్ప్రభావం చూపుతుందన్న విషయం మొదటిసారిగా స్పష్టమైన తార్కాణాలతో వెల్లడైంది. నిజానికి మనలో ఇన్‌ఫ్లమేషన్ కలిగినప్పుడు కార్టిజోల్ అనే హార్మోన్ విడుదలై, అది వ్యాధి నిరోధక అంశాలను ప్రేరేపిస్తుంది. దాంతో ఆ వ్యాధి నిరోధకతను కలిగించే అంశాలు ఇన్‌ఫ్లమేషన్‌ను నియంత్రిస్తాయి. కానీ దీర్ఘకాలపు ఒత్తిడి కారణంగా కార్టిజోల్ అన్న హార్మోన్ స్రవించినా అది సరిగా పనిచేయదు. దాంతో ఒత్తిడి కారణంగా వ్యాధి నిరోధక అంశాలు కార్టిజోల్ వల్ల సరిగా ప్రేరణ చెందవు. ఫలితంగా ఇన్‌ఫ్లమేషన్ తగ్గదు. అంతేకాదు... ఈ థియరీ మరికొన్ని దృష్టాంతాల ద్వారా కూడా వాస్తవమని తేలింది.

సాధారణంగా మనకు జలుబు చేస్తే, ఒకటి రెండు రోజుల తర్వాత దానంతట అదే తగ్గుతుంది. దీర్ఘకాలం పాటు ఒత్తిడికి గురయ్యే వారిలో జలుబు తగ్గడానికి చాలాకాలం తీసుకుంటుంది. కారణం... ఒత్తిడి ప్రభావం మన వ్యాధినిరోధక అంశాలపై ప్రతికూలంగా పడటమే. ఇలా మానసికమైన ఒత్తిడి కేవలం మానసికంగానే బాధించకుండా క్రమంగా అది శారీరక బాధలైన స్థూలకాయం, గుండెజబ్బులు, అల్జైమర్స్ వ్యాధులు, డయాబెటిస్, డిప్రెషన్, జీర్ణకోశ సమస్యలు, ఆస్తమా వంటి వాటికి దారితీస్తుందని స్పష్టంగా గుర్తించారు.

సమతుల ఆహారం తీసుకోవాలి

పీహెచ్సీ వైద్య అధికారి డాక్టర్ రాధాకిషన్

నవతెలంగాణ-తొగుట

సమతుల ఆహారం తీసుకోవాలని పీహెచ్సీ వైద్య అధికారి డాక్టర్ రాధాకిషన్ సూచించారు. ఆహారపు అలవాట్లలో వచ్చిన మార్పు కారణంగా బీపీ, షుగర్ సోకుతున్నారని తెలిపారు. ప్రతి రోజు యోగ, వాకింగ్, శారీరక శ్రమ అవసరమన్నారు. మండలంలో 22 గ్రామ పంచాయతీలు, 6 సబ్ సెంటర్లు, 11 మంది ఏఎన్ఎంలు, 32 మంది ఆశా కార్యకర్తలు, 34,500 మంది జనాభా ఉందని తెలిపారు. ఇప్పటి వరకు మండలంలో 2501 మందికి బీపీ, 840 మంది షుగర్ పేషెంట్లు ఉన్నట్లు పేర్కొన్నారు. వీరికి నాణ్యమైన మందులు ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు. ప్రయివేటు వైద్యానికి వెళ్లి డబ్బులు వృథా చేసుకోవద్దని సూచించారు. ప్రతి గ్రామంలో 30 సంవత్సరాల పైబడిన వారందరికీ బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు అవసరమైన వారిని ఏఎన్ఎంలు పీహెచ్సీకి పంపిస్తారని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పరీక్షలు చేసుకొని డెలివరీ అయినవారికి కేసీఆర్ కిట్టు అందిస్తుమన్నారు. గజ్వేల్, సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రులలో స్కానింగ్ సౌకర్యం ఉందని అన్నారు. గర్భవతులకు మెరుగైన ఆరోగ్యం కోసం పౌష్టికా హారంతో కూడిన న్యూట్రిషన్ కిట్టు అందిస్తున్నామని తెలిపారు. టీబీ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించి ఉచి తంగా మందులు అందిస్తున్నామన్నారు. వారికి ప్రతినెలా బలవర్ధకమైన ఆహారం కోసం రూ.500 అందజేస్తున్నామని తెలిపారు. టీడీహబ్ ద్వారా 54 రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు. మల్లన్నసాగర్ ముంపు గ్రామాలతో పాటు మండల వ్యాప్తంగా ఈ సంవత్సరం జనవరి 19 తేదీ నుండి రెండో విడత కంటి వెలుగు ప్రారంభమై జూన్ 8 తేదీన ముగిసిందన్నారు. ఇందుకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. కంటి వెలుగులో భాగంగా 19,089 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. 3,691 మందికి రీడింగ్ గ్లాసెస్ (కంటి అద్దాలు) అందించామన్నారు. దూరపు చూపు సమస్య గురించి 2,819 మందికి అద్దాలు ఆర్డర్ పెట్టగా 2187 మందికి అద్దాలు పంపిణీ చేశామన్నారు. మోతిబిందు 1,246 మందికి, కంటి పొరలు 883 మందికి, మెల్లకన్ను 61 మందికి ఉన్నట్లుగా గుర్తించి వారిని శస్త్ర చికిత్స ల కోసం రిఫర్ చేశామని చెప్పారు.







అవనిలో వెలసిన వైద్యుడు
సృష్టికి ప్రతిసృష్టి చేసేవాడు వైద్యుడు
స్తైతస్కోప్ కంకణాభరణం
మందులతో వ్యాధుల మీద చేయును
సమరం
తన చూపులతో మాయం చేయును
రోగం
తన స్పర్శతో రోగులకు పోయును
ప్రాణం
అన్ని వేళలా అందించును వైద్యం
అన్ని వర్గాలకు సమాన వైద్యం
నిద్రాహారాలు లేని జీవితం
వ్యాధుల మీద అలుపెరుగని పోరాటం
తమ కుటుంబీలో గడపలేని వైనం
రోగుల సేవకే అంకితమైన జీవితం

వైద్యం అంటే ఓ వృత్తిగా కుకుండా
మనుషులను బతికించే ఓ మహాశక్తిగా
ప్రజలకు సేవ చేస్తున్న వైద్యులకు హ్యాపీ
డాక్టర్స్ డే

ఇతరుల ప్రాణాలను కాపాడటానికి
ఎళ్లప్పుడు రడీగా ఉండే వారే మన
వైద్యులు. అలాంటి వైద్యులందరికీ
హృదయపూర్వక డాక్టర్స్‌డే శు
భాకాంక్షలు













పిల్లల చికిత్స కోసం అత్యాధునిక వైద్య చికిత్స

డాక్టర్ సురేష్ వాగ్దే చిల్డ్రన్స్ స్పెషలిస్ట్, కె స్మృతి



నవతెలంగాణ-నారాయణఖేడ్

నారాయణఖేడ్‌లోనిశ్రీ మైత్రి హాస్పిటల్ పక్కనమెడ్ విన్ హాస్పిటల్‌లో అత్యాధునిక పరికరాలతో చిన్నపిల్లలకు చికిత్స అందిస్తున్నామని డాక్టర్ సురేష్ వాగ్దేవి పేర్కొన్నారు. లాభార్జన కాకుండా సేవ మార్గంలో చికిత్స అందిస్తున్న మన్నారు. చిన్న పిల్లలకు వ్యాధులు రాకుండా పిల్లల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వెనుకబడిన ప్రాంతం కావడంతో నిరక్షరాస్యులు ఎక్కు వ ఉన్న ప్రాంతం, పిల్లల పట్ల అజా గ్రత్తగా ఉండడం వల్ల రోగాలు పెరిగే అవకాశం ఉందన్నారు. సీజన్ వ్యాధులు రాకుండా ఉండాలంటే తల్లిదండ్రులు ఇంటి పరిసరాలు చుట్టూ వర్షాకాలంలో నీరు నిలవకుండా ఉంచాలన్నారు. నీరు నిలిచినట్లయితే వాటి పైన దోమలు వాలి గుడ్లు పెట్టి అధికంగా అవడం వల్ల పిల్లలకు దోమలు కుట్టడం వల్ల రోగాలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ సిబ్బంది అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ ఓ విజయనిర్మల

నవతెలంగాణ నర్సాపూర్



ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైనందున ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ విజయనిర్మల అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆమె నవ తెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు. వర్షాకాలం లో చికెన్ గున్యా, మలేరియా, డెంగ్యూ వంటి అనేక వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గుంతల్లో రోడ్లలో నీళ్ల నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు. నీళ్ల నిల్వ ఉంటే నీళ్లపై దోమలు ఎక్కువై అవి ప్రజలను కుట్టినట్లయితే మలేరియా వచ్చే అవకాశం ఉందన్నారు. దోమలు, ఈగల నుండి ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తన పరిధిలో 5 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు శివంపేట్, కౌడిపల్లి, రెడ్డిపల్లి, కొల్చారం, రంగంపేట వస్తాయన్నారు వాటి పరిధిలో 41 సబ్ సెంటర్లు ఉన్నాయన్నారు. అందులో 85 మంది ఏఎన్ఎంలు, 150 మంది ఆశ వర్కర్లు పని చేస్తున్నారన్నారు. ప్రతి శుక్రవారం ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు ప్రతి ఇంటికి వెళ్లి జ్వరం వచ్చిన రోగులను గుర్తించి పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. ఎవరికైనా జ్వరం వచ్చినట్లయితే ప్రభుత్వ ఆసుపత్రిలకు వచ్చి టెస్టు చేసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా ఆహార పదార్థాలను నిల్వ ఉంచుకోకూడదని ఆమె సూచించారు.







వైద్యులు ప్రాణదాతలు

- వైద్యుల సేవలు మరువలేనివి
- నేడు జాతీయ వైద్యుల దినోత్సవం

నవతెలంగాణ- కొల్చారం

రోగుల ప్రాణాలను కాపాడటంలో వైద్యుల కృషి మరువలేనివి. అనుక్షణం ఆరోగ్యాన్ని, శారీ రక, మానసిక స్థైర్యాన్ని అందించే మానవరూ పంలోని దేవుళ్ల వైద్యులు. ఊపిరిపోసిన ప్రాణ దాతలు ప్రాణం ఉన్నంత వరకు ప్రజల గుండెల్లో గుర్తుండిపోతారు. దేవుడితో సమానమైన వైద్యుడికి కృతజ్ఞతలు తెలియజేసేందుకు ఓ రోజుంది. అదే డాక్టర్స్‌డే... మృత్యువు చివరి అం చులదాకా వెళ్లినప్పటికీ నిరంతరం వారికి ప్రాణం పోసే శక్తి ఈ వృత్తికి ఉంటుంది. అందుకే వైద్యవృత్తి పవిత్రమైం దంటారు. అందుకోసం తమ వ్యక్తిగత జీవి తాన్ని పక్కనపెట్టి తెల్లకోటుకే ప్రాధాన్యమిస్తారు. ఎదుటి వ్యక్తి ప్రాణాలు కాపాడేందుకు తపన పడేవాడే నిజమైన వైద్యుడు. మానవసేవే, మాధవసేవ అన్నట్లు సాగే వైద్యవృత్తిలో ఎంతగా సేవ కలిగి ఉంటే అంతటి గొప్పవ్యక్తిగా డాక్టర్లకు గుర్తింపు వస్తుంది. ఏ అత్యవసర పరిస్థితి లోనైనా తనకు వైద్యం చేసే డాక్టర్ అందుబాటులో ఉంటాడన్న నమ్మకం రోగికి కలిగేటట్లు వైద్యులుగా మెలగా లి. వృత్తిమీద వైద్యులకు అభిరుచి, నమ్మకం ఉండాలి. ఏదో జీవనోపా ధికోసం పనిచే యకుండా తాను చేస్తున్న పని ఒక క్రమబ ద్ధతగా ఉండాల్సిన అవసరం ఉంది. నిర్దిష్ట మైన టైంటేబుల్ తోపాటు ప్రతి డాక్టరు ఎల్లప్పుడూ రోగికి మంచి చేయాలనే ఆలోచిస్తారు. ఫీజు తీసుకు న్నా, తీసుకోక పోయినా తను చేసేసేవ ఒకేలా ఉంటుం ది. రోగికి వైద్యుడికి మధ్య నమ్మకం అనేబంధం కలిగి ఉండాలి. అనుక్షణం ఆరోగ్యాన్ని శారీరక, మానసిక స్థైర్యాన్ని అందించే ఈ వైద్య నారాయణులకు అందరూ రుణపడి ఉంటారు. డాక్టర్స్ అంటే చికిత్స చేసేవాడని రోగి ఫీజు చెల్లించాడనుకుంటే ఆ ప్రాణదాత రుణం తీరిపోదు. అందుకే ఈ వైద్యుల కోసం ప్రపంచమంతా ఒక్కరోజు కేటాయించింది. అదే ప్రపంచ డాక్టర్స్‌డే, వాళ్లను గుర్తుపెట్టుకుని ఈ రోజున డాక్టర్లందరికీ శు భాకాంక్షలు తెలియజేస్తారు. 1993 మార్చి 30న జార్జియాలోని విండార్‌లో తొలిసారిగా డాక్టర్స్‌డే పాటించారు. చార్లెస్‌బీఅల్మండ్ భార్య బ్రౌన్ అల్మండ్ వైద్యుల గౌరవార్థం ఒక్కచోట ఒక్కరోజు కేటాయించాలని నిర్ణయించారు. గ్రీటింగ్ కార్డులను పంపడం, అసువులు బాసిన వైద్యులకు పూలతో నివాళుర్పించడం ద్వారా తొలి డాక్టర్స్‌డే ఉత్సవం జరిపారు. జాతీయ డాక్టర్స్‌డే రోజున ఎర్రని కార్నేషన్ పువ్వులను సాధారణంగా వాడేవారు. యునైటెడ్ స్టేట్స్‌లో ప్రతినిధుల సభలో డాక్టర్స్‌డే పాటించాల్సిందిగా ప్రవేశపె ట్టారు. 1990అక్టోబర్ 30న అధ్యక్షుడు జార్జిలుఫ్ మార్చి 30న నేషనల్ డాక్టర్స్‌డేగా పేర్కొంటూ చట్టంపై సంతకం చేశారు. మనదేశంలో ప్రతి యేటా జూలై 1న డాక్టర్స్‌డేగా జరు పుకొంటున్నాం. ప్రముఖ వైద్యుడు బీసీరాయ్‌కు గౌరవార్థంగా ఈ రోజును నిర్ణయించారు. ఈయన 1882 జూలై 1న జన్మించారు. మన దేశంలో వైద్యా రంగానికి ఎనలేని సేవలందించిన బీసీరాయ్ గౌరవార్థం ఆయన జయం తిని డాక్టర్స్‌డే గా పాటిస్తున్నారు. డాక్టర్ బీసీరాయ్ పుట్టినరోజు, మరణించిన రోజు జూలై ఒకటోతేదీ కావటం విశేషం. ఆయన 1962 జూలై 1వ తేదీన మరణించారు. ఆయన వర్ధంతి, జయంతిల సందర్భంగా ప్రతియేటా డాక్టర్స్‌డేను ఘనంగా నిర్వహిస్తున్నారు.



నమ్మకమైన సేవలు అందించాలి

దేశంలో ఎంతో మహోన్నతమైన డాక్టర్ బీసీరాయ్ జయంతిని పురస్కరించుకుని డాక్టర్స్‌డే నిర్వహిం చుకుంటాం. వైద్యుడు ప్రజలకు నమ్మకంతో వైద్యం అందించాలి. వైద్యోనారాయణోహరి అనే నాదుడిని నేడు కార్పొరేట్ దవాఖానలు పూర్తిగా డబ్బులకు ఆశపడి మరిచిపోతున్నాయి. వైద్యుడు డబ్బులను చూడకుండా ప్రజలకు న్యాయం చేయాలి. నేటి వైద్యరం గంలో రావాలనుకునే యువత ముందుగా ఎథికల్ ప్రాక్టీస్ చేయాలి. ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. అభివృద్ధి చెందుతున్న దేశాలతో పోల్చుకుంటే మన దేశంలో మాతా శిశు మరణాలు ఎక్కువగా ఉన్నాయి. వైద్యులు మాతాశిశు మరణాలు జరగకుండా ఆపగలిగితే మన దేశం మరింత అభివృద్ధిలో ముందుంటుంది.



డాక్టర్ రమేష్,
మెడికల్ ఆఫీసర్, కొల్చారం

ప్రిస్క్రిప్షన్ ఉంటేనే మందులు ఇవ్వాలి



నవ తెలంగాణ - సిద్దిపేట

జిల్లాలో ఏ మెడికల్ షాపు వారైనా ప్రజలకు డాక్టర్ రాసిన ప్రిస్క్రిప్షన్ ఉంటేనే మందులు ఇవ్వాలని జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ వినయ్ సుష్మి తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా నవ తెలంగాణతో ఆమె మాట్లాడుతూ ప్రతి మెడికల్ షాప్ తప్పనిసరిగా అనుమతులు ఉంటేనే నడపాలన్నారు. ఫార్మసిస్టు ఉండాలన్నారు. స్కూల్ ల వద్ద ఉండే మెడికల్ షాపులు తప్పనిసరిగా సీసీ కెమెరాలు పెట్టాలన్నారు. హ్యాబిట్ ఫామింగ్ డ్రగ్స్ అమ్మకూడదని, హెచ్ వన్ రిజిస్టర్, సేల్స్ రిజిస్టర్ , పర్చేస్ రిజిస్టర్ తప్పనిసరిగా ఉండాలన్నారు. రిఫ్రిజిరేటర్స్ ఉండాలన్నారు. అందులో ఉంచాల్సిన మందులను ఫ్రిడ్జ్ లోనే నిల్వ చేయాలన్నారు. మెడికల్ రిప్రజెంటేటివ్స్ ఇచ్చే శాంపిల్స్, ప్రభుత్వ శాంపిల్స్ ఎట్టి పరిస్థితుల్లో మెడికల్ షాపులలో అమ్మరాదన్నారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

నడక ఆరోగ్యానికి మంచిది.. పరిశుభ్రత అందరికీ మంచిది



నవతెలంగాణ-సిద్దిపేట

నడక ఆరోగ్యానికి మంచిది.. పట్టణ పరిశుభ్రత మనందరికీ మంచిదని.. ప్రతీరోజు వార్డులో నడుస్తూ చెత్త వేరటం వలన పట్టణం పరిశుభ్రంగా ఉంటుందని.. మంత్రి హరీశ్‌రావు ఆదేశాలమేరకు ప్లాస్టిక్ చెత్తను ఏరేవేస్తున్నట్టు మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, కౌన్సిలర్లు గ్యాదరి రవీందర్, రియాజ్‌లు తెలిపారు. 19, 20వ వార్డులో శుక్రవారం చెత్తను ఏరివేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ జంగిటి కనకరాజు, కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాండురంగ ఆశ్రమంలో కేంద్రమంత్రి ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని భావానందపురంలో గల పాండురంగ ఆశ్రమంలో కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రుక్మిణి పాండురంగ స్వామి అనుగ్రహంతో ప్రజలందరూ బాగుండాలని కోరుకున్నట్టు తెలిపారు. ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం ఆశ్రమంలో కాసేపు హరే రామనామ జపం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కప్పెర ప్రసాద్ రావు, ధరం గురువా రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్, ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గార్నేపల్లి కృష్ణమూర్తి, బీజేపీ మండలాధ్యక్షుడు రమేష్ గుప్త, నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.



బాధిత కుటుంబానికి ఎమ్మెల్సీ పరామర్శ

నవతెలంగాణ-దుబ్బాకరూరల్

మండల పరిధిలోని పోతారం గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన చాకలి పర్షయ్య కుటుంబాన్ని శుక్రవారం ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలకిషన్, బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల దేవేందర్ ,సీనియర్ నాయకులు ఆశయ్య తదితరులున్నారు



మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నర్సాపూర్

మండల పరిధిలోని తుల్జారంపేట్ తాండాకు చెందిన జెడ్పీటీసీ బబ్యా నాయక్ సోదరుడి కొడుకు దినేష్ రెండు రోజుల క్రితం గుండె పోటుతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి శుక్రవారం తుల్జారంపేటతాండాకు వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అన్ని విధాలుగా ఆదుకుంటానని బాధితులకు భరోసా ఇచ్చారు.ఆయన వెంట సర్పంచులు సౌమ్యనాయక్, ఉమ్లా నాయక్ తదితరులున్నారు.



ఖాతాదారులకు మరింత చేరువగా విస్తృత సేవలు

నవతెలంగాణ-పటాన్‌చెరు

కమర్షియల్ బ్యాంకులతో సమానంగా ఖాతాదారులకు అన్ని రకాల సేవలు విస్తృతంగా అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్టు ఏపీజీవీబీ బ్యాంకు చైర్మెన్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలో ఏపీజీవీబీ బ్యాంకు ఆధునీకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. గతంలో రైతులకు డ్వాక్రా మహిళలకు సేవలు అందించేవారమని ప్రస్తుతం గృహ రుణాలు నుంచి కమర్షియల్ బ్యాంకు నిర్వహించే అన్ని రకాల సేవలు అందిస్తున్నామన్నారు. ఖాతాదారులకు మరింత చేరువయ్యే విధంగా బ్రాంచ్ ను ఆధునికరించడంతోపాటు డిజిటల్ సేవలు కూడా అందుబాటులోకి తెచ్చినట్లు ఆయన తెలిపారు. ఖాతాదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్, సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

గురుకులంలో యాసిడ్ తాగిన విద్యార్థిని..

ఇంటికి దగ్గరిలోనే చదువుకుంటానని చెప్పినా.. తల్లితండ్రులు వినడం లేదని, మనస్తాపానికి గురై ఘాతుకం

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

తల్లిదండ్రులకు దగ్గరగా ఉంటూ చదువుకుంటానని.. ఇక్కడి నుంచి తనను తీసుకెళ్లాలని చెబుతున్నా తల్లిదం డ్రులు పట్టించుకోవట్లేదని మనస్తాపంతో గురుకుల విద్యార్థి ణి బాత్రూంలో ఉండే యాసిడ్ తాగింది. ఈ ఘటన సిద్దిపే ట అర్బన్ మండలం ఏన్సాన్పల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో శుక్రవారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. నారాయణఖేడ్ ప్రాంతా నికి చెందిన ఓ విద్యార్థిని ఎన్సాన్‌ప ల్లిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతోంది. అయితే ఇంత దూరంలో కాకుండా..నారాయణఖేడ్ ప్రాంత ంలోనే చదువుకుంటానని, తల్లిదండ్రులకు దగ్గరగా ఉంటానని తల్లిదండ్రులతో వాదిస్తూ వస్తోంది. వాళ్లు వినకు ండా ఇక్కడే ఉంచడంతో మనస్థాపా నికి గురై.. శుక్రవారం ఉదయం యాసిడ్ సేవించింది. గమనించిన సహచర విద్యార్థులు ప్రిన్సిపల్ కు సమాచారం ఇవ్వడంతో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్కడ చికిత్స నిర్వహించి.. స్కానింగ్‌ల కోసం గాంధీ ఆసుపత్రికి పంపించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ తెలిపారు. ప్రస్తుతం విద్యార్థిని ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్లు చెప్పారు.



విద్యార్థులకు దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-దుబ్బాకరూరల్

అక్బర్‌పేట మండల పరిధిలోని బొప్పాపూర్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం సర్పంచ్ బండమీది బాలమణి విద్యార్థులకు దుస్తుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్య రంగానికి పెద్ద పీట వేస్తూ.. ప్రతి పాఠశాలలో మౌలిక వసతులను కల్పిస్తోందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంజయ్య ఉపాధ్యాయ బృందం ,పంచాయతీ కార్యదర్శి ,విద్యా కమిటీ చైర్మన్, వార్డు మెంబర్ రాగుల వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి రోడ్డు వేయడం పట్ల ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు..

బొప్పాపూర్ గ్రామం నుంచి ఆకారం వరకు సొంత ఖర్చులతో ఎమ్మెల్యే రఘునందన్ రావు మట్టి రోడ్డు నిర్మాణ పనులు చేసిన సందర్భంగా వారికి శుక్రవారం సర్పంచ్ బండమీది బాలామణి కృతజ్ఞతలు తెలిపారు. ఈ దారి ప్రయాణించే వాహనదారులకు మూడు కిలోమీటర్ల మేర సమయం ఆదా అవుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, బీజేపీ నాయకులు ఉన్నారు.

గ్రూప్-4 పరీక్షకు పగడ్బందీ ఏర్పాట్లు



నవతెలంగాణ-కొండపాక

గ్రూప్ 4 పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో గ్రూప్-4 పరీక్ష నిర్వహణ గుర్చి పరీక్ష సెంటర్ల లైజన్ ఆఫీసర్స్, రూట్ ఆఫీసర్స్, ప్లైయుంగ్ స్క్వాడ్ అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి కలెక్టర్ శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్ మాట్లాడుతూ.. నేటి(శనివారం) ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు పేపర్-1, మధ్యాహ్నం 2:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు పేపర్-2 నిర్వహించనున్న గ్రూప్-4 పరీక్షకు జిల్లాలో 80సెంటర్లలో 25980 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారన్నారు. టీఎస్‌పీఎస్సీ బోర్డు వెలువరించిన మార్గదర్శకాలను ప్రతీ ఒక్కటి చదువుతు అధికారులకు వివరించారు. ప్రతి అధికారి పరీక్ష నిర్వహణ రోజు, ముందురోజు ఏం చేయాలి? ఏలా నిర్వహించాలి? అనేక విషయాల గుర్చి దిశానిర్దేశం చేశారు. గ్రూప్-4 పరీక్షకు సంబంధించి రెండు పేపర్ వారీగా ఉదయం, మధ్యాహ్నం అవకతవకలు జరగకుండా వేరే వేరె కలర్లలో టీఎస్‌పీఎస్సీ పేపర్ డిజైన్ చేసిందన్నారు. పరీక్ష సెంటర్లలో ప్రతీ గదిని చెక్ చేయాలని.. గదుల్లో బల్లలు, లైట్లు, ఫ్యాన్లు అన్ని ఉండేలా చూడాలన్నారు. అభ్యర్థుల సిట్టింగ్ అరెంజ్‌మెంట్ జాగ్రత్తగా చేయాలన్నారు. సీసీ కెమెరాలు సెంటర్ మొత్తం లేదా కనీసం చీఫ్ సూపరింటెంట్ రూంలో అయినా తప్పనిసరిగా ఉండాలని సూచించారు. సెంటర్లలో ఏ ఒక్క సిబ్బంది దగ్గర మొబైల్ ఫోన్, ఎలక్ట్రానిక్ గడియారానికి సంబంధించినవి ఏవీ ఉండకుండా చూసుకోవాలన్నారు. అభ్యర్థులు ఉదయం 8 గంటల నుంచి బయట చెకింగ్, బయోమెట్రిక్ అయిన తర్వాతనే లోనికి పంపాలని.. ఎట్టి పరిస్థితుల్లో ఉదయం 9:45కి గేట్ మూసి వేయాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి వచ్చిన చెక్ చెసి మొబైల్ పోన్ తీసుకుని లోపలికి పంపాలన్నారు. వికలాంగుల కోసం స్క్రైబ్‌లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. సెంటర్లలో చీఫ్ సూపరింటెంట్‌లదే పూర్తి బాధ్యత అన్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా పరీక్షను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సరిపడినన్ని వాహనాలను అందుబాటులో ఉంచాలని జిల్లా రవాణా శాఖ అధికారికి తెలిపారు. సమస్యాత్మక సెంటర్‌లలో పరీక్ష నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలిస్ అధికారులకు ఫోన్ ద్వారా తెలిపారు. అనంతరం జిల్లా ముఖ్య ప్రణాళిక శాఖ వారు జారీ చేసిన హండ్ బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్- సిద్దిపేట జిల్లా, 2021-22 బుక్‌ను అందరు అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ లక్ష్మి కిరణ్, జిల్లా రవాణా శాఖ అధికారి దుర్గాప్రసాద్, కలెక్టరేట్ ఎఓ అబ్దుల్ రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

వడ్డెరల సంక్షేమానికి పెద్దపీట



నవతెలంగాణ-అమీన్‌పూర్

సీఎం కేసీఆర్ కృషితోనే వెనకబడిన వర్గాలకు ఆత్మ గౌరవ భవనాలు సాధ్యం కావడంతో పాటు, కనుమరుగవుతున్న కులాలకు జీవం కల్పించారని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. నియోజక వర్గంలో వడ్డెర కులస్తుల సంక్షేమానికి కృషి చేస్తున్నామని తెలిపారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ మంజీర నగర్‌లో ఏర్పాటు చేసిన వడ్డెర యూత్ అసోసియేషన్ నూతన కార్యాలయం భవనాన్ని స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలోనే మొట్టమొదటిసారిగా రాష్ట్ర రాజధానిలో అన్ని కులాలకు కోట్ల రూపాయల వ్యయంతో ఆత్మ గౌరవ భవనాలను నిర్మిస్తున్నారని తెలిపారు. హైదరాబాద్ ఉప్పల్ భగాయత్‌లో కోట్ల విలువ చేసే ఎకరం స్థలంలో వడ్డెర ఆత్మ గౌరవ భవనాన్ని నిర్మించబోతున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో వడ్డెరలకు తగు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. సీఎం కేసీఆర్ గారు ఇటీవల ప్రకటించిన పాలిటెక్నిక్ కళాశాలను అమీన్పూర్‌లోనే ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వడ్డెర కులస్తుల విజ్ఞప్తి మేరకు త్వరలోనే మినీ ఫంక్షన్‌హల్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో నిండు మనస్సుతో ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మెన్ నరసింహ గౌడ్, కౌన్సిలర్లు మల్లేష్, సీనియర్ నాయకులు ప్రమోద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, యునుస్, చంద్ర శేకర్, దాసు, రాములు, జగదీష్, కాలప్ప, వడ్డెర సంఘం ప్రతినిధులు, యువకులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం కూలిపోవడం ఖాయం



నవతెలంగాణ-సదాశివపేట

రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కూలిపోవడం ఖాయమని ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. మహాజన సంపర్క్ అభియాన్‌లో భాగంగా బీజేపీ నేత శివరాజ్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం సదాశివపేటలోని బసవ సేవా సదన్‌లో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ హాజరై మాట్లాడారు. సీఎం కేసీఆర్ రైతులను, ప్రజలను మోసం చేస్తున్నారని.. కేసీఆర్‌కు కాంగ్రెస్ పార్టీలో కోవర్టులు ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలను బీఆర్ఎస్ నాయకులు నిరంతరం మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మాజీ మంత్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంత్ రెడ్డి, మహేందర్ అసెంబ్లీ ఇంచార్జి రాజేశ్వర్ రావు దేశ్ పాండే, నాయకులు కోవురి సంగమేశ్వర్, జగన్, చంద్ర శేఖర్, సత్యనారాయణ, సార కృష్ణ, రవి శంకర్, ఆకుల సాయికుమార్, రవీందర్ రెడ్డి, నర్సారెడ్డి, మాణిక్ రావు తదితరులు పాల్గొన్నారు.

అనుమతుల్లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేటలో అనుమతులు లేకుండా నడుస్తున్న కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌ను వెంటనే రద్దు చేయాలని, సదరు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) ఆందోల్ మండల కన్వీనర్ విద్యాసాగర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్ర వారం జోగిపేట ఎంఈఓ ఆఫీస్‌లో వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం విద్యాసాగర్ మాట్లాడుతూ.. పాఠశాలలో బట్టలు, పుస్తకాల పేరుతో వ్యాపారం చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులపై భారాలు మోపుతున్నారని.. దీన్ని ప్రశ్నించిన ఎస్ఎఫ్ఐ నాయకులు పై ఆక్స్‌ఫర్డ్ స్కూల్ యాజమాన్యం దురుసుగా ప్రవర్తించింద న్నారు. ఈ స్కూల్ పర్మిషన్ వెంటనే రద్దు చేయాలని, అనుమతి లేకుండా కొనసాగుతున్న కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌ను వెంటనే రద్దు చేయాలన్నారు. పాఠశాలలో అధిక ఫీజులను అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వసంత్, అశోక్ పాల్గొన్నారు.

రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలి



నవతెలంగాణ-కొండపాక

ఎన్నికల సమయంలో రైతులకిచ్చిన హామీ ప్రకారం రుణమాఫీని వెంటనే చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారికి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం నాగరాజ్ యాదవ్ మాట్లాడుతూ.. రైతులకు ఇచ్చిన ఋణ మాఫీనీ వెంటనే అమలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. మొన్నటిదాక అకాల వర్షలతో పంట పూర్తిగా రాలిపోతే.. తూతూ మంత్రాంగ అధికారులతో సర్వే చేయించారు తప్పా.. ఇప్పటికి ఏ ఒక్కా రైతును కూడా ఆదుకోలేదన్నారు. అంతే కాకుండా సకాలంలో వర్షాలు పడక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే రైతులకు రుణమాఫీ చేసి ఆదుకోవాలన్నారు. నాడు ప్రతీ రైతుకు రుణ మాఫీ చేసి ఆదుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. అంతే కాకుండా అతి వృష్టి, అనావృష్టితో రైతులు ఇబ్బంది పడకుండా ఇన్‌ఫుట్ సబ్సిడీ ఇచ్చి అదుకుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉడుత జయంత్, నాయకులు మీసం రాజు, నూనె రాజు, రాజు, నాగరాజు, వేణు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

హుస్నాబాద్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీపీ లకావత్ మానస సుభాష్ శుక్రవారం గర్భిణీ స్త్రీలకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. 27 వారాల పైబడిన 34 వారాల లోపు గల గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్స్ అందజేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రమేష్ రెడ్డి, గైనకాలజిస్ట్ డాక్టర్ బి.శ్రుతి సిబ్బంది పాల్గొన్నారు.



పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మొక్కలు నాటాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో విరివిగా మొక్కలు నాటి హరితహారం లక్ష్యాన్ని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు. శుక్రవారం మినీ మీటింగ్ హాల్‌లో జిల్లా స్థాయి, మండల పరిషత్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వర్షాలు పడ్డ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో, ప్రభుత్వ భూముల్లో, స్కూల్స్, కళాశాలల్లో విరివిగా మొక్కలు నాటాలని అన్నారు. యూకలిప్టస్, గానుగ మొక్కల వంటి వాటికీ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కొత్త ప్రాంతాలను గుర్తించి హరితహారం టార్గెట్ పూర్తి చేయాల న్నారు. జిల్లాలో సొంత గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాలు లేని గ్రామాల వివరాలు అందజేయాలన్నారు. గొర్రెల పంపిణీ పథకంలో భాగంగా ఆరోగ్యకరమైన గొర్రెలను లబ్దిదారులకు అందజేయాలని, వాల్యుయేషన్, ఫిట్నెస్ సర్టిఫికేట్ డిపార్ట్మెంట్ సరి చూసి లబ్దిదారులకు జారీ చేయాలన్నారు. జిల్లాలో వెనుకబడిన వర్గాల్లో కులవృత్తులకు, చేతి వృత్తి దారులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయానికి వచ్చిన దరఖా స్తుల్లో పారదర్శకత పాటించి, ఎంపిక చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, డీఆర్ఓ నగేష్, డీపీఓ సురేష్ మోహన్, పీడీ డీఆర్డిఏ శ్రీనివాస్ రెడ్డి, పశుసంవర్ధక శాఖ అధికారిని వసంతకుమారి, సివిల్ సప్లై అధికారిని వనజ, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ మండల ఎంపీడీఓ లు ,తదితరులు పాల్గొన్నారు.

తోర్నాల వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

మండల పరిధిలోని తోర్నాల గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ పాటిల్ శుక్రవారం పరిశీలించారు. ముందుగా అగ్రికల్చరల్ విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం సిద్దిపేట రీజనల్ రింగ్ రోడ్డు విశ్వ విద్యాలయానికి కేటాయించిన భూమి పరిధిలో నుండి వెళ్తుందని.. దాంతో కళాశాలకు చాలా విభాగాల్లో నష్టం చేకూరుతుందని ఇదివరకే కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చామని కళాశాల ప్రధాన శాస్త్రవేత్త అధిపతి శ్రీదేవి అన్నారు. జిల్లా సర్వేలాండ్ ఎడి వినయ్ కుమార్, ఆర్అండ్‌బి ఇంజనీరింగ్ అధికారులు ఎస్ఆర్ఆర్ వెళ్తున్న క్రమాన్ని మ్యాప్ ద్వారా కలెక్టర్‌కు చూపించారు. అనంతరం ఎస్ఆర్ఆర్ మార్గాన్ని విశ్వ విద్యాలయం మధ్యలో ఉండడం వల్ల ఇబ్బంది ఉంటుందని.. కాబట్టి చివరి నుంచి వెళ్లేలా క్షేత్ర స్థాయిలో పరిశీలించి ప్రణాళికలు రూపొందించాలని ఆర్అండ్‌బి ఇంజనీర్ అధికారులు, రూరల్ తహసీల్దార్ శ్రీనివాసరావు, సర్వేయర్, ప్రిన్సిపల్, గ్రామ ప్రజాప్రతినిధులకు సూచించారు. ఇలా చేయడం వల్ల ఎవ్వరికీ నష్టం ఉండదన్నారు.ఈ విషయాన్ని మంత్రి హరీశ్ రావు దృష్టికి తీసుకెళ్లి నష్టం జరగకుండా నిర్ణయం తీసుకుం టామన్నారు. అదేవిధంగా మెదక్ సిద్దిపేట నేషనల్ హైవే పనులు ముమ్మరంగా సాగుతున్నందున నేషనల్ హైవే, ఎస్ ఆర్ఆర్ కలిసే ప్రాంతంలో పెద్ద రింగ్ మాదిరి రోడ్డు నిర్మాణం వల్ల అందరికీ సౌకర్యవంతంగా ఉంటుందని సూచించారు.

బస్టాండ్ పనులు శరవేగంగా పూర్తి చేయాలి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో నిర్మిస్తున్న బస్టాండ్ పనులను శరవేగంగా పూర్తి చేయాలని తెలంగాణ ఫారెస్ట్ చైర్మెన్ వంటేరు ప్రతాపరెడ్డి, మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి అన్నా రు. సంబంధిత శాఖ అధికారులు, కాంట్రాక్టర్‌తో కలిసి బస్టాండ్ పనులను శుక్రవారం వారు ప్రశ్నించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజ్ఞాపూర్‌లో మోడల్ బస్టాండ్‌గా నిర్మిస్తున్నామని.. పనుల్లో నాణ్యత ఉండాలని సూచించా రు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక దృష్టి తో గజ్వేల్ పట్టణంతోపాటు ప్రజ్ఞాపూర్‌లో బస్టాండ్ నిర్మాణ ం జరుగుతుందన్నారు. సంక్షేమం, అభివృద్ధి తెలంగాణ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆ ర్ఎస్‌కు మరో సారి అధికారం ఇవ్వాలని ప్రజలను కోరా రు. గజ్వేల్ పట్టణంలో సైతం త్వరలోనే పనులు ప్రారంభిం చాల ని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న దన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ జాకీర్, కౌన్సిల్ సభ్యులు మరికంటి వరలక్ష్మి కనక య్య అర్చన శివ కుమార్, మున్సిపల్ కమిషనర్ విద్యాదర్ పాల్గొన్నారు.

'గృహలక్ష్మి' కింద గజ్వేల్‌కు పదివేల ఇండ్ల ప్రతిపాదన



నవతెలంగాణ-గజ్వేల్

గృహలక్ష్మి పథకం కింద గజ్వేల్ నియోజకవర్గానికి పదివేల ఇండ్ల ప్రతిపాదన పంపినట్టు నియోజకవర్గ నాయకులు అన్నారు. గజ్వేల్‌లోని సీఎం మినీ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైతుబంధు సమితి రాష్ట్ర సభ్యులు దేవి రవీందర్, గజ్వేల్ టౌన్ ప్రెసిడెంట్ నవాజ్ కొండపాక, గజ్వేల్, మర్కుక్ మండలాధ్యక్షులు బెండ మధు, కర్ణాకర్ రెడ్డి, నూనె కుమార్, కొండపాక రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ దుర్గయ్య, మర్కుక్ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కృష్ణ యాదవ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కళ్యాణాకర్ నర్సింగం రావు, గుంటుక రాజులు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో గృహలక్ష్మి పథకం కింద పేదలకు ఇండ్లను మంజూరు చేయడానికి గతంలోనే మంత్రి హరీశ్‌రావు.. గజ్వేల్ స్పెషల్ ఆఫీసర్ ముత్యం రెడ్డికి ఆదేశాలు ఇచ్చారన్నారు. మంత్రి ఆదేశాల అనుసారం గజ్వేల్ నియోజకవర్గంలో పదివేల ఇళ్ల కోసం గతంలోనే ప్రతిపాదనలు సిద్ధం చేసి గడ స్పెషల్ ఆఫీసర్ ప్రతిపాదనలు పంపించారన్నారు. నియోజకవర్గంలో పదివేల ఇల్లు మంజూరు కాగా ఆ ఇళ్ల నిర్మాణం కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అలాగే బీసీబంధు కింద ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకున్న ప్రతీ ఒక్కరికి లక్ష రూపాయలు అందించేలా.. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావులు చేస్తున్న కృషి మరువలేమన్నారు. గృహలక్ష్మి ఇల్లు, బీసీ బంధు, దళితబంధు వంటివి నిరుపేదలకు అందజేసి నిరుపేద కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యంగా గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-కొల్చారం


గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి కె.నర్సమ్మ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంపీడీవో గణేష్‌రెడ్డికి కార్మికులతో కలిసి సమ్మె నోటీసును అందజేశారు. అనంతరం నర్సమ్మ మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, పంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని కోరారు. జులై నెల 6 నుండి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మెలోకి వెళ న్నట్టు ఆమె చెప్పారు. అలాగే జిల్లా వ్యాప్తంగా వేయికి పైగా పంచాయతీ కార్మికులు పని చేస్తున్నారని.. వారిలో పారిశుధ్య కార్మికులు, స్వీపర్లు, పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రీషన్లు, డ్రైవర్లు, కారోబార్లు, బిల్ కలెక్టర్లు తదితర కేటగిరీలలో విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. వారికి పని భద్రత, కనీస వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా లాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని ఆరోపించారు. అందు కోసం ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ట్రెజరీల ద్వారా వేతనాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేశం, లక్ష్మణ్, శేకర్, దానయ్య, మల్లేశం, యాదయ్య, చంద్రమ్మ, అర్జయ్య, దుర్గయ్య, నాగరాజు, రాములు తదితరులు పాల్గొన్నారు.

బడీడు పిల్లలను పనికి పంపించొద్దు



నవతెలంగాణ-సదాశివపేట

బడి ఈడు పిల్లలను పనులకు పంపించొద్దని.. వారిని తప్పకుండా పాఠశాలల్లోనే చేర్పించాలని మండల విద్యాధికారి డి.అంజయ్య అన్నారు. సదాశివపేట పట్టణంలోని సిద్దాపూర్ కాలనీకి చెందిన కంటి శ్రీనివాస్, శ్రీలత దంపతుల 13 ఏండ్ల కుమారుడు శశాంక్‌ను బడి మానేసి.. ఓ కటింగ్ షాపులో పనిలో చేరాడు. ఈ విషయం తెల్సుకున్న ఎంఈఓ శుక్రవారం పిల్లాడు చేస్తున్న పని ప్రదేశానికి వెళ్లి.. అతడి తల్లిదండ్రులకు, అతడికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ప్రభుత్వ రవీంద్ర మోడల్ పాఠశాలలో ఏడో తరగతిలో చేర్పించి పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, దుస్తులు అందించారు. ఆర్థిక ఇబ్బంది ఉంటే హాస్టల్ వసతి కూడా కల్పిస్తామని ఎంఈఓ తెలిపారు. విద్యాహక్కు చట్టం 2009, బాల కార్మికుల చట్టం 1986 ప్రకారం ఆరు నుంచి 14 ఏండ్ల బాలబాలికలందరూ కచ్చితంగా పాఠశాలల్లోనే చదువుకోవా లన్నారు. యజమానులు కానీ, తల్లిదండ్రులు కానీ బాల కార్మికులుగా మార్చి పనిచేయిస్తే రూ.50 వేల వరకు జరిమానా, 2 ఏండ్ల జైలు శిక్ష విధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింబాజీ, ఉపాధ్యాయులు సిఆర్పి రాజేశ్వర్ పాల్గొన్నారు.



అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లోకి చేరికలు..

నవతెలంగాణ-రాయికోడు



రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. గ్రామానికి చెందిన ఏసుదాసు, బత్తిని భూమయ్య, గుడ్డని ప్రవీణ్ కుమార్,కొండి నరసింహులు, అలిగే డానియల్ తదితరులు ఎమ్మెల్యే సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ అధ్యక్షతన రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో సంగమేశ్వర్ పటేల్, అబ్దుల్ రజాక్, మధుసూదన్ రావు, విక్రమ్, శేఖర్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-న్యాల్‌కల్



గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. మండలంలోని మిర్జాపూర్ (బి), గుంజేటి, రామతీర్థం, రాఘవాపూర్ గ్రామాల్లో ఎస్‌డీఎఫ్ కింద రూ.20 లక్షల నిధులతో సీసీరోడ్డు పనులను ఆయా గ్రామాల సర్పంచ్‌లతో కలిసి టెంకాయలు కొట్టి ప్రారంభించారు. అలాగే హుస్సేన్‌నగర్ గ్రామపంచాయతీలో రూ.5 లక్షల నిధులతో చర్చి కాంపౌండ్ వాల్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ అంజమ్మ, జెడ్పీటీసీ స్వప్న, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రవీందర్, సర్పంచులు, ప్రజాప్రతినిధులు సర్పంచ్ జ్ఞానేశ్వర్ పాటిల్, చెన్నమ్మ చంద్రప్ప, నిరంజన్ రెడ్డి, పీటర్, చంద్రప్ప, వినోద్, జగన్నాథ్‌రెడ్డి, ఇమ్రాన్, సుధాకర్‌రెడ్డి, గౌస్, రాములు సెట్, విష్ణువర్ధన్‌రెడ్డి , శ్రీనివాస్, బీఆర్ఎస్ యూత్ నాయకుడు ఉమేష్ పాటిల్ తదితరులున్నారు.

జిల్లాలో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

నవతెలంగాణ-సంగారెడ్డి



జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (జూలై 1వ తేది నుండి 31 వరకు) జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ యం.రమణ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహిం చొద్దని, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలా పాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించాలన్నారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండలంలోని లబ్ధిదారులకు మంజూరైన రూ.4.55 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ శుక్రవారం అందజేశారు. స్థానిక క్యాంపు కార్యాల యంలో అందోల్ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు లక్ష్మీకాంతరెడ్డి, కంసాన్పల్లి సర్పంచ్ యాధాగౌడ్‌లకు ఈ చెక్కులను అందించారు. మండలంలోని లబ్ధిదారులకు స్వయంగా వెళ్లి అందించాలని సూచించారు.

నగేష్ ముదిరాజ్ ఎన్నికకు సహకరించాలి

నవతెలంగాణ-జోగిపేట



జూలై 4న జరిగే సంగారెడ్డి జిల్లా మత్స్య సహకార సంఘం ఎన్నికల్లో జిల్లా తాత్కాలిక చైర్మెన్‌గా నగేష్ ముదిరాజ్ ఎన్నికకు మత్స్యకారులు సహకరించాలని అందోల్ నియోజక వర్గం ముదిరాజ్ మహాసభ కన్వీనర్ నాగభూషణం పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో మత్స్య సహకార సంఘం సభ్యులను శుక్రవారం నగేష్ ముదిరాజ్‌తో కలిసి.. అలాగే ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో సభ్యులు నగేష్‌ను ఎన్నుకున్నట్లయితే సభ్యులకు ఎంతో లాభం చేకూరుతుందన్నారు. ఆయన అభ్యర్థిత్వాన్ని ప్రతి ఒక్కరూ సమర్థించాలన్నారు. రూ. 10 లక్షలు మత్స్యబంధు, అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్‌లు, పెన్షన్లు, ఇతర సౌకర్యాలు కల్పిస్తామన్నారు.

స్వయం ఉపాధితో యువత ఎదగాలి



నవతెలంగాణ-జిన్నారం

యువత స్వయం ఉపాధి రంగాలను ఎంచుకుని.. ఆయా రంగాల్లో ప్రణాళికాబద్ధంగా రాణించా లని సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డిలు అన్నారు. జిన్నారం మండల పరిధిలోని ఊట్ల గ్రామానికి చెందిన మంగలి శ్రీకాంత్ హెయిర్ సెలూన్ షాపును శుక్రవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో యువత స్వయం ఉపాధి రంగం వైపు అడుగులు వేయడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆంజనేయులు, మాజీ సర్పంచులు జింకల శివరాజ్, వెంకట్రామ్‌రెడ్డి, నరేందర్, జనార్దన్, విట్టు, సురేష్, రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య పరికరాలుంటే పశువైద్యం సులభతరం

నవతెలంగాణ-గుమ్మడిదల



పశు వైద్యానికి అత్యాధునిక పరికరాలు ఉంటే వైద్యం సులభతరం అవుతుందని డాక్టర్ అరుణ అన్నారు. పచ్చి మేతలో గుర్తు తెలియని గుండ్రటి ఓ గట్టి పదార్థాన్ని ఓ గేదె తినడంతో.. గొంతులో ఇరుక్కుపోగా మండల కేంద్రంలోని పశువైద్యశాలకు తీసుకువచ్చారు. డాక్టర్ పరిశీలించి.. వైద్యం అందిస్తూ ఎంతో కష్టపడినా ఆ పదార్థం బయటికి రాలేదు. దీంతో మెరుగైన వైద్యం కోసం హైదరా బాద్లోని రాజేంద్రనగర్ యూనివర్సిటీ పశు వైద్య ఇనిస్టూట్‌కు తీసుకువెళ్లాలని పశు యజమానికి సూచించింది. ఈ వైద్యశాలలో అత్యాధునిక పరికాలు ఉంటే.. ఆ గేదెకు ఇక్కడే వైద్యం చేసేవాళ్లం అని అన్నారు. అలాగే ప్రస్తుతం పశువులకు చర్మవ్యాధులు వస్తున్నాయని.. వెంటనే తీసుకువచ్చి చికిత్సలు చేయించాలని సూచించారు. అసిస్టెంట్ వైద్యులు అలివేలు, ప్రియా, యశ్వంత్, శ్రీనివాస్ తదితర రైతులు ఉన్నారు

విద్యార్థులను రేపటి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలి



నవతెలంగాణ-పటాన్‌చెరు

విద్యార్థులను రేపటి భావి భారత పౌరులుగా ఎదిగే విధంగా యజమాన్యాలు చొరవ చూపాలని పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని సెయింట్ జోసెఫ్ (ఫాదర్) స్కూల్‌లో సిబిఎస్ఈ బోధ నను కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ప్రారంభించారు. సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇంతకు ముందు ఈ స్కూల్లో ఎల్ కేజీ నుంచి 10వ తరగతి వరకూ స్టేట్ సిలబస్ ఉండేదని.. సిబిఎస్ఈ బోధనకు అనుమతులు రావడం జరిగిందన్నారు. వారితో పాటు డివిజన్ అధ్యక్షులు అఫ్జల్, ఫాదర్ శాంతు రాజా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫాదర్ జోసెఫ్ బాబు, కోశాధికారి ఫాదర్ సెల్వం, మైకేల్, ఎస్‌విడి ఫాదర్స్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైభవంగా ఆషాఢ ఏకాదశి ద్వాదశి ఉత్సవాలు

నవతెలంగాణ-జహీరాబాద్



తొలి ఏకాదశిని పురస్కరించుకొని జహీరాబాద్ పట్టణంలోని శ్రీ రుక్మిణి పాండురంగ సహిత ఉమామహేశ్వర ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు.ఉదయం స్వామివార్లకు పల్లకి సేవ చేపట్టారు. అనంతరం మహిళా సంఘం వారితో సామూహిక విష్ణు సహస్రనామాల, భగవద్గీత శ్లోకాల పారాయణం చేశారు. మహా హారతి అనంతరం, భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సంఘం అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి బెజుగం రాజగోపాల్, నామ రవికిరణ్ కోశాధికారి అల్లాడి కృష్ణ, మహిళా సంఘం అధ్యక్షురాలు మారం వార్ కల్పన, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు కల్వ సంగమేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని కానుకుంట గ్రామానికి చెందిన తోటపల్లి లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందింది. ఆమెది నిరుపేద కుటుంబం కావడంతో.. ఈ విషయాన్ని గ్రామ బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వెంటనే స్పందించి మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ.. అంత్యక్రియల నిమిత్తం పదివేల ఆర్థిక సాయం అందజేయించారు. సాయం అందజేసినప్పుడు నక్క వెంకటేష్ గౌడ్, తుడుం కాంతారావు, బాల్ రెడ్డి, పుట్ట నాగులు, ఎర్రోల శంకర్, నక్క నరసింగ్ గౌడ్, గుండ్లగల రాజు, రాహుల మహేష్, మహమ్మద్ హర్షద్, రాజి రెడ్డి, హేమంత్‌రెడ్డి, కుమ్మరి మహేష్, చంద్రప్ప, నరసింహారెడ్డి, ప్రశాంత్ రెడ్డి, బాబు జాన్ తదితరులున్నారు.

గ్రూప్-4 పరీక్షకు ఏర్పాట్లు పూర్తి



- జిల్లా వ్యాప్తంగా 101 పరీక్షా కేంద్రాలు
- హాజరుకానున్న 33,456 మంది అభ్యర్థులు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

నవతెలంగాణ-సంగారెడ్డి

నేడు(శనివారం) నిర్వహించనున్న గ్రూప్- 4 పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్టు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 101 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, 33,456 మంది పరీక్షకు హాజరు కానున్నట్లు చెప్పారు. 24 మంది రూట్ ఆఫీసర్లు, 24 మంది అసిస్టెంట్ రూట్ ఆఫీసర్లు, 101 మంది చీఫ్ సూపరింటెండెంట్‌లు, 101 మంది లైజన్ అధికారులు, అవసరమైనంత మంది ఇన్విజిలేటర్‌లను నియమించామన్నారు. గ్రూప్ 4 పరీక్షలపై టీఎస్‌పీఎస్సీ జారీ చేసిన కీలక సూచనలను అభ్యర్థులు విధిగా పాటించాలన్నారు. పరీక్ష ప్రారంభం కావడానికి 15 నిమిషాల ముందే గేట్లు మూసిం స్తారని, (ఉదయం పరీక్షకు ఉ 9.45 గంటలకు, మధ్యాహ్నం 2.15 గంటలకు గేట్లు మూసివేస్తారు).. నిర్ణీత సమయానికి ముందే అభ్యర్థులు తమ పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పేపర్-1 (జనరల్ స్టడీస్) ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, పేపర్-2 (సెక్రటేరియల్ ఎబిలిటీస్) మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందన్నారు. పేపర్-1కు ఉదయం 8 గంటల నుంచి 9.45 గం వరకు, పేపర్-2కు మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2.15 గం. వరకు పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారని.. అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి సకాలంలో చేరుకోవాలన్నారు. పరీక్ష కేంద్రంలోకి ప్రవేశించే ముందు భద్రతా సిబ్బందికి, పరీక్ష గదిలోకి చేరుకున్నాక ఇన్విజిలేటర్‌కు ఫొటో గుర్తింపుకార్డు, హాల్ టికెట్‌ను చూయించాలని, తనిఖీ చేసిన తర్వాతే అభ్యర్థిని పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారన్నారు. అభ్యర్థి కాకుండా పరీక్షకు వేరే వ్యక్తులు హాజరైనట్టు గుర్తిస్తే పోలీసు కేసు నమోదు చేయడంతో పాటు సంబంధిత అభ్యర్థిని పరీక్షలకు అనర్హుడిగా ప్రకటిస్తారన్నారు. భారీ సంఖ్యలో అభ్యర్థులు పరీక్ష రాస్తు న్నందున ఈసారి వేలిముద్రను తప్పనిసరి చేశారని, నామినల్ రోల్‌లో సంతకం తరువాత ఎడమచేతి బొటన వేలిముద్ర కోసం ప్రత్యేక స్థలాన్ని కేటాయించారన్నారు. వేలిముద్రలను పరీక్ష అయిపోయిన తర్వాత అభ్యర్థులు నామినల్ రోల్ పైన చేయాల్సి ఉంటుందని.. వేలిముద్ర వేసిన తరువాతే అభ్యర్థులు బయటకు వెళ్లాలన్నారు. ప్రతీ సెషన్ పరీక్ష ముగిశాక ఓఎంఆర్ షీట్‌ను ఇన్విజిలేటర్‌కు అందజేసి వేలిముద్ర వేయాలన్నారు. అరగంటకోసారి అభ్యర్థులకు సమయాన్ని గుర్తుచేస్తూ బెల్ మోగిస్తారని, పరీక్ష ముగియడానికి 5 నిమిషాల ముందు బెల్ మోగిస్తారన్నారు. అభ్యర్థులు ప్రశ్నపత్రంపై సమాధానాలను మార్క్ చేయకూడదన్నారు. ఓఎంఆర్ జవాబు పత్రంలో హాల్ టికెట్ నెంబరు, ప్రశ్నాపత్రం నంబరు, పరీక్ష కేంద్రం కోడ్, అభ్యర్థి పేరుతో పాటు సంతకం చేయాలన్నారు. ఓఎంఆర్ పత్రంలో బ్లూ/బ్లాక్ పెన్‌తో పేరు, కేంద్రం కోడ్, హాల్‌టికెట్ నంబర్, ప్రశ్నపత్రం నెంబర్ రాయాలన్నారు. హాల్‌టికెట్, ప్రశ్నపత్రం నంబరు సరిగ్గా రాయకున్నా, బ్లూ/ బ్లాక్ బాల్‌పాయింట్ పెన్‌కాకుండా ఇంక్‌పెన్, జెల్‌పెన్, పెన్సిల్ ఉపయోగించినా ఓఎంఆర్ పత్రం చెల్లుబాటు కాదని తెలిపారు. అభ్యర్థి తప్పిదాల వల్ల ఓఎంఆర్ మార్చ వీలు కాదని, రాయడం మరియు బబ్లింగ్ జాగ్రత్తగా చేయాలని సూచించారు. ఎలక్ట్రానిక్ పరికరాలు, రిమోట్‌తో కూడిన కారు తాళాలు, విలువైన, నిషేధిత వస్తువులు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించరని, అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించాలని, షూ వేసుకొని రావద్దన్నారు. పరీక్ష ముగిసేంత వరకు అభ్యర్థులు పరీక్షా హాల్ లోనే ఉండాలని, ముందుగా బయటకు అనుమతి ఉండదని స్పష్టం చేసారు. పూర్తి అంధులు, రెండు చేతులులేని వారు, సెరిబ్రల్ పాల్సి 40 శాతం పైబడిన అభ్యర్థులకు స్క్రైబ్స్ ద్వారా పరీక్ష వ్రాయుటకు ముందస్తు అనుమతి అవసరమని, వారిని సదరం ధృవీకరణపత్రంపై అనుమతిస్తారన్నారు. అంధులు వారికి ప్రతి గంట కాలానికి 20 నిమిషాలు అదనపు సమయం ఇస్తారని, స్క్రైబ్‌ను పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెట్ నియమిస్తారని, స్క్రైబ్ విద్యార్హత ఇంటర్మీడియేట్ మాత్రమే ఉండాలన్నారు. పరీక్షాకేంద్రం లోకి చీఫ్ సూపరింటెండెంట్ మరియు లైజన్ అధికారికి మాత్రమే మొబైల్ ఫోన్లు తీసుకెళ్లుటకు అనుమతి ఉన్నదన్నారు. అభ్యర్థులు ఆయా నిబంధనలు పాటిస్తూ,ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసి విజయం సాధించాలని కలెక్టర్ కోరారు.

యువతిపై పెట్రోల్ పోసి నిప్పంటించిన దుండగులు

నవతెలంగాణ-జహీరాబాద్



మండలంలోని తూముకుంట గ్రామ పరిధిలో గల సర్వే నెంబర్ 46లో ఓ గుర్తు తెలియని యువతిపై కొందరు దుండగులు పెట్రోల్ పోసి నిప్పంటించి తగుల బెట్టారు. ఎక్కడో హత్య చేసి.. ఇక్కడి తీసుకువచ్చినట్టు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. జహీరాబాద్ సీఐ తోట భూపతి తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం రాత్రి సుమారు 20 ఏండ్ల వయస్సున్న ఓ యువతిని కొందరు దుండగులు తూముకుంట గ్రామ పరిధిలో రోడ్డు పక్కనే పెట్రోల్ పోసి నిప్పంటించారు. విషయం తెల్సుకున్న డీఎస్పీ వి.రఘు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. స్థానిక సర్పంచ్ కర్నే రాజు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అయితే మృతదేహం వద్ద పెట్రోల్ బాటిల్ కూడా లభ్యమైనట్టు పోలీసులు చెప్పారు. కర్నాటక, మహారాష్ట్ర, తెలంగాణలోని అన్ని పోలీస్ స్టేషన్లకు మృతదేహం ఫోటోలు పంపినట్టు తెలిపారు. మృతురాలిపై ఎరుపు రంగు సెల్వార్ ఉన్నదని.. అలాగే కొన్ని ఆనవాళ్లు లభించాయన్నారు. మృతదేహాన్ని జహీరాబాద్ కమ్యూనిటీ వైద్యశాలలో భద్రపరిచామన్నారు. మృతురాలిని ఎవరైనా గుర్తిస్తే తక్షణమే జహీరాబాద్ పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

సమగ్ర శిక్షణ, ఎంఆర్‌సీలో పోస్టుల నియామకానికి షెడ్యూల్

నవతెలంగాణ-సంగారెడ్డి

నవంబర్ 2019లో వెలువడిన నోటిఫికేషన్ ఆధారంగా చూపిన ఖాళీలకు ఆన్‌లైన్ పరీక్ష రాసి అర్హత సాధించిన అభ్యర్థులకు.. సమగ్ర శిక్షణ, ఎంఆర్సిలలో గల వివిధ పోస్టులకు, పూర్తి కాంట్రాక్టు పద్ధతిలో నియామకం జరపడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. సమగ్ర శిక్షణ, ఎంఆర్సిలలో గల ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, డాటా ఎంట్రి ఆపరేటర్లు, సిస్టం అనలిస్టులు, అసిస్టెంట్ ప్రోగ్రామర్లు, ఐఈ ఆర్‌పిలకు గల ఖాళీలకు 2019 నవంబర్‌లో నోటిఫికేషన్ ఇచ్చి, డిసెంబర్‌లో ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించారన్నారు. ఈ ఆన్‌లైన్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి, అర్హత పొందిన అభ్యర్థులకు.. ప్రస్తుతం సంగారెడ్డి జిల్లాలో గల ఖాళీలకు రోస్టర్ కం మెరిట్ ఆధారంగా పూర్తి కాంట్రాక్టు పద్ధతిలో నియామకం జరపడానికి విద్యాశాఖ ఏర్పాట్లు చేసిందన్నారు. ఎంఆర్‌సీలో ఎంఐఎస్ కోఆర్డినేటర్లు-7, ఎంఆర్సి మరియు సమగ్ర శిక్షణ డీపీఓ కార్యాలయంలో డాటా ఎంట్రీ ఆపరేటర్లు-5, సమగ్ర శిక్షణ డీపీఓ కార్యాలయంలో అసిస్టెంట్ ప్రోగ్రామర్1, మండల లెవల్లోని ఐఈఆర్‌సీలలో ఐఈఆర్పిలు 27 చొప్పున ఖాళీలు ఉన్నాయన్నారు. ఈ నియామకాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన, డీఈవో కలెక్టర్‌తో నామినేట్ చేయబడిన ఒక జిల్లా అధికారితో కూడిన ముగ్గురు సభ్యుల కమిటీ చేపడుతుందన్నారు. ఈ నియామకానికి సంబంధించిన షెడ్యూల్ విడుదల చేశారు. నేడు డిస్ట్రిక్ లెవెల్ కమిటీ అనుమతితో అభ్యర్థుల వారి రోస్టర్ కం మెరిట్ లిస్ట్ తయారీ చేస్తారన్నారు. జిల్లా విద్యా శాఖ కార్యాలయంలో మండల కేంద్రలలోని ఎంఆర్సి లలో అభ్యర్థుల సీనియారిటీ లిస్టును ఈనెల 3వ తారీఖు నుంచి ప్రదర్శిస్తారన్నారు. 4న అభ్యంతరాల స్వీకరణ, 5న అభ్యంతరాల పరిశీలన, జిల్లా స్థాయి కమిటీ అనుమతితో 7న అభ్యర్థుల తుది ప్రొవిషనల్ లిస్ట్ తయారీ ఉంటుందన్నారు. నియమ నిబంధనల ప్రకారం తుది లిస్టు లోని అభ్యర్థుల ఒరిజినల్ ధృవ పత్రాల పరిశీలన 10వ తారీఖున చేపట్టి.. అదేరోజు పూర్తి కాంట్రాక్టు పద్ధతిన నియామక పత్రాలు జారీ చేస్తారన్నారు. నియామకం పొందిన అభ్యర్థులు మూడ్రోజుల్లో(13వ తారీఖులోపు) వారికి కేటాయింపు జరిగిన స్థానాల్లో జాయిన్ అవ్వాలన్నారు. జాయిన్ అయిన తేదీ నుంచి 23వ తేదీ వరకు గల కాలానికి తమ కాంట్రాక్టు అగ్రిమెంట్‌ను సమర్పించాల్సి ఉంటుందన్నారు. అర్హత గల అభ్యర్థులు ఈ విషయా లను గమనించాలన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన జంగంపేట నేతలు

నవతెలంగాణ-జిన్నారం



మండలంలోని జంగంపేట గ్రామపంచాయతీ పాలక వర్గం సభ్యులు శుక్రవారం బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిని కలిశారు. నూతన పంచాయతీగా ఏర్పడిన జంగంపేటలో అనతికాలంలోనే ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో నేపథ్యంలో పంచాయతీ భవన నిర్మాణం పూర్తయిందంటూ ఎమ్మెల్యే ఎదుట సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయానికి అవసరమైన ఫర్నిచర్ సమకూర్చాలని ఎమ్మెల్యేను కోరగా.. ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. వారిని అభినందిస్తూనే త్వరలోనే ఫర్నిచర్‌ను సమకూర్చుకొని పండగ వాతావరణంలో పంచాయతీ భవనాన్ని ప్రారంభించుకుందామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పాలకవర్గం ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగంపేట సర్పంచ్ జోగు వెంకటయ్య, ఉపసర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, వార్డు సభ్యులు శంకరప్ప, నర్సారెడ్డి, దుర్గయ్య, ఈశ్వరయ్య, మల్లారెడ్డి, నర్సింలు, గ్రామస్తులు మహేందర్ రెడ్డి,వెంకట్‌రెడ్డి, మహేష్, యాదిరెడ్డి పాల్గొన్నారు.

సదాశివపేట రావూస్ స్కూల్‌ని సీజ్ చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

సదాశివపేటలోని రావూస్ పాఠశాలకు సీబీఎస్ఈకి అనుమతుల్లేకున్నా.. ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో అడ్మిషన్లు తీసుకుంటున్నారని.. వెంటనే ఆ పాఠశాలను సీజ్ చేయాలని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో డిప్యూటీ డీఈవో విజయకి శుక్రవారం వినపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ.. రావూస్ యాజమాన్యం సీబీఎస్ఈకి పర్మిషన్ లేకుండా నడిపిస్తూ.. ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో అడ్మిషన్లు దండు కుంటున్నారన్నారు. జీవో నెంబర్ ఒకటి 1,91 ప్రకారం ఫీజులు తీసుకోకుండా.. వారి ఇష్టారీతిన వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల భవనంలో ఒకపక్క తరగతులు నిర్వహిస్తూనే.. అదే భవనంలోని పై అంతస్తును కూలివేస్తున్నా రన్నారు. దీంతో విద్యార్థులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. అర్హత లేని టీచర్లతో విద్యాబోధన సాగిస్తూ.. విద్యా చట్టానికి తూట్లు పొడుస్తున్నారని ఆరోపించారు. పాఠశాలకు గ్రౌండ్ కూడా లేకుండా నడిపించడం సిగ్గుమాలిన పని అన్నారు. ఈ విషయంపై మండల విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేసినా.. డిఈఓ ఆదేశాలు ఇస్తేనే చర్యలు తీసుకుంటామని చెప్పారన్నారు. కాబట్టి ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారి చొరవ తీసుకొని ఆ స్కూలను సీజ్ చేయాలన్నారు. లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమి ఎ స్తామన్నారు. కమిషనర్‌కి, సిబిఎస్ బోర్డుకి ఫిర్యాదు చేస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, భూషణ, పాల్గొన్నారు.

విధి నిర్వహణలో శంకర్ సేవలు భేష్



నవతెలంగాణ-జోగిపేట

విధి నిర్వహణలో శంకర్ చేసిన సేవలు భేష్ అని జిల్లా బీసీ సంక్షేమ అధికారి జగదీష్ అన్నారు. జోగిపేట బీసీ సంక్షేమ హాస్టల్‌లో పనిచేస్తున్న ఉద్యోగి శంకర్ పదవి విరమణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా.. జగదీష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని, తాము చేసిన సేవలే గుర్తింపును ఇస్తాయన్నారు. జిల్లాలో హాస్టల్ వెల్ఫేర్ తరఫున ఏ కార్యక్రమం చేసినా శంకర్ కీలకంగా వ్యవహరించే వారన్నారు. జిల్లా కలెక్టర్‌తో కూడా అవార్డులు పొందారన్నారు. 40 ఏళ్లు హాస్టల్ విద్యార్థుల కోసం ఎంతో శ్రమకోర్చారన్నారు. భవిష్యత్తులో ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు కోరిక మేరకు మళ్ళీ అతని సేవలను హాస్టల్లో వినియోగించుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం పలువురు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హాస్టల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గౌస్, జిల్లా కన్వీనర్ కృష్ణ, లయన్స్ క్లబ్ జోన్ చైర్మెన్ ఆకుల రాంబాబు, అందోల్ తాలూకా టీఎన్జీవో సంఘం అధ్యక్షులు మల్లికా ర్జున్, హాస్టల్ వార్డెన్స్ శోభారాణి, రాధిక, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఏపీజీవీ బ్యాంకును ముట్టడించిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-జిన్నారం



ఎంపీపీ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు గంగు రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు వడ్డే కృష్ణ, గడ్డపోతారం ఎంపీటీసీ జనాభాయ్, పార్టీ ఉపాధ్యక్షులు రాజు గౌడ్‌ల నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శుక్రవారం భారీగా తరలివచ్చి జిన్నారం గ్రామీణ వికాస్ బ్యాంక్‌ను ముట్టడించారు. బ్యాంకు ఎదుట బైఠాయించి.. రైతుబంధు పేరుతో ప్రభుత్వం మోసం చేస్తుందంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయ కులు మాట్లాడుతూ.. బ్యాంకులు రైతుబంధు డబ్బులు తీసు కోకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. పెట్టుబడి సాయం కోసం ఎదురుచూస్తున్న రైతులకు.. పాత రుణాల రికవరీ పేరిట రైతుబంధు సాయాన్ని బ్యాంకులే తీసుకో వడం దురాగ్రమన్నారు. రైతులకు పెట్టుబడి సాయం అంద కుండా చేస్తే.. రాష్ట్రవ్యాప్తంగా బ్యాంకులు ముట్టడించి ఆందోళన కార్యక్రమాలను చేపడతామనిహెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఏకకాలంలో రుణమాఫీ చేస్తామ న్నారు. ఈ నిరసనలో స్థానిక కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెట రీ సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రాజు గౌడ్, లక్ష్మణ్ రాజ గోపాల్‌రెడ్డి, జిన్నారం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, యువజన పార్టీ అధ్యక్షులు, ఎన్‌ఎస్‌యూఐ విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఓఆర్‌ఆర్ సర్వీస్ రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లనును తొలగించాలి

నవతెలంగాణ-పటాన్‌చెరు





ప్రమాదాలకు నిలయమైన ఓఆర్‌ఆర్ సర్వీస్ రోడ్ పై ఉన్న స్పీడ్ బ్రేకర్లను వెంటనే తొలగించాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు పాండురంగారెడ్డి.. జిల్లా కోశాధికారి నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని ముత్తంగి నుంచి కర్దనూర్ వెళ్లే ఓఆర్‌ఆర్ సర్వీస్ రోడ్డుపై శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పాండురంగ రెడ్డి, నరసింహారెడ్డిలు మాట్లాడుతూ.. ముత్తంగి స్వీట్ హార్ట్ హెూటల్ జాతీయ రహదారి నుంచి కర్దనూరు వెళ్లే ఓఆర్‌ఆర్ సర్వీస్ రోడ్డుపై రోజూ వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయన్నారు. అయితే ఈ రోడ్డు వెంట భారీ స్పీడ్ బ్రేకర్స్ వేయడంతో వాహనదారులు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. ఈ రోడ్డు వెంట రాత్రి వేళల్లో పారిశ్రామిక ప్రాంతంలో పనిచేసే అనేక మంది కార్మికులు ప్రయాణిస్తుం టారని.. స్పీడ్ బ్రేకర్ల వద్ద రేడియం పెయింట్స్ కానీ, స్పీడ్ బ్రేకర్స్ ఉన్నట్టు సూచికంగా ఎలాంటి బోర్డులు ఏర్పాటు చేయకపో వడంతో, లైట్స్ కూడా లేకపోవడంతో దగ్గరికి వెళ్లే దాకా స్పీడ్ బ్రేకర్స్ ఉన్నాయని తెలియకపోవడంతో ఒక్కసారిగా వాహనదా రులు బ్రేకులు వేసి కింద పడుతున్నారన్నారు. ఇప్పటికీ అనేక ప్రమాదాలు జరిగి కార్మికులు, ప్రజలు పెద్ద ఎత్తున గాయాల పాలయ్యారని ఆవేదన చెందారు. నిబంధనలకు విరుద్ధంగా ఇంత పెద్ద ఎత్తున స్పీడ్ బ్రేకర్స్‌ను వేయడం సరైంది కాదన్నారు. ప్రమాదాలకు నిలయమైన స్పీడ్ బ్రేకర్స్ వెంటనే తొలగిం చా లన్నారు. రాత్రిపూట కనిపించే విధంగా రేడియం పెయిం ట్స్ కానీ, లైటింగ్ గాని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో సిద్ధార్థ నగర్ కాలనీ అధ్యక్షులు మనోహర్, రాజ్ కు మార్, సీఐటీయూ నాయకులు వీరారావు, సదాశివరెడ్డి, బివిఆర్‌కే రాజు, బాలరాజు, గంగాధర్, విష్ణు పాల్గొన్నారు.

ఘనంగా జిల్లా స్థాయి యువ ఉత్సవ్



నవతెలంగాణ-సంగారెడ్డి

యువతలో ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు భారత ప్రభుత్వ కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రుత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో సంగారెడ్డి కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో జిల్లా స్థాయి యువ ఉత్సవ్ -2023 కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీసీ చైర్మెన్ కాసాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. యువత వారి యొక్క చదువు, విజ్ఞానం, తెలివితేటలు వ్యక్తిగత స్వార్థం కోసం కాకుండా కుటుంబం, సమాజం, దేశం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. 'భారతదేశం 2047' అనే థీమ్‌తో సృజనాత్మక రచన, కవిత్వం చిత్రలేఖనం, మొబైల్ ఫోటోగ్రఫీ, ఉపన్యాసము, సాంస్కృతిక మరియు జానపద కళలు అంటే అంశాలపై ఈ యువ ఉత్సవ్ కాంపిటీషన్స్ నిర్వహించి బహుమతి, ప్రశంస పత్రాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు యువతలోని నైపుణ్యాన్ని సృజనాత్మకతను వెలికితీయడం కోసం ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా యువజన అధికారి మూల రంజిత్ రెడ్డి మాట్లాడుతూ.. యువ ఉత్సవ్ కార్యక్రమ ఉద్దేశం 100 ఏండ్ల అమృతకాలంలో భాగంగా భారత దేశం 2047లో ఏ విధంగా ఉండాలి అనే అంశంలో భాగంగా వివిధ కార్యక్రమాలు నిర్వ హించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల నుండి స్టాల్స్ ఎర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో 33 బెటాలియన్ సుబేదార్ మేజర్ సురేంద్ర గురంగ్, ఉమ్మడి మెదక్ జిల్లా నెహ్రూ యువ కేంద్ర కార్యక్రమ అధికారి జీ కిరణ్ కుమార్, సంపత్ రెడ్డి పోస్టల్ శాఖ, ఎస్‌బిఐ బ్యాంక్ శాఖ అధికారి వంగ రాజేంద్రప్రసాద్, విజయ్ కుమార్ డిస్ట్రిక్ సైన్స్ ఆఫీసర్, జగదీశ్వర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, పద్మజ, సి డబ్ల్యూసి మెంబర్ వెంకటేశం మొగులమ్మ నారి శక్తి అవార్డు గ్రహీత మిల్లెట్ సిస్టర్, యువజన సంఘం సభ్యులు అధికం రాజు గౌడ్, లక్ష్మణ్, విజయ్, లింగం, సాయి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో తోపుడుబండ్లు వితరణ



నవతెలంగాణ-జహీరాబాద్

నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో కూరగాయలు విక్రయించుకునే నిరుపేద చిరు వ్యాపారులకు జహీరాబాద్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో తోపుడు బండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రోటరీ క్లబ్ జహీరాబాద్ ద్వారా 8 మంది బీద వారికీ కూరగాయలు, పండ్లు అమ్ముకొనుటకు తోపుడు బండ్లు ఉచితముగా పంపిణీ చేశామన్నారు. మొగుడంపల్లి గ్రామానికి 2 బండ్లు, కామాల్‌పల్లి గ్రామానికి 1, పైడి గుమ్మల్ గ్రామముకు 1, రంజోల్ గ్రామముకు 1బండి, జహీరాబాద్ గ్రామానికి 2, బుచ్చనెల్లి గ్రామానికి 1 బండి చొప్పున పంపిణి చేశామన్నారు. డాక్టర్ సీతారామారాజు, ఎన్. లాల్ రెడ్డి, సంగ్రాంపాటిల్, సి.వెంకటేశం, బి. జగదీశ్వర్, సి.రమేష్, బి.శ్రీనివాస్ దాతల సహకారంతో ఈ సాయం చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ లాలిరెడ్డి, పి. మహిపాల్ రెడ్డి ఎం.సిద్ధన్న, నాగభూషణం. వై.నరోత్తం, ఎస్.చంద్ర శేఖర్, నోయెల్ దీపక్, బి.సంగమేశ్వర్, డాక్టర్ శేషు తదితరులు పాల్గొన్నారు.

గీతం బీ-స్కూల్లో ప్రవేశాలు

నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం బిజినెస్ స్కూల్, హైదరాబాద్ (జీఎస్బీహెచ్)లోని ఎంబీఏ, బీబీఏ, జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) అకాడమీ సౌజన్యంతో నిర్వహిస్తున్న బీబీఏ (ఫైనాన్షియల్ మార్కెట్స్)తో పాటు బ్రిటన్‌కు చెందిన ఏసీసీఏ సౌజన్యంతో నిర్వహిస్తున్న బీకాం (హానర్స్)లలో చేరడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ ఉదయ కుమార్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలి పారు. గీతం ప్రవేశ పరీక్ష (గ్యాట్-2023), బృంద చర్చలు, వ్యక్తిగత ఇంటర్వ్యూల ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తామన్నారు. క్యాట్/ మ్యాట్/ జీమాట్/ ఎక్సాట్/ ఆత్మా/ ఎన్మాట్ స్కోర్లు ఉన్నవారికి గీతం ప్రవేశ పరీక్ష నుంచి మినహాయింపు ఉంటుందని, అయితే బృంద చర్చలు, వ్యక్తిగత ఇంటర్వ్యూలు అందరికీ తప్పనిసరని డాక్టర్ ఉదయ కుమార్ స్పష్టం చేశారు. దరఖాస్తులు, సమాచార పత్రాలను www.gitam.edu వెబ్‌సైట్ నుంచి పొందవచ్చని, ఇతర వివరాల కోసం 9542424254 / 59లను సంప్రదించాలని డైరెక్టర్ సూచించారు



అసాంఘిక శక్తులతో అప్రమత్తంగా ఉండాలి

గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

నవ తెలంగాణ-టేక్మాల్



అసాంఘిక శక్తులతో అప్రమత్తంగా ఉండాలని అల్లాదుర్గ సిఐ జార్జ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పాల్వంచ గ్రామంలో అండదుర్గం సీఐ జార్జ్ ఆధ్వర్యంలో నాలుగు బృందాలుగా ఏర్పడి ఉదయం నుంచి గ్రామంలో కార్డెన్ సర్చ్ నిర్వహించారు సరైన పత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వివిధ కారణాల వలన ఫైన్లు ఉన్న వాహనాలను గుర్తించి ఓనర్లను పిలిపించి, చాలన్ కట్టుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సిఐ జార్జ్ మాట్లాడుతూ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అపరిచిత వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టేక్మాల్ ఎస్సై, రేగోడు సత్యనారాయణ, మోహన్ రెడ్డి రమేష్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె నోటీసు

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



గ్రామపంచాయతీలో పనిచేస్తున్న మల్టీ పర్పస్ వర్కర్స్ వేతనాలు పెంచి సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్ పేర్కొన్నారు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ సమ్మె నోటీసు శుక్రవారం మనోహరాబాద్ ఎంపీడీవో యాదగిరి రెడ్డికి కార్మికులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆసిఫ్ మాట్లాడుతూ మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి కేటగిరిల. వారిగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఇప్పటికే సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి పలుమార్లు వినతిపత్రం తెలిపారు ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి పలుమార్లు వినతి పత్రం ఇచ్చినట్టు తెలిపారు ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు జులై 6 తేదీ నుంచి పనులు ఆపేసి సమ్మెబాట పట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు స్వామి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం శివంపేట ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవోకు సీఐటీయూ ఆధ్వర్యంలో వివిధ గ్రామపంచాయతీలలో పని చేస్తున్న కార్మికులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ .మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. కరోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిలుగా నియమించాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అందులో భాగంగా జూలై 6 నుంచి రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ సిబ్బంది కార్మికులు సమ్మెలోకి వెళ న్నారని ఆయన అన్నారు.జిల్లా వ్యాప్తంగా వెయ్యికి పైగా పని చేస్తున్నారని వీరిలో పారిశుద్ధ కార్మికులు , స్వీపర్లు, పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రీషన్లు, డ్రైవర్లు, కారో బార్లు, బిల్ కలెక్టర్లు. తదితర కేటగిరీలలో పనిచేస్తున్నారన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పనిచేస్తున్న సిబ్బందిని కార్మికులను పర్మినెంట్ చేయాలని .వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి. ట్రెజరీల ద్వారా వేతనాలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

వరి పంటలో డ్రమ్ సీ

నవతెలంగాణ-నిజాంపేట



వరి పంటలో డ్రమ్ సీడర్ ద్వార విత్తడం విత్తనం వెదజల్లే పద్ధతిలో రైతాంగానికి అనేక లాభాలున్నాయని సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏడిఏ) వసంత సుగుణ తెలిపారు. నిజాంపేట మండల పరిధిలోని బచురాజ్‌పల్లిలో డ్రమ్ సీడర్ వెదజల్లే పద్ధతి ద్వార వేసిన వరి పంటను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నారుమడి పద్ధతిలో ఎకరాకు 30 కేజీల విత్తనం అవసరమని, నారు పెరగడానికి 30 రోజుల సమయం పడుతుందన్నారు. నారు మడికి రూ.2 వేలకు పైగా ఖర్చవుతుందన్నారు. వరినాటు కోసం కూలీలకు ఎకరానికి రూ.5వేల నుంచి రూ. 6వేలు ఖర్చు అవుతుంది. డ్రమ్ సీడర్, వెదజల్లే పద్ధతిలో వరి సాగు చేయడానికి ఎకరాకు 8 నుంచి 10 కిలోల విత్తనం మాత్రమే అవసరమవుతుందన్నారు. కూలీల ఖర్చు అసలే ఉండదన్నారు. ఒక వ్యక్తి రోజుకి మూడెకరాల వరకు మాట్లాడుతూ విత్తనం వేసుకోవచ్చన్నారు. రైతు కుటుంబమే విత్తనం వేసుకోవచ్చు. దీంతో ఎకరాకు రూ. 6వేల నుంచి రూ. 8వేల వరకు ఖర్చు మిగులుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సతీష్, వ్యవసాయ విస్తరణ అధికారి కావేరి రైతులు రాబర్ట్ నాయక్, రత్నం నాయక్ తదితరులు పాల్గొన్నారు .

శ్రీదేవి భూదేవి సమేత, శ్రీ అనంత పద్మనాభ స్వామి ద్వితీయ వార్షికోత్సవం

నవతెలంగాణ-పాపన్నపేట



పాపన్నపేట మండల పరిధిలోని నాగుసానిపల్లి గ్రామములో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ అనంత పద్మనాభ స్వామివారి ద్వితీయ వార్షికోత్సవం శుక్రవారం అంగరంగ వైభావంగా జరిగింది. ఉదయం 6 గంటల నుంచి స్వామివారికి ఆలయ అర్చకులు రావికోటి కుటుంబ సభ్యులు విశేష అభిషేకం, విశేషాలంకరణ జరిపించారు. గణపతి పూజపుణ్యాహవాచనం, మంటపరాధనా, సుదర్శన హెూమం నిర్వహించారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేతశ్రీ అనంత పద్మనాభ స్వామివారి కళ్యాణ మహెూత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించి, అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. స్వామి వారి కల్యాణ మహెూత్సవం కార్యక్రమంలో చాలా మంది భక్తులు పాల్గొని స్వామివారి తీర్ధ ప్రసాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గ్రామ పురోహితులు, అనువంశిక ధర్మకర్తలు శ్రీ రావికోటి రామశర్మ, రావికోటి సదాశివశర్మ రావికోటి శ్రీనివాస శర్మ, రావి కోటిశంకర శర్మ, రావికోటి శ్రీనాథ శర్మ, గ్రామ సర్పంచి సంజీవరెడ్డి గ్రామ పెద్ద లు నర్సింలు గుప్త ఇంద్ర సెనరెడ్డి మోహన్ రెడ్డి యబన్న గుప్త, జితేందర్ రెడ్డి మైపాల్ రెడ్డి, నారాయణగుప్త నాగసానిపల్లి గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స వికటించి మహిళ మృతి

ప్రభుత్వం రూ. 4 లక్షల ఆర్థిక సాయం

నవతెలంగాణ-వెల్దుర్తి.



మండల పరిధిలో కుక్కునూరు గ్రామానికి చెందిన డొక్కా పౌలు భార్య జ్యోతికి ఏడాది క్రితం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స జరిగింది. ఈ శస్త్ర చికిత్స వికటించి జ్యోతి తీవ్ర అనారోగ్య సమస్యలు రావడంతో తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రి వారే స్వయంగా వచ్చి జ్యోతిని గాంధీ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. అయినా ఆరోగ్యం మరింతగా క్షీణించి ఎనిమిది నెలల క్రితం మృతి చెందింది. ఈ విషయం అదే గ్రామానికి చెందిన జడ్పిటిసి రమేష్ గౌడ్ మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకుపోయారు. పూర్తి వివరాలు సేకరించి జ్యోతి కుటుంబ సభ్యులకు రూ. 4 లక్షల ఆర్థిక సాయం మంజూరు చేశారు. శుక్రవారం కుకునూరు గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి జ్యోతి కుటుంబానికి రూ. 4 లక్షల చెక్కును అందజేశారు. మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సౌజన్య ఎస్సై మధుసూదన్ గౌడ్ గ్రామస్తులు ఉన్నారు.

నాలుగున క్రీడా పాఠశాల ఎంపిక



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలలో 4, 5వ తరగతిలో ప్రవేశానికి మనోహరాబాద్ మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక ఈ నెల 4వ తేదీన నిర్వహించనున్నట్లు మనోహరాబాద్ మండల ఎఫ్ ఎల్ ఎన్ నోడల్ ఆఫీసర్ వెంకటస్వామి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కో ఆర్డినేషన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ ఎంపిక ప్రక్రియకు సంబంధించిన సూచనలు చేశారు. 4వ తరతిలో ప్రవేశానికి బాలురు 01.09.2014 నుంచి 31.08.2015 మధ్యన పుట్టి కనీస ఎత్తు 127సెంటీమీటర్ లు,24 కిలోల బరువు ఉండాలి. బాలికలు కనీస ఎత్తు 124 సెంటీమీటర్,23 కిలోల బరువు ఉండాలి. 5 వ తరగతిలో ప్రవేశానికి 01.09.2013 నుంచి 31.08.2014 మధ్యన పుట్టి , బాలురు 130 సెంటీమీటర్‌ల కనీస ఎత్తు,26 కిలోల కనీస బరువు, బాలికలు 129 సెంటీమీటర్ల కనీస ఎత్తు,25 కిలోల కనీస బరువు ఉన్నవారు అర్హులని తెలిపారు. ఈ సమావేశంలో మండల క్రీడల ఇంచార్జీ శ్యామ్ సుందర్ శర్మ, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు మంజుల, జ్యోతి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

డాక్టర్లూ.. మీ సేవలకు సలాం

- విపత్కర పరిస్థితుల్లో వైద్యుల సేవలు మరువలేనివి
- నేడు జాతీయ వైద్యుల దినోత్సవం

నవతెలంగాణ-మెదక్

అమ్మ జన్మనిస్తే.. వైద్యులు పునర్జన్మనిస్తారు. మానవ జీవనశైలిలో అత్యంత విలువైన ఆరోగ్యాన్ని విపత్తులు, అనారోగ్య సమస్యలు, వ్యాదుల నుంచి కాపాడుతుంటారు. ప్లేగు, ఫ్లూ, కోవిడ్ వంటి మహమ్మారి పరిస్థితులను ఎదుర్కొంటూ తమ ప్రాణాలను పణంగా పెట్టి సాటి మనుషులను ఆరోగ్యవంతులుగా చేసి, వారి ప్రాణాలను కాపాడేందుకు కృషి చేస్తారు. వైద్యులు తమ జీవితాలను రోగుల శ్రేయస్సు కోసం అంకితం చేస్తారు. వ్యాదులు, అనారోగ్య పరిస్థితుల నుంచి రోగులు కోలుకునేలా సహాయం చేసి సాధారన స్థితికి తీసుకొచ్చే శక్తి ఒక్క వైద్యుడికే సాధ్యమవుతుంది. అందుకే వైద్యులను దేవుడితో పోలుస్తూ వైద్యో నారాయణో హరీ అని సంబోదిస్తుంటారు. ఆపత్కాలంలో ఆపద్బాంధవులుగా నిలుస్తూ వైద్య వృత్తిలో విశేషమైన సేవలు అందిస్తున్న డాక్టర్లకు ప్రతి ఒక్కరూ సలాం కొట్టాల్సిందే. నేడు జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా నవతెలంగాణ ప్రత్యేక కథనం..

సమాజంలో ఆరోగ్య ప్రధాతలుగా నిలుస్తూ ప్రజలకు వైద్యసేవలందిస్తున్న వైద్యుల పాత్ర కీలకమని చెప్పాలి. మనిషి వెలకట్టలేని ఆర్యోగ్యాన్ని అనారోగాలు, ప్రమాదాలు, విపత్తుల బారి నుంచి తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వైద్యచికిత్సలు అందించి కాపాడుతున్నారు. పవిత్రమైన వృత్తిలో రాణిస్తూ విశేష సేవలు అందిస్తున్న వైద్యులను గౌరవించుకోవాల్సిన బాద్యత ప్రతి పౌరుడి పై ఉంది. బెంగాల్ రెండవ ముఖ్యమంత్రిగా, ఆదర్శ వైద్యుడిగా ప్రజలకు సేవలందించిన బిధాన్ చంద్రరాయ్ జన్మదిన్నాన్ని పురస్కరించుకొని వైద్యుల విధులు, బాధ్యతలను గుర్తించి గౌరవించడానికి ఏటా జూలై 1న జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తున్న పలువురు డాక్టర్ల మనోగతాన్ని తెలుసుకుందాం.

రెండు దశాబ్దాలుగా విశిష్ట సేవలు..

మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రెండు దశాబ్దాలు పేదలకు వైద్య పరీక్షలు, ఆపరేషన్లు నిర్వహిస్తున్న ప్రముఖ కంటి వైద్యులు ఏ.సి శేఖర్ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు ఎంతో ఓపికగా కంటి పరీక్షలు చేసి అవసరమైన సేవలు అందిస్తున్నారు. ఇరవై ఏళ్లుగా పేదలకు వైద్య పరీక్షలు, అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమంలోనూ రాష్ట్రంలోనే అత్యధిక సర్జరీలు చేసిన ఘనత ఈ డాక్టర్ కు దక్కింది. ఇటీవల జరిగిన దశాబ్ది ఉత్సవాల్లో ఉత్తమ కంటి వైద్య నిపుణులుగా అవార్డును అందుకోవడం జరిగింది.

వైద్య వృత్తిని సామాజిక బాధ్యతగా భావించాను

అన్ని రంగాలలో పోలిస్తే వైద్య వృత్తి సామాజిక బాధ్యత కలిగినది. ప్రజలకు సేవ చేయాలనే అంకిత భావంతో వైద్య వృత్తిని ఎంచుకోవడం జరిగింది. పేదలకు పరీక్షలు, ఆపరేషన్లు నిర్వహించడం బాధ్యతగా భావించాను. అయితే ఆహారపు అలవాట్లు, ఫోన్లు, టీవీ ల ప్రభావంతో వయస్సు తో సంబంధం లేకుండా ప్రజలు కంటి జబ్బుల బారిన పడుతుండటం బాధ కలిగించే అంశం.



– డాక్టర్ ఏ.చంద్రశేఖర్,
కంటి వైద్య నిపుణులు, ప్రభుత్వ ఆసుపత్రి, మెదక్

సొంత ఊరు ప్రజలకు సేవ చేయడమే లక్ష్యం



పుట్టి పెరిగిన ఊరు ప్రజలకు సేవ చేయాలనే ఆశయంతో వైద్యవృత్తిని ఎంచుకున్నాను. మెదక్ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించాలనే అమ్మానాన్నల ఆకాంక్ష మేరకు మెదక్ పట్టణంలో వైద్యుడిగా సేవలను ప్రారంభించాను. భార్యాభర్తలం ఇక్కడే సేవ చేస్తున్నాం. ఈ ప్రాంతంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని ఆశయంతో, మిత్రుల సహకారం రష్ మెదక్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించడం జరిగింది. కరోనా కష్టకాలంలో మెదక్ ప్రాంతం ప్రజలకు నిస్వార్ధ సేవలను అందించాం. కరోనా పట్ల ప్రాణభయం ఉన్నప్పటికీ వృత్తి ధర్మాన్ని పాటించాం. యుద్ధంలో సైనికుల్లా ప్రజలకు వైద్య చికిత్సలు అందిచాము. ఆసుపత్రికి వచ్చే రోగుల పరిస్థితి ఎంత విషమంగా ఉన్నా ఎక్కడికి రెఫర్ చేయకుండా సాధారణ ప్రజలకు అతి తక్కువ ఖర్చులతో వైద్య చికిత్సలు అందిస్తున్నాము. మెదక్ పరిసర ప్రాంత ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో అత్యధిక పరికరాలను తీసుకురావడం జరుగుతుంది.

– డాక్టర్ సూఫీ సుజయత్ అలీ,
ఎంబిబిఎస్

నిబంధనలు పాటించని ప్రైవెట్ పాఠశాలల యాజమాన్యలు

తెలంగాణ విద్యార్థి పరిషత్ నాయకులు



నవ తెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ జిల్లాలోని పలు ప్రైవెట్ పాఠశాలల యాజమాన్యలు ఇష్టను సారంగా వ్యవహారిస్తునరాని తెలంగాణ విద్యార్థి పరిషత్ (టి జీ వీ పీ) నాయకులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని ప్రైవెట్ పాఠశాలల యాజమాన్యలు కనీస నిబంధనలు పాటించకుండా తమ సొంత ఎజెండాలను అమలు చేస్తున్నారన్నారు. పలు ప్రైవెట్ పాఠశాలలకు విద్యాశాఖ అధికారులు అవలీలగా అనుమతులు ఇస్తుండడం, రెనివల్ చేస్తుండడం విమర్శలకు తావిస్తోందని మండిపడ్డారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మెజార్టీ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్నావే కావడం విడ్డూరం అన్నారు. కొన్ని ప్రైవెట్ పాఠశాలలో అయితే అనుమతి లేకుండానే హాస్టళ్ల నిర్వహణ కొనసాగుతుందని వాపోయారు. ఈ కార్యక్రమంలో శివ కుమార్, సాయి కృష్ణ, నితిన్, సురేష్, సందీప్, మహేందర్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయులకు ట్యాబ్‌ల అందజేత

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలా కు కేటాయించిన ట్యాబ్‌లను శుక్రవారం మండల వనరుల కార్యాలయంలో ఎంఈఓ దేశిరెడ్డి ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ హుస్నాబాద్ మండలంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక 19, ప్రాధమికోన్నత పాఠశాల 3లకు ప్రభుత్వం సామ్ సాంగ్ ట్యాబులను కేటాయించిందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బండారి మనీలా, రాజబహదూర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులలో సృజనాత్మకతను పెంచేందుకే వేసవి శిబిరాలు

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులలో సృజనాత్మకత, నైపుణ్యాలు పెంపొందించేలా వేసవి శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్టు జిఎంఆర్ పోచంపల్లి ఎక్స్ప్రెస్ వేస్ లిమిటెడ్ ప్రాజెక్టు మేనేజర్ వెంకటరమణ తెలిపారు. శుక్రవారం తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని అల్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో గత నెల రోజులుగా నిర్వహించిన వేసవి తరగతులలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జి.యం.ఆర్ పోచంపల్లి ఎక్స్‌ప్రెస్ వేస్ లిమిటెడ్ ప్రాజెక్ట్ మేనేజర్ వెంకట రమణ, కౌన్సిలర్ భగవాన్ రెడ్డి విచ్చేసి విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరమణ, కౌన్సిలర్ భగవాన్ రెడ్డి మాట్లాడుతూ వేసవి కాలంలో విద్యార్థులకు ఉపయోగపడేలా వారికి ఆహ్లాదకరమైన వాతావరణంలో పెయింటింగ్, ఆర్ట్, క్రాఫ్ట్, డ్రాయింగ్, బేసిక్ ఇంగ్లీష్, హిందీ మాథ్స్, హ్యాండ్ రైటింగ్, వివిధ అంశాలలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారిని, వాలంటీర్ జ్యోతిని అభినందించారు. ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస్ మాట్లాడుతూ దాదాపుగా 25 మంది విద్యార్థులు 45 రోజులుగా వాలంటీర్ జ్యోతి ఆధ్వర్యంలో వేసవి శిక్షణ తరగతులు నిర్వహించామని, విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణా రావు, ప్రవీణ్ కుమార్, సతీష్ కుమార్ పట్నాయక్,, ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్, పాఠశాల హెడ్ మాస్టర్ సంధ్యారాణి పాఠశాల సిబ్బంది సునీత, పద్మావతి, ఫౌండేషన్ వాలంటీర్స్ జ్యోతి, పోచలు విద్యార్థులు పాల్గొన్నారు.

రాయలసీమ ఇంటర్సిటీ అజంతా ఎక్స్ప్రెస్‌లను మనోహరాబాదులో ఆపాలి

కేంద్ర మంత్రిని కోరిన బీజేవైఎం నాయకులు

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



50 ఏళ్ల పైబడి చరిత్ర కలిగిన మనోహరాబాద్ రైల్వే స్టేషన్లో రాయలసీమ ఇంటర్సిటీ అజంతా ఎక్స్ప్రెస్ ట్రైన్ లను ఆపాలంటూ బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్ కుమార్ కేంద్రమంత్రిని కోరినట్టు తెలిపారు. మహాజన సంపర్క అభియాన్ కార్యక్రమంలో భాగంగా గజ్వేల్ నియోజకవర్గానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కేంద్ర మత్స్య పశుసంవర్ధక, పాడి పరిశ్రమ మంత్రి పర్షోత్తం ఖోడాభాయ్ రూపాలాను మెదక్ జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి అజయ్ కుమార్, బిజెపి మండల అధ్యక్షులు నరేందర్ చారి కలిశారు ఈ సందర్భంగా మనోహరాబాద్ మండల కేంద్రంలో రైల్వే స్టేషన్ కు 50 ఏళ్ల పైబడిన చరిత్ర కలిగి ఉందని దైవ దర్శనం కోసం, పెద్ద పట్టణాలు ఢిల్లీ, ముంబయి, తిరుపతి, షిర్డీ, బెంగళూరు పట్టణాలకు వెళ్లడానికి సికింద్రాబాద్ స్టేషన్ వెళ్లడం జరుగుతుందని తెలిపారు, అలాగే చుట్టూ పక్కల 6 మండలాల, సుమారు 100 గ్రామాల ప్రజలను దృష్టిలో ఉంచుకుని రాయలసీమ, ఇంటర్సిటీ, అజంతా ఎక్స్ప్రెస్ ట్రైన్లను మనోహరాబాద్ స్టేషన్లో ఆపాలని కోరినట్టు తెలిపారు. వీలైనంత త్వరగా చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ సాయి బాబా, కుడికాల రాములు, మొద్దు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా షెడ్లు నిర్మిస్తే అట్టి నిర్మాణాలను తొలగిస్తాం

కలాకల్ కార్యదర్శి శంకర్ గౌడ్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

గ్రామపంచాయతీ పరిధిలో పరిశ్రమలు గాని షెడ్ల నిర్మాణం కానీ హెచ్ఎండిఏ ద్వారా అనుమతులు పొందిన తర్వాతే నిర్మించాలని కాలాకల్ పంచాయతీ కార్యదర్శి శంకర్ గౌడ్ తెలిపారు. శుక్రవారం గ్రామ పరిధిలో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న నిర్మాణాన్ని పంచాయతీ సిబ్బందితో కలిసి నిలిపేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ హెచ్ ఎం డి ఏ ద్వారా అనుమతులు పొందిన తర్వాతే పరిశ్రమలు కానీ షెడ్ల నిర్మాణం కానీ చేపట్టాలన్నారు. హెచ్ఎండిఏ ద్వారా అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం చర్యలు తీసుకుని నిర్మాణాలను తొలగించడం జరుగుతుందని తెలిపారు. అలాగే గ్రామంలో నిర్మించే ఇండ్ల యజమానులు జి ప్లస్ టు 300 గజాల వరకు గ్రామపంచాయతీ ద్వారా అనుమతులు ఇవ్వబడతాయని జి ప్లస్ టు కంటే ఎక్కువ అంతస్తులు నిర్మించుకునేవారు హెచ్ఎండిఏ ద్వారా అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే పంచాయతీరాజ్ చట్టం 2018 సెక్షన్ 114 ప్రకారం నిర్మాణాలు తొలగించడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి శంకర్ గౌడ్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సిబ్బంది బాలకృష్ణారెడ్డి శేషు తదితరులు పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు న్యాయం చేయని సీఎం

- అడ్డం మీద కూలీల్లా మారిన భూ నిర్వాసితుల పరిస్థితి
- దళితుల భూములు ఎక్కడ
- అభివృద్ధికి ఎవరు అడ్డుకారు



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

మల్లన్నసాగర్ కొండపోచమ్మ ప్రాజెక్టులో భూనిర్వాశితుల బతుకులు బుగ్గి పాలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మండిపడ్డారు. శుక్రవారం మార్కుక్ మండలంలోని పాండురంగ ఆశ్రమానికి వచ్చారు. ఆయన దర్శనానంతరం ప్రజ్ఞాపూర్‌లో నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అయితే పేదవారి బతుకులు బాగుపడతాయని అనుకున్న ప్రజలకు సీఎం కేసీఆర్ తీరని అన్యాయం చేశారన్నారు. ప్రాజెక్టుల వల్ల ప్రజలను అడ్డం మీద కూలీలుగా మార్చారన్నారు. అభివృద్ధికి ఎవరు అడ్డుకారని బతుకులను చిన్నవిన్నం చేసి అభివృద్ధి చేయవలసిన అవసరం లేదని పేర్కొన్నారు. భూ నిర్వాసితులకు ప్రత్యామ్నాయ ఉపాధి ఆలోచన చేసి అభివృద్ధి చేస్తే ఇంతటి అన్యాయం జరిగేది కాదన్నారు. వంటిమామిడి నుండి కొండపాక వరకు దళితుల భూములను గుంజుకొని కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు ప్రయత్నం జరుగుతుందన్నారు. బిఆర్ఎస్ పార్టీకి త్వరలో ప్రజలు బుద్ధి చెప్తారని ఆ రోజు ఎంతో దూరంలో లేదని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ కుటుంబ పాలనకు స్వస్తి పలికే సమయం ఆసన్నమైందని గుర్తుకు చేశారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ అసెంబ్లీ కో కన్వీనర్ బండారు మహేష్, జిల్లా కార్యదర్శి కుడిక్యాల రాములు, గజ్వేల్ పట్టణ అధ్యక్షులు ఉప్పల మధుసూధన్, యువమోర్చ నాయకులు మహిపాల్, రాజేష్, సోషల్ మీడియా కన్వీనర్ ఆనంద సాయి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సేవలు వినియోగించుకోవాలి

– విలేజ్ బస్సు అధికారి జయేందర్ రెడ్డి

నవ తెలంగాణ రాయపోల్

ఆర్టీసీ సేవలను వినియోగించుకోని ప్రయాణికులు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరాలని బస్సు అధికారి బాగన్నగారి జయేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని అనాజీపూర్ గ్రామంలో దివ్యాంగులకు ఉచిత పాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జయేందర్ రెడ్డి మాట్లాడుతూ సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక మందిని గమ్యస్థానాలకు చేరవేయడంలో ఆర్టీసీది ఎనలేనిది పాత్ర అన్నారు. ఆర్టీసీ సేవలను మరింత ప్రజలకు చేరువయాలని ఉద్దేశంతో ఆర్టీసీ కమిషనర్ సజ్జనర్ వివిధ పథకాలను ప్రవేశపెడితూ ఆర్టీసీ బస్సులలో ప్రయాణించేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఆర్టీసీ ద్వారా అందించే సేవలను ప్రజలకు తెలియజేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు, దివ్యాంగులకు పూర్తిగా ఉచితంగా బస్ కాసులు అందించడం జరుగుతుందన్నారు. గ్రామాలలో పెళ్లిలు, శుభకార్యాలకు బస్సులను అద్దెకు తీసుకొవాడానికి వెళ్ళవలసి వచ్చేది, ఇక మీదట విలేజ్ బస్సు అధికారిని సంప్రదిస్తే సరిపోతుందన్నారు.కార్గో సేవలు,టి 9,టి 24, టికెటల గురించి వివరించడం జరుగుతుందన్నారు. అలగే గ్రామాల్లో బస్సుల సమస్యల గురించి వినతుల స్వీకరించి డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ ఆర్టీసీ సేవలను మరింతగా వినియోగించుకుంటూ సురక్షింతంగా గమ్య స్థానాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు..

నవతెలంగాణ
సిద్దిపేట
16
శనివారం 1 జులై 2023



ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు



నవతెలంగాణ మిరు దొడ్డి

ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పించడం జరుగుతుందని మండల విద్యాధికారి ప్రభుదాస్ అన్నారు. శుక్రవారం మిరుదొడ్డి మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రభుత్వం అందించిన ట్యాబ్ లను అందజేశారు. విద్యార్థుల సంఖ్య ప్రభుత్వం విద్యార్థులకు అందించే సౌకర్యాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయడానికి ట్యాబ్లు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమంతో పాటు మెరుగైన విద్యాబోధన అందించేందుకు కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యా బోధన అందుతుందని ప్రైవేటు పాఠశాలలకు విద్యార్థులను పంపించి విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులకు గురికా వద్దన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన ప్రధాన ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, నాగరాజు రెడ్డి, భాగ్యలక్ష్మి, జ్యోతి, కృష్ణ, జాకీర్ పలువురు పాల్గొన్నారు.

పఠనోత్సవంతో విద్యార్థులకు మేలు



నవతెలంగాణ-కోహెడ: ప్రభుత్వ పాఠశాలలలో పాఠశాల పఠనోత్సవ కార్యక్రమంతో విద్యార్థులకు చదవడం, రాయడం పట్ల మేలకువలు పెరిగి మేలు చేకూరుతుందని ఎంఈవో పావని అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల విద్యావనరుల కేంద్రంలో ఉపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని పాఠశాలలకు రాష్ట్ర ప్రభుత్వం ట్యాబ్‌లను పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే మండలం లోని విద్యార్థులు అందరూ చదవడం, రాయడంతో నైపుణ్యాలను పెంపొందించుకునేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ట్యాబ్‌లతో పాఠశాల విద్యా కార్యక్రమాలు ఎప్పటికప్పుడు అందించడానికి, పిల్లలకు విద్యా విషయక అంశాలను వీడియో రూపంలో అందించడానికి ఉపయోగ పడుతుందన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాయిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రవివర్మ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

10న అంగన్వాడీల కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలి

- సీఐటీయూ సిద్దిపేట జిల్లా కోశాధికారి జి.భాస్కర్

నవతెలంగాణ-తొగుట

జూలై 10న అంగన్వాడి ఆల్ ఇండియా డిమాండ్స్ డే సందర్భంగా కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు సిద్దిపేట జిల్లా కోశాధికారి జి.భాస్కర్ అన్నారు. శుక్రవారం జూలై 10న ఆల్ ఇండియా డిమాండ్స్ డే సందర్భంగా జిల్లా కలెక్ట రేట్ ధర్నాలో అంగన్ వాడి టీచర్స్,హెల్పర్స్ పాల్గొంటున్నారని అందుకు అనుమతులు ఇవ్వ గలరని మండల పరిధిలో రాంపూర్ లో దుబ్బాక ఐసీడీయెస్ ప్రాజెక్టు సిడిపిఓ చంద్రకళకు సిఐటి యు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచి, బలోపేతం చేయాలని, ఐసిడిఎస్ కు ప్రమాదకరమైన 2020 నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాం డ్ చేశారు.45వ ఐఎల్సి సిఫారసులు అమలు చేసి అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనం రూ.26 వేలు, పెన్షన్,ఇఎస్ఐ,ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యుటీ వెంటనే చెల్లించాలని 4 లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలన్నారు.ఎలాంటి షరతులు లేకుండా మినీ అంగన్ వాడీ టీచర్లను మెయిన్ టీచర్లుగా గుర్తించి ఆయాలను నియమించాలని డిమాండ్ చేశారు.2018 అక్టోబర్లో పెంచిన వేతనం అంగన్వాడీ టీచర్లకు రూ.1,500, హెల్పర్లకు రూ.750, మినీ వర్కర్లకు రూ.1,250 రాష్ట్ర ప్రభుత్వం ఎరియర్స్ తో సహా చెల్లించి 2017 నుండి టిఎ, డిఎ బకాయిలు మొత్తం చెల్లించాలని కోరారు. దీనికి సరిపడా బడ్జెట్ను వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు.3 సంవత్సరాలు రేషన్ షాపు ట్రాన్స్ పోర్ట్ చార్జీలను వెంటనే చెల్లించాలని కోరారు.పిఆర్సి ఎరియర్స్ 2021 జూలై, అక్టోబర్, నవంబర్ మూడు నెలలవి చెల్లించకపోవడం సరైంది కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ తొమ్మిదేళ్ళలో ఈసిడియెస్ కు 40శాతం నిధులు తగ్గించి వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తుందని విమర్శించారు.ఆరోగ్య లక్ష్మి మెనూ ఛార్జీలు పిల్లలకు రూ.1.15 పైసలు నుండి రూ.5, గర్భిణీ,బాలింతలకు రూ.2.40పైసల నుండి రూ.10లకు పెంచాలన్నారు. డబుల్ సిలిండర్ అన్ని కేంద్రాలకు ఇవ్వాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారం కరకు జూలై 10న అంగన్వాడి ఆల్ ఇండియా డిమాండ్స్ డే సందర్భంగా సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ ధర్నాలో టీచర్స్,హెల్పర్స్ అందరు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్స్ మాదవి,అనిత, వసంత, శ్యామల, స్వప్న, రేఖ, రేణుక, విజయ, జ్యోతి, భాగ్య తదితరులు పాల్గొన్నారు.



చెరువుల అక్రమ తవ్వకాల్లో అధికారుల వాటా ఎంత?



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని పలు గ్రామాల్లో చెరువుల అక్రమ తవ్వకాల్లో అధికారుల వాటా ఎంతనో స్పష్టం చేయాలని బీజేవైఎం జిల్లా కార్యదర్శి మనోజ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని కొన్ని గ్రామాలలో కొంతమంది ప్రజాప్రతినిధులు ఇటిక వ్యాపారులకు చెరువులో మట్టి అమ్ముకుంటున్నారని అక్రమ మట్టి తవ్వకాల్లో అధికారులు మామూళ్ల మత్తులో మునిగి పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు చెరువుల్లో కుంటల్లో ఇష్టరాజ్యాంగ తవ్వకాలు జరుపుతున్నారు ఇటుక వ్యాపారులు అధిక సంఖ్యలో ట్రాక్టర్లతొ వేల ట్రిప్పులు కొడుతూ ఇష్టరాజ్యాంగ వ్యవహరిస్తున్నారు ఆయన అన్నారు. అధికారుల అండదండల తోటే చెరువులలో మట్టి తరలిస్తున్నారని ఆయన అన్నారు చెరువుల్లో పూడిక మట్టిని మాత్రమే అది కూడా గడ్డపార, పార ఉపయోగించి తీయాలిసి ఉన్న అధికారుల నిర్లక్ష్యం వల్ల అధిక లోతు తవ్వితే చెరువులు లోతై ప్రమాదం పొంచి ఉంటుందని ఆయన తెలిపారు ఇప్పటికీ ఐన అక్రమ తవ్వకాలు చేయకుండా జిల్లాస్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి. నర్సింహులు. రాజు. ప్రశాంత్. నర్సయ్య. అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో తల్లిపై దాడి చేసిన కొడుకును రిమాండ్‌కు తరలింపు

నవతెలంగాణ-తొగుట

మద్యం మత్తులో తల్లిపై దాడిచేసి గాయపరిచిన కొడుకును అరెస్ట్ చేసి రిమాండ్ తరలించామని యెస్ఐ బి.కరుణాకర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 19 వ తేదీన రాత్రి సమయంలో మండలం లింగాపూర్ గ్రామాని కి చెందిన బండారి వెంకటలక్ష్మి ని కొడుకు బండారి బాలకృష్ణ గాయపరిచారు .మద్యం తాగిన మైకంలో డబ్బుల కోసం వేధిస్తూ ఇంట్లో ఉన్న చాకు,కత్తెర తీసుకొని విచక్షణా రహితంగా తన తల్లిని చేతుల, కాళ్లపై పొడిచాడు.తల్లి బండారు వెంకటలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన 29 తేదీ రాత్రి బాలకృష్ణ స్వగ్రామా నికి వెళుతుండగా అదుపులోకి తీసుకొని అరెస్టు చేశామని చెప్పారు. శుక్రవారం జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించామని యెస్ఐ తెలిపారు.

జిల్లా యాదవ యువత అధ్యక్షులుగా బొల్లు రాము యాదవ్



నవతెలంగాణ-సిద్దిపేట

అఖిల భారత యాదవ యువత మహాసభ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గా సిద్దిపేట పట్టణానికి చెందిన బొల్లు రాము యాదవ్ ని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బద్దుల బాబురావు, జాతీయ ప్రధానకార్యదర్శి రాజబోయిన లక్ష్మణ్ యాదవ్ మార్గ దర్శకత్వంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల రాజేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి పోచబోయిన శ్రీహరి యాదవ్ సమక్షంలో రాష్ట్ర యువత అధ్యక్షులు ఐలబోయిన రమేష్ యాదవ్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాము అనేక సంవత్సరాలనుండి ఉమ్మడి మెదక్ జిల్లా మురళి యాదవ్ ,పయ్యావుల రాములు యాదవ్ తో పాటు ప్రస్తుత సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మామిండ్ల ఐలయ్య యాదవ్ నాయకత్వం లో జరిగిన పలుకార్యక్రమాల్లో చురుకుగా, క్రియాశీలంగా పాల్గొన్నారని, అందుకే వారి సేవలు భవిష్యత్తు లో మరింత సంఘానికి ఉపయోగపడాలని ఈ బాధ్యతలను అప్పగించామన్నారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ ఈ బాధ్యతలు అప్పగించిన జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమం వివిధ జిల్లాల అధ్యక్షులు ఐలయ్య యాదవ్, మల్లేష్ యాదవ్, మల్లేష్ యాదవ్, అయిలేష్ యాదవ్, యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, నాయకులు వెంకటేష్ యాదవ్, బాలమల్లు యాదవ్, రాజుయాదవ్, గణేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, కుమార్ యాదవ్, వెంకటేష్ యాదవ్, రాజేశ్వర్ యాదవ్, యాదగిరి యాదవ్, శ్రీకాంత్ యాదవ్, తిరుపతి యాదవ్, పర్శరాములు, శ్రీనివాస్ యాదవ్, శ్రీశైలం యాదవ్, అశోక్ యాదవ్, నర్సింలు యాదవ్, శ్రీకాంత్ యాదవ్, రాజు యాదవ్, కిరణ్ యాదవ్, కొమురయ్య యాదవ్, అయిలేష్ యాదవ్, కన్నాయాదవ్, రవియాదవ్, సిద్దిపేట పట్టణ అధ్యక్షులు పయ్యావుల ఎల్లంయాదవ్, శ్రీనివాస్ యాదవ్, రాము యాదవ్ , నాగరాజుయాదవ్, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

తెలంగాణ గొప్ప కళాకారుడిని కోల్పోయింది









నవతెలంగాణ-తొగుట: ప్రముఖ కవి, గాయకుడు, తెలంగాణ గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయి చంద్ మరణంతో తెలంగాణ గొప్ప కళాకారున్ని కోల్పోయిందని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొ న్నారు. మండల కేంద్రమైన తొగుటలో గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అమర వీరుల స్తూపం వద్ద సాయిచంద్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పిఏసీఎస్ చైర్మన్ కె. హరికృష్ణా రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు సిరినేని గోవర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ వేల్పు ల స్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది రాం రెడ్డి,మండల పార్టీ మాజీ అధ్యక్షులు కుంభాల శ్రీని వాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బక్క కనక య్య, మండల యూత్ కమిటీ అధ్యక్షుడు మాదా సు అరుణ్ కుమార్,నాయకులు సుతారి రమేష్, సిలివేరి శ్రీనివాస్ గౌడ్,తగరం అశోక్, వడ్డె ఎల్ల య్య,చెరుకు లక్ష్మారెడ్డి,రడం భాస్కర్ గౌడ్,ఒర్రె ఆంజనేయులు, తూముకుంట్ల కిష్టారెడ్డి, కొంగరి మహేష్, షేక్ అబీద్ హుస్సేన్, జంగిడి భిక్షపతి, మదారం ప్రశాంత్, బోయిని బాలరాజు,సుతారి రాంబాబు, భాను, చరణ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట : తెలంగాణ ఉద్యమకారుడు ప్రముఖ గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ సాయి చందు హఠాన్మరణం విచారకరమని పలు ప్రజా సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం అంబేద్కర్ సర్కిల్ లో విద్యార్థి, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సాయి చందు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు పోచబోయిన శ్రీహరి యాదవ్, పి.శంకర్ ,ఎస్.వి. శ్రీకాంత్ లు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో సాయి చందు క్రియాశీలక పాత్ర పోషించాడని, వేలాది వేదికల పైన ప్రత్యేక రాష్ట్ర కాంక్షను రగిలించేలా తన మాటలతో ,ఆటపాటతో ప్రజలందరినీ ఉర్రూతలూగించాడని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తరువాత రాష్ట్రం చైర్మన్ గా బాధ్యతలునిర్వర్తిస్తూనే అనేక అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ సభల్లో చురుకుగా పాల్గొని అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రచారం చేయడంలో కృషి చేశాడని కొనియాడారు. సాయి చంద్ కులాంతర వివాహం చేసుకొని ఆదర్శప్రాయంగా నిలిచారని తెలిపారు. అతి చిన్న వయసులో గుండెపోటుతో మరణించడం విచారకరమని, తెలంగాణ సమాజం అరుదైన గాయకుణ్ణి, నాయకున్ని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు ఐలయ్య, ఎల్లన్న, తెలంగాణ మాలమహానాడు నాయకులు దేవయ్య, డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి.వినయ్, నాయకులు భీమ్ శేఖర్ ,మాల మహనాడు జిల్లా అధ్యక్షుడు ఎల్లేష్, యండి ఎస్ ఎస్ జిల్లా అధ్యక్షుడు కిరణ్ ,తెలంగాణ అంబేద్కర్ సంఘం నేత చిప్పల యాదగిరి పాల్గొన్నారు.

నవతెలంగాణ- గజ్వేల్ : తెలంగాణ ఉద్యమకారుడు, కవి,గాయకుడు, సాయి చంద్ గుండెపోటుతో మరణించడం తెలంగాణ బి ఆర్ ఎస్ పార్టీ కి తీరని లోటు అని, గజ్వేల్ ప్రేజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో గజ్వేల్ ప్రేజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ .రాజమౌళి పాలకవర్గం, అభిప్రాయప డ్డారు. శుక్రవారం గజ్వేల్ మున్సిపల్ సాధారణ సమావేశంలో మృతి చెందిన సాయి చందు కు ఘన నివాళులు అర్పించి, మౌనం పాటించి, సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ సాయిచంద్ మరణం యావత్ తెలంగాణ ప్రజలను ఎంతో బాధకు గురిచేసిందన్నారు.. తన ఆటపాటతో తెలంగాణ ఉద్యమంలో గొప్ప పాత్ర పోషించి ఎంతో మందికి ఉద్యమ స్పూర్తిగా నిలిచారన్నారు. ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర తెలంగాణ సమాజం ఎన్నటికీ మరవదని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్, కమిషనర్ విద్యాధర్, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

నవతెలంగాణ-నంగునూరు : తెలంగాణ ఉద్యమకారుడు, ప్రముఖ గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయి చంద్ మరణం తీరని లోటని ప్రజాప్రతినిధులు వెల్లడించారు. గురువారం రాత్రి నంగునూరు మండలంలోని బద్దిపడగ, తిమ్మాయిపల్లి, అక్కెనపల్లి తదితర గ్రామాల్లో సాయిచంద్ మృతి పట్ల కొవ్వత్తులతో నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు తెలంగాణ ఉద్యమంలో లక్షలాది మందిని ఉర్రూతలూగించాడన్నారు. నేడు స్వరాష్ట్ర అభివృద్ధి విధానాన్ని ప్రజలకు పాట రూపంలో చెబుతున్న గొంతుక మూగబోయిందన్నారు. తెలంగాణ ఉద్యమ గాయకుడు, అత్యంత ఆత్మీయుడు, సాయిచంద్ మృతి అత్యంత బాధాకరమన్నారు. వ్యక్తిగతంగా, పార్టీ పరంగా తీరని లోట న్నారు. సాయిచంద్ భౌతికంగా మన మధ్య లేకున్నా పాట రూపంలో, తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర రూపంలో అందరి గుండెల్లో చిరకాలం నిలిచే ఉంటారన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దిపడగ కిష్టారెడ్డి, సర్పంచ్లు శ్రీమంతుల వెంకటేశం, ఏల లతా కృష్ణ,బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు తప్పెట పర్శరాములు, గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.


బెజుగామ పాఠశాలలో బుక్స్ పంపిణీ



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండలం బెజుగామ గ్రామం ప్రభుత్వ పాఠశాల లో శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు సయ్యద్ మతీన్, సభ్యుల ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ బుక్స్,పెన్నులు, పెన్సిల్స్ అందజేశారు. ఈ సందర్భం గా లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు సయ్యద్ మతీన్ మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తల్లి తండ్రులకు,గ్రామానికి మంచి పేరు తేవాలని లయన్స్ క్లబ్ సేవాకార్యక్రమాలలో భాగంగా ఉపాధ్యాయులు లయన్ సత్యనారాయణ కోరిక మేరకు లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ సభ్యుల సహకారంతో విద్యార్థులకు బుక్ మెటీరియల్స్ అందజేశామన్నారు. సేవ చేయడమే లయన్స్ క్లబ్ లక్ష్యం అని ప్రతి ఒక్కరూ సేవా నిరతి కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం,లయన్ నేతి శ్రీనివాస్, దొంతుల సత్యనారాయణ, ఎల్లం రాజు, నాగేందర్, అజయ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

చేతి వృత్తుల లబ్ధిదారుల కోసం క్షేత్రస్థాయిలో పరిశీలన ప్రారంభం.



నవతెలంగాణ-తొగుట

చేతి వృత్తుల లబ్ధిదారుల కోసం క్షేత్రస్థాయిలో అధి కారులు పరిశీలన ప్రారంభం అయింది. శుక్రవారం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఎంపీడీఓ శ్రీధర్ ఆదే శానుసారం గ్రామ పంచాయతీ కార్య దర్శులు దర ఖాస్తు చేసుకున్నా లబ్దిదారుల వివ రాలు సేకరిస్తున్నారు.సీఎం కేసీఆర్ చేతి వృత్తుల వారికి రూ. 1 లక్ష సహాయం కోసం ప్రభుత్వ ఆదేశానుసారం దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులను ఇంటింటి వెళ్లి వివరాలు సేకరించారు.

కార్యకర్తలకు కాంగ్రెస్ అండ



నవతెలంగాణ- గజ్వేల్

కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి అన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలో అనారోగ్యం గురైన కాంగ్రెస్ కార్యకర్త మైసరాములును ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని కార్యకర్తలందరినీ ఆదుకొని ముందుకు తీసుకువెళ్తామన్నారు. కార్యకర్తలు అధైర్యపర్వద్దన్నారు. ప్రతి కార్యకర్తను కాంగ్రెస్ పార్టీ కాపాడుకుంటుందని ఆయన అన్నారు. గత పది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారం లేకున్నా పార్టీ కార్యకర్తలను ఆపద సంపదలకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్నమన్నారు. గజ్వేల్ నియోజకవర్గం లో అన్ని మండలాల్లో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నామన్నారు. ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి కార్యకర్తను కలిసి వారికున్న ఇబ్బందులను తెలుసుకుంటున్నమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాయిని యాదగిరి, మల్లారెడ్డి, గుంటుక శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ఆర్‌అండ్‌ఆర్ కాలనిలో హెల్త్ క్యాంపు


నవతెలంగాణ-తొగుట: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్ అండ్ ఆర్ కాలని లో హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నమని అధ్యక్షుడు రాధాకృష్ణ తెలిపారు.శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలిపిన వివరాల ప్రకారం గజ్వేల్-ప్రజ్ఞా పూర్ లయన్స్ క్లబ్ అధ్యర్యంలో ప్రముఖ వైద్యుల అందరిచే శనివారం ఉదయం 8 గంటలకు హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.నేతి పర మేష్ బేకరీ వద్ద,వియెస్ విద్యా నికేతన్ స్కూల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ సంగాపూర్ వద్ద క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.వైద్యులు పేషం ట్లను పరిశీ లించి అవసరం అయిన వారికి మందు లు,గోలీలు అందిస్తారని అన్నారు.

బీఆర్ఎస్ విజయానికి కృషి చేస్తా



నవతెలంగాణ-దుబ్బాక: దుబ్బాకలో బిఆర్ఎస్ గెలుపునకు తన శాయశక్తులా కృషి చేస్తానని బీఆర్ఎస్ 46వ బూత్ అధ్యక్షుడు చెరుకు దేవరాజు ముదిరాజ్ అన్నారు.మెదక్ ఎంపీ,బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండెల్లి ఎల్లారెడ్డి,రాష్ట్ర నాయకులు రొట్టె రాజమౌళి,గన్నె భూమిరెడ్డి,రెండో వార్డ్ కౌన్సిలర్ గోనెపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డిల సమక్షంలో శుక్రవారం దుబ్బాక పురపాలిక పరిధిలోని చెల్లాపూర్ వార్డ్ 46వ బూత్ కమిటీని ఎన్నుకోవడం జరిగిందని, అధ్యక్షుడిగా చెరుకు దేవరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు దుబ్బాక పట్టణ అధ్యక్షుడు పల్లె వంశీకృష్ణ గౌడ్ చెప్పారు.దుబ్బాక పురపాలికలో బిఆర్ఎస్ బలోపేతానికి ప్రతి ఒక్కరు కంకణ బద్ధలై ఉండాలని ఆ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ఉన్నారు.

గ్రూప్-4 పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు



నవతెలంగాణ-దుబ్బాక

జూలై 1 న జరగనున్న గ్రూప్- 4 పరీక్షలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, పరీక్ష కేంద్రాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు దుబ్బాక సీఐ మున్నూరు కృష్ణ చెప్పారు. దుబ్బాక పురపాలిక కేంద్రంలో ఆరు పరీక్ష కేంద్రాల్లో గ్రూప్-4 పరీక్షలు జరగనున్నట్లు తెలిపారు. సీఐ మున్నూరు కృష్ణ నేతృత్వంలో దుబ్బాక,భూంపల్లి,మిరుదొడ్డి ఎస్ఐలు బత్తుల మహేందర్, గంగరాజు,శ్రీనివాస్ పర్యవేక్షణలో 40 మంది సిబ్బందితో కలిసి పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశామన్నారు. అభ్యర్థులు పరీక్ష సమయానికి రెండు గంటల ముందే పరీక్ష కేంద్రాల చేరుకోవాలని, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్, షూ వెంట తీసుకురావద్దని సీఐ కృష్ణ సూచించారు. శుక్రవారం దుబ్బాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో ఇన్విజిలేటర్ల శిక్షణ కార్యక్రమంలో భాగంగా లైజన్ ఆఫీసర్ వీరేష్,చీఫ్ సూపరింటెండెంట్లు లక్ష్మీనారాయణ, రామచంద్రం పలు సూచనలు చేశారు.

పలు కుటుంబాలకు కత్తి కార్తీక పరామర్శ



నవతెలంగాణ దుబ్బాక రూరల్

దుబ్బాక మండల పరిధిలో పద్మనాభునిపల్లి గ్రామ సర్పంచ్ కండ్లకోయ పర్శారాములు తండ్రి రాజయ్య (70) గుండెపోటుతో మృతి చెందారు. హబ్సిపూర్ గ్రామానికి చెందిన అబ్బుల యాదమ్మ (50) గుండె పోటు తో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ కాంగ్రెస్ అధికార ప్రతినిధి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ వారి కుటుంబ సభ్యుల్ని శుక్రవారం కలిసి పరామర్శించారు. కార్యక్రమంలో దేవస్వామి (ఓబీసీ మండల్ ప్రెసిడెంట్,దుబ్బాక), కొత్త దేవి రెడ్డి (బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ దుబ్బాక), టీపీసీసీ మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కర్నల్ శ్రీనివాసరావు , ఐరేని సాయితేజ గౌడ్ పాల్గొన్నారు.

ముగిసిన 92వ అషాడి ఉత్సవాలు



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని భావానందాపూర్ లో రుక్మిణి పాండురంగ దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.92వ ఆషాడ ఉత్సవాలకు తెలంగాణ రాష్ట్రంతో పాటు వివిధ రాష్ట్రాల భక్తులు విశేష సంఖ్యలో హాజరై మొక్కలు చెల్లించుకున్నారు. ఈ సందర్భం గా చాటలతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించటం ఇక్కడ ప్రత్యేకత. గత వారం రోజులుగా నిర్వహించిన 92వ ఆషాడి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి ఈ కార్యక్రమంలో సత్యనారాయణ శర్మ, విఠలశర్మ,రసరాజ శర్మ, శశిధర్ శర్మ, వేంకటేశ్వర శర్మ, రాధపతి శర్మ ,మాధవశర్మ,,పురోహితులు భకులు, పాండురంగ ఆశ్రమం నిర్వాహకులు తదితరులున్నారు.


కులమతాలు లేని సమాజం నిర్మించుకోవాలి



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం రామవరం గ్రామంలో పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామవరం ఎంపీటీసీ లింగాల శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ అన్ని కులాలు ఐక్యమత్యంగా ఉంటు, కుల మతాలు అనేవి కనిపించని సమాజాన్ని నిర్మించుకోవాలని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డ తరువాత సీఎం కేసీఆర్ దళిత, గిజనులకు నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్ కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎస్.ఐ కుమారస్వామి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, ఉపసర్పంచ్ కనకయ్య, వార్డు సభ్యులు బానోత్ భాస్కర్ నాయక్, నాయకులు లింగాల నర్సింహులు, పర్శరాములు, యాదగిరి, ప్రశాంత్, వంశీ, వెంకటయ్య గ్రామస్థులు, పాల్గొన్నారు.

గ్రంథాలయ ఉద్యోగి భారతికి ఘన సన్మానం



నవతెలంగాణ-దుబ్బాక: దుబ్బాక పట్టణ కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో ఆఫీసు సబ్ అటెండర్ గా గత 14 ఏళ్లుగా (2009-2023) విధులు నిర్వహిస్తున్న అన్నం భారతి శుక్రవారం పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆమెకు జిల్లా గ్రంథాలయ ఉద్యోగులు ఘనంగా వీడ్కోలు పలికారు.ఈమేరకు సిద్దిపేటలోని జిల్లా గ్రంథాలయంలో జిల్లా కార్యదర్శి ఏవిఎస్ రాజు పదవీ విరమణ పొందుతున్న భారతికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.వారు మాట్లాడుతూ, ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని, ఇన్నాళ్లుగా గ్రంథాలయ శాఖకు భారతి చేసిన సేవలను కొనియాడారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు తిరుపతిరెడ్డి దాసరి రాజు, ముజాఫర్, కనకలక్ష్మి, వెంకటయ్య రామ్ రెడ్డి, సాయి భవాని, సబిత, చంద్రయ్య, మల్లయ్య, ఉమాపతి, భరత్, హరి, బా నర్స్, దుబ్బాక లైబ్రేరియన్ డి.రాజు, పలువురున్నారు.

ఇండ్ల పట్టాల పంపిణీ



నవతెలంగాణ జగదేవపూర్ : ప్రజల ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి శుక్రవారం తెలిపారు. జగదేవపూర్ మండల కేంద్రంలో రెవెన్యూ శాఖ సహకారంతో ఏర్పాటు చేసిన ఇండ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అన్నారు. అనునిత్యం ప్రజల కోసం ఆలోచించే ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఎమ్మెల్సీ యాదవ రెడ్డి,ఆర్ డి ఓ విజయేందర్ రెడ్డి, లు మాట్లాడుతూ తిమ్మాపూర్ గ్రామ ప్రజలు ప్రభుత్వ భూమి సర్వే నెం. 122 లో ఇండ్లు కట్టుకున్న 76 మంది రైతులకు ఇండ్ల స్థలాల పట్టా పంపిణీ కార్యక్రమంను స్థానిక సర్పంచ్ లక్ష్మి రమేష్ సహకారంతో అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలేశం గౌడ్,జడ్పీటిసి సుధాకర్ రెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనా రెడ్డి, ఆత్మకమిటి చైర్మెన్ గుండ రంగారెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు కిరణ్ గౌడ్, ఎంపీటీసీ కవిత,సర్పంచ్ ల ఫోరం మండలాధ్యక్షుడు రచర్ల నరేష్, కో అప్షన్ ఎక్బల్,మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ,సర్పంచ్ లు చంద్రశేఖర్, యదవరెడ్డి, లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ వైస్ ఛైర్మన్ ఉపేందర్ రెడ్డి,వైస్ ఎంపీపీ భగవాన్,స్థానిక బీఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాగరాజు,ఉప సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షుడు మల్లేష్, కొండపోచమ్మ డైరెక్టర్ కనకయ్య, పిఏసీఎస్ డైరెక్టర్ వెంకటనర్సయ్య,మండల తహశీల్దార్ రాఘవేంద్ర రెడ్డి,ఆర్ఐ నాగరాజు, తిమ్మాపూర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రైతులకు కంది విత్తనాలు పంపిణీ



నవతెలంగాణ- సిద్దిపటరూరల్: మండల పరిధిలోని బుస్సాపూర్ గ్రామంలో శుక్రవారం జాతీయ ఆహార భద్రత పథకం ద్వారా 50 మంది రైతులకు నాలుగు కిలోల చొప్పున కంది విత్తనాలు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది అని సర్పంచ్ సదాశివరెడ్డి అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మంత్రి హరీష్ రావు సహకారంతో మండల వ్యవసాయ అధికారి పరశురాం రెడ్డి ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగిందిని అన్నారు. రైతులు పంటలకు సంబంధించిన ఏ సమస్య అయినా వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ చీడపురుగుల నుండి పంటను రక్షించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రేమ్ సాయి, రైతులు తదితరులు పాల్గొన్నారు

పార్టీ కార్యకర్తలను అన్ని విధాలా ఆదుకుంటాం



నవతెలంగాణ-గజ్వేల్

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను ప్రభుత్వం, పార్టీ అన్ని విధాలా ఆదుకుంటుందని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. గజ్వేల్ మండలం దాచారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఎలేశ్వరం నరేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ వారి కుటుంబాన్ని పరామర్శించారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, సర్పంచ్ బాగ్య నర్సింలు,మాజీ ఎంపీపీ చిన్న మల్లయ్య, బారాస కార్యకర్తలు మహేష్, బాల్ నర్సయ్య ఉన్నారు.

విశ్వకర్మల మండల కమిటీల ఎన్నిక



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్: అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ హుస్నాబాద్ మండల పట్టణ సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. హుస్నాబాద్ మండల అధ్యక్షులుగా సుదర్శన చారి, ఉపాధ్యక్షులు ఉప్పుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పేకటపల్లి రాజు, కోశాధికారి ఒంగోలు భాస్కర చారి, సహాయ కార్యదర్శిగా రేవోజ రవీందర్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. పట్టణ కమిటీ అధ్యక్షునిగా చేన్నోజు నాగభూషణం , ఉపాధ్యక్షులు ఎగ్గోజు కనకయ్య, కోశాధికారి కూరల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పోలోజు రాజు, సహాయ కార్యదర్శిగా సదానందం ,కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. హుస్నా బాద్ మండల, పట్టణ కమిటీని జాతీయ అధ్యక్షులు రాచమల్ల అన్నమాచార్య ఆదేశానుసారం ఎన్నుకున్నట్లు హుస్నాబాద్ మండల అధ్యక్షుడు సుదర్శన చారి తెలిపారు.

దేశ్ పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ



నవతెలంగాణ-నంగునూరు:నంగునూరు మండలం రాజగోపాల్ పేట్ గ్రామంలో దేశ్ పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులచే స్కిల్ ఇన్ విలేజ్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎంపీటీసీ సుమలత - చందు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినోద, సిద్దిపేట క్లస్టర్ ట్రైనర్ మాచర్ల లావణ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2017 సంవత్సరంలో కర్ణాటక రాష్ట్రంలోని పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి మంచి విజయాన్ని సాధించారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా (ఎస్ఐవి) కార్యక్రమాన్ని మూడు జిల్లాలలో సిద్దిపేట, కామారెడ్డి, నిజామాబాద్ లలో ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం విద్యార్థులలో సృజనాత్మకత, ఆంగ్ల భాష పైన అవగాహన, సులభతరంగా ఆంగ్ల భాషను నేర్చుకోవడం వంటి వాటిపైన ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఇలాంటి మంచి కార్యక్రమాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఎం.డీ. కమాల్ షరీఫ్, ఎం.డీ. ఇజాజ్ , రంగు రాజు, పరమండ్ల మల్లేశం, రాజగోపాల్ పేట ఎస్ఐవి టీచర్ గంధమల్ల యాదగిరి, పాలమాకుల ఎస్ఐవి టీచర్ ఏటి రేణుక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గాధషార్ట్ ఫిలింలో నటించిన జర్నలిస్టులు, ప్రజా ప్రతినిధులు



నవతెలంగాణ-తొగుట: గ్రామీణ ప్రాంతాల్లో అన్నదమ్ముల మధ్య నెలకొన్న భూ పంచాయితీ ఈ చిత్రంలో ఉన్న సారాంశం అని దర్శకుడు అచ్యుత్ రెడ్డి తెలిపారు.శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ గాధ షార్ట్ ఫిలిం మండల పరిధిలోని గుడికందుల,ఘనాపూర్, వర్దరాజ్ పల్లి గ్రామం,మిరుదొడ్డి మండల కేంద్రంలో గత వారం రోజులుగా షుఉటింగ్ నిర్వ హించారు.ఈ గాధ షార్ట్ ఫిలింలో మిరుదొడ్డి సర్పంచ్ తుపాకుల రాములు,తొగుట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉళ్ళెంగల సాయి కుమార్,రిపోర్టర్ కృష్ణ గౌడ్ నటించారు.ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అన్నదమ్ముల మధ్య నెలకొన్న భూ పంచాయితీ నేపథ్యంలో ఈ చిత్రంలో ఉన్న సారాం శం అన్నారు.గ్రామంలోని ప్రజా ప్రదినిధులు, గ్రామ పెద్దలు, చివరికి చట్టం నేటి సమాజములో జరుగు తున్న తీరు మీద ఈ చిత్ర కథ కొనసాగుతుందని తెలిపారు. అతి త్వరలో ఈ సినిమ విడుదల అవు తుదని ఈచిత్రనికి సహకరించిన గ్రామస్థులకు ధన్యవాదాలు తెలిపారు.ప్రేక్షకులు ఈ లఘు చిత్ర ము చూసి మమ్మల్ని ఆదరించాలని కోరారు.